


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM కడప : fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-8-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 195 పేజీలు: 10+4 వెల: 6.50





రంగురంగుల విద్యుత్తు దీపాలంకరణతో వెలుగిపోతున్న సచివాలయ భవనాలు

## విద్యుత్తు దీపాలంకరణతో దేదీప్యమానంగా వెలిగిపోతున్న సచివాలయం, అసెంబ్లీ భవనాలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమరావతిలోని సచివాలయం, శాసన,శాసనమండలి భవనాలు రంగు రంగుల దీపాల అలంకరణలో అలంకరణతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి.శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు.ఈ శాసనసభ ప్రాంగణం వద్ద స్పీకరు అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ప్రాంగణం వద్ద మండలి ఛైర్మన్ మోషన్‌రాజు జాతీయ పతాకాలను ఆవిష్కరిస్తారు.

## ఆ 65 లక్షల మంది ఓటర్ల జాబితా వెల్లడించండి

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** బీహార్‌లో ఓటర్ల ప్రత్యేక సవరణ సంబంధించిన వివాదంపై ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టుకు గురువారం తన వాదనలు సమర్పించింది. నిర్ణయాలు తీసుకునే అధికారం తమకు ఉందని ఇసి పేర్కొంది. చనిపోయిన, వలస వచ్చిన, బదిలీ అయిన ఓటర్ల జాబితాను సుప్రీంకోర్టుతో పంచుకునేందుకు ఇసి అంగీకరించింది. ఈ సందర్భంగా ఈ నెల 19 వరకు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన 65లక్షల మంది ఓటర్ల గుర్తింపును బహిర్గతం చేయాలని సుప్రీంకోర్టు ఇసి ఆదేశించింది. ఈనెల 22 నాటికి సమ్మతి నివేదికను సమర్పించాలని సూచించింది. విచారణ సందర్భంగా రాజకీయ ద్వేషపూరిత వాతావరణంలో పని చేస్తున్నప్పటికీ వివాదాస్పదం కానీ నిర్ణయం ఏదీ లేదని ఇసి పేర్కొంది. రాజకీయ పార్టీల మధ్య సంఘర్షణలో చిక్కుకున్నామని వారు గెలిస్తే ఈవీఎంలు మంచివని అంటారని లేకపోతే నిందలు వేస్తారని ఆరోపించింది. ఓటర్ల ప్రత్యేక సవరణ నేపథ్యంలో బీహార్‌లో దాదాపు 6.5కోట్ల మంది ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. అయితే, చనిపోయిన, వలసవచ్చిన, బదిలీ ఓటర్ల వివరాలను ఎందుకు వెల్లడించడం లేదని ఇసిని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. డిస్ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో ఈ పేర్లను ఎందుకు అందుబాటులో ఉంచలేదని నిలదీసింది. దాంతో బాధితులు 30 రోజుల్లో దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని చనిపోయిన, బదిలీ అయిన, వలస వెళ్లిన వ్యక్తుల జాబితాను రాజకీయ పార్టీలకు ఇచ్చామని ఈసీ సర్వోన్నత న్యాయస్థానానికి తెలిపింది. దీనికి న్యాయస్థానం స్పందిస్తూ పౌరుల హక్కులు రాజకీయ పార్టీల కార్యకర్తలపై ఆధారపడి ఉండకూడదని తాము కోరుకుంటున్నామని పేర్కొంది. డిస్ప్లే బోర్డులు, వెబ్‌సైట్‌లో పేర్లను ప్రదర్శించడం వల్ల అనుకోకుండా జరిగిన తప్పులను సరిదిద్దుకునే అవకాశం లభిస్తుందని.. ఈ విషయంలో సదరు ఓటర్ల కోసం పబ్లిక్ నోటీసు జారీ చేసే విషయాన్ని పరిశీలించాలని ఇసికి సూచించింది.

## రాష్ట్రపతి పోలీసు మెడల్‌కు ఎంపికైన సీమ రైల్వే ఎఎస్‌సి రాజగోపాల్‌రెడ్డి



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట రైల్వేరక్షక దళం సహాయ సెక్యూరిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కె రాజగోపాల్‌రెడ్డి విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు మెడల్‌కు ఎంపికయ్యారు. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో సమర్థవంతంగా, అంకితభావంతో పనిచేస్తున్న ఆయన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కేంద్రప్రభుత్వం రాష్ట్రపతి పోలీసు మెడల్‌కు ఎంపిక చేసింది. కోసావో, దక్షిణ సూడాన్‌లలో ఐక్యరాజ్య సమితి శాంతి స్థాపన యంత్రాంగానికి భారతదేశం నుంచి పోలీసు సలహాదారుగా ప్రాతినిధ్యం వహించారు. 2012లోసైతం ప్రతిభావంతమైన విశిష్ట సేవలందించినందుకు ఇండియన్ పోలీసు మెడల్‌తో పాటు ఐక్యరాజ్యసమితి నుండి 4శాంతి స్థాపన పతకాలు, రైల్వే మంత్రి, ఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్, జనరల్ మేనేజర్ ప్రతిభా పురస్కారాలను ఆయన అందుకున్నారు.

## 'ఆపరేషన్ సిందూర్' చరిత్రాత్మకం

>> సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం వెనుకాడబోమన్న ధృఢనిర్ణయాన్ని ప్రపంచం గుర్తించిందని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. దేశంలో తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించామని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముంచెత్తిన వాన

>> దంతో నాలుగు ఇళ్లు దెబ్బతిన్నాయి. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. కొండ ప్రాంతంలో శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇల్లు రక్షణ గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ పరిణామాల నడుమ రాగల 24 గంటల్లో తూర్పు గోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలు మరియు యానాం ప్రాంతాలల్లో ఆకస్మిక వరదల ప్రమాద సూచికను భారత వాతావరణ శాఖ సూచిస్తోంది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం రేపు బలపడి అల్పపీడనంగా మారే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం పశ్చిమ మధ్య వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర ఒడిశా వైపు కదిలి అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారి జగన్నాథ కుమార్ చెప్తున్నారు. రాగల వారం పాటు కోస్తాంధ్రలో వర్షాలు పడే అవకాశం ఉందని చెప్తున్నారు. ఈ రోజు శ్రీకాకుళం, మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడులకు ఎల్లో ఎలెర్ట్ జారీ చేసారు. గడిచిన 24 గంటల్లో ఏలూరులో 22 సెం.మీ, ముమ్మిడివరం 18, అమలాపురంలో 13 సెం.మీ అత్యధిక వర్షపాతం నమోదైంది. కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టుల్లో స్థానిక ప్రమాద సూచిక ఎగురవేసినట్టు చెప్పారు. దక్షిణ ఒడిశాఉత్తర ఆంధ్రప్రదేశ్ మీదుగా పశ్చిమవాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. సగటు సముద్ర మట్టం వద్ద రుతుపవన ద్రోణి బికనీర్, బనస్థలి, గుణ, దామోలి, బిలాస్‌పూర్, కళింగపట్నం గుండా వెళుతుంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా ప్రాంతాలలో భారీ నుండి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు అల్పపీడనం గమనం దిశగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సన్నాహాలు చేసుకుంటుంది. పొన్నూరు నియోజకవర్గంలోనూ వర్షం వణికించింది. పొన్నూరు ఆర్టీసీ డిపో వద్ద మోకాళ్ల లోతు నీరు నిలిచింది. నారాకోడూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలు నీట మునిగాయి. వర్షాలకు యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి టెలీ కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించారు.

బాపట్ల జిల్లాలోనూ విస్తారంగావర్షాలు కురిశాయి. చీరాల, వేటపాలెం, చినగంజాం, పర్చూరు, కారంచేడుల్లో రెండ్రోజులుగా వానలు దంచికొడుతున్నాయి. చీరాలలో ప్రధాన రహదారులు జలమయమై చిరువ్యాపారులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. కారంచేడులో లోతట్టు కాలనీల్లోకి నీరు చేరింది. భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరు మండలాల్లో పొలాలు చెరువులుగా మారాయి. కొమ్మమూరు కాల్వకు భారీగా వరద వచ్చింది. మరో రెండ్రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికతో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హై అలర్ట్ ప్రకటించారు. పల్నాడు జిల్లాలోనూ కుండపోత వాన కుమ్మేసింది. గురజాల నియోజకవర్గంలో నక్కల వాగు పోటెత్తుతోంది. పెదకూరపాడు నియోజకవర్గంలో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పరసగుంటూరు మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సత్తెనపల్లిఅమరావతి మార్గంలో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. పెదకూరపాడుఅబ్బరాజుపాలెం మధ్య కోల్డ్ స్టోరేజ్ సమీపంలో నీటి ప్రవాహానికి బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు కొట్టుకుపోగా పోలీసులు కాపాడారు.

విజయవాడలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. అనేక రహదారులపై వరద పారింది. కొన్నిచోట్ల ద్విచక్రవాహనాలు మునిగాయి. 2 అడుగులకుపైగా నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందిపడ్డారు. కొంతమంది వాహనాలను తోసుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. ముంపు ప్రాంతాల్లో విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర పర్యటించారు. వరద నీటిని ఎప్పటికప్పుడూ క్లియర్ చేయాలని సిబ్బందికి ఆదేశాలిచ్చారు.

ఎన్టీఆర్ జిల్లా నందిగామ రెవెన్యూ డివిజన పరిధిలోని 7 మండలాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సహాయ చర్యల కోసం ఆర్డీవో బాలకృష్ణ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. జగ్గయ్యపేట, చందర్లపాడు, కంచికచర్ల మండలాల పరిధిలో అధికారులు అప్రమత్తమయ్యారు. నందిగామ మండలం దాములూరు వద్ద వైరా ఏరు పోటెత్తింది. దీంతో రాకపోకలు నిలిపివేశారు. మునేరు పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. భారీ వర్షాలకు రాజధాని కోసం కొత్తగా ఆమోదించిన పెద్దమద్దూరు, ప్రతిపాదిత మోతడక, నిడుముక్కల ప్రాంతాల్లో వాగులు పొంగుతున్నాయి. జాతీయ రహదారిపై కాజ టోల్‌గేట్ వద్ద నీరు నిలిచి రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. ఉండవల్లిలో వరిపొలాలు నీటమునిగాయి. కుంచనపల్లి వద్ద పొలాల్లోపెద్దఎత్తున నీరు నిలిచి ఆకుకూరలు, పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది. అమరావతి రాజధాని నగరంలో జిఎడి టవర్ల ర్యాఫ్ట్‌ల్లో రెండు వర్షపునీటితో నిండాయి.



ముువ్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతులతో పరుగులు తీస్తున్న కృష్ణమ్మ

## విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న నాగార్జునసాగర్

### 26 క్రస్టు గేట్ల ద్వారా నీరు దిగువకు విడుదల

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 14:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంది ఈ అద్భుత దృశ్యాలను చూసేందుకు సందర్శకులు భారీగా తరలివస్తున్నారు,గురువారం రాత్రి ప్రాజెక్టుకు ముువ్వన్నెల జెండా రంగుల విద్యుత్ కాంతుల వెలుగుల్లో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది,ఈ అద్భుత దృశ్యాలను చూసి తిలకిస్తున్న పర్యాటకులు సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది,ఇన్ ఫ్లో 172590క్యూసెక్కులుగా ఉంది,ప్రాజెక్ట్ అధికారులు ప్రధాన డ్యాం26 రేడియల్ క్రస్ట్ ఐదు అడుగుల మేర ఎత్తి 2,02,956 క్యూసెక్కుల నీటిని దిగువకు విడదలచేస్తున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం 587.20 అడుగులకు చేరుకుంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.6838,టీఎంసీల నీరు నిల్వ ఉంది.సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 1,540,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా29,516 క్యూసెక్కులు,క్రస్ట్ గేట్లు ద్వారా20,3502 క్యూసెక్కులుఎస్ఎల్‌బీసీద్వారా2,400 క్యూసెక్కులు మొత్తం నీటి విడుదల 2,35,925 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి దివ్వకు విడుదలవుతుంది.

# పులివెందుల, ఒంటిమిట్ట టిడిపికే

>> 7638 ఓట్లు పోలుకాగ టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి 6716 ఓట్లు దక్కగా వైఎస్సార్సీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి కేవలం 683 ఓట్లు మాత్రమే దక్కాయి. ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థి 6267 ఓట్ల మెజార్టీతో విజయం సాధించగా టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 12780, వైసిపి అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 6513 ఓట్లు వచ్చాయి. ఇదొక సాధారణ ఎన్నికల కంటే ముందు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటిసారి పులివెందులలో టిడిపి మెజార్టీ వచ్చాయి. అయితే వైఎస్సార్సీ పెద్దగా పట్టించుకోలేదు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కడప జిల్లాలో 7 స్థానాల్లో టిడిపి విజయం సాధించగా, 3 సీట్లతో వైఎస్సార్సీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం జరిగిన జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం రెండు చోట్ల గెలుపొందడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఒంటిమిట్టలో 30 ఏళ్ల చరిత్రకు తిరగరాశారు. ఇక్కడి ఎన్నికను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒంటిమిట్టను ఒంటిచేత్తో గెలిపించారు. వైఎస్సార్సీ కోటను బద్దలు కొట్టి దేశం జెండాను ఎగురవేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఓడిపోయినప్పటికి నియోజకవర్గంలో వైఎస్సార్సీకి గెట్టి పట్టున్న ఒంటిమిట్టలో పాగా వేసి మంత్రి మండిపల్లి తన సత్తా చాటారు. 2014, 2019 మధ్యలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా పులివెందుల నియోజకవర్గంలో అన్ని జడ్‌పిటిసి, ఎంపిపి స్థానాలను ఆ పార్టీ గెలుచుకుని పట్టు నిలుపుకుంది. ఈసారి మాత్రం ఫలితాలు అందుకు భిన్నంగా రావడంతో వైకాపా నేతలు ఢీలా పడ్డారు. ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని ముఖ్యంగా పోలీసులు టిడిపికి కొమ్ము కాశారని సాక్షాత్తు డిఐజి కోయ ప్రవీణ్‌పైనే జగన్‌మోహన్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. గత వైఎస్సార్సీ జమానాలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏ విధంగా జరిగాయో ఒకసారి గుర్తుతెచ్చుకోవాలని మంత్రులు సవిత, రాంప్రసాద్‌రెడ్డిలు జగన్‌కు కౌంటర్ ఇచ్చారు.

## పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు

>> కృష్ణ గండెం,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు బొడ్డు.,ఎస్ఐ సీతారామరాజు, ఎఎస్ఐ చంద్రశేఖర్ పెద్దిరెడ్డి,ఎఎస్ఐ నాగమల్లేశ్వరరావు విస్సారపు, ఎఎస్ఐ వెంకట రామశర్మ బుర్రా,ఎఎస్ఐ ఉస్మాన్‌ఘనీఖాన్ నయిబ్, ఎస్ఐలు గోపాల్ కరువా, కోటేశ్ కట్టకోట, ఎఎస్ఐలు నాగేశ్వరరావు దొమ్మేటి, సీతారామంజనేయులు పామర్తి, నాగబాబు కొప్పిశెట్టి,హెడ్ కానిస్టేబుళ్ళు గోపాలకృష్ణ గుబ్బాల, సురేష్‌కుమార్ మురుగేషన్,ధనం గడ్డలకు ఉత్తమ ప్రతిభా సేవ పతకాలు లభించాయి. కరెక్షనల్ సర్వీసు పతకాలు డిప్యూటీ డీఐజీ డాక్టర్ వరప్రసాద్ మామిళ్ళపల్లి. చీఫ్ హెడ్ వార్డెర్ రవికుమార్ కరణం,మెడ్ వార్డర్ వీరవెంకటసత్యనారాయణ తలపర్తికి లభించాయి.

# మహిళలకు 'ఉచిత బస్సు' నేటినుంచి ఆరంభం

**విజయవాడఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్ధమైంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈమేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని సిఎం చంద్రబాబు విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన పథకాన్ని అమల్లోకి తెచ్చినట్టు అవుతుంది. ఈ మేరకు రవాణ శాఖ, ఆర్టీసీ సిద్ధమైంది. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు ఇవ్వడానికి అవసరమైన సాఫ్ట్ వేర్ కూడా సిద్ధం చేసింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు మహిళలకు ప్రభుత్వం కల్పించింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్లమంది మహిళలు వినియోగించుకోవచ్చు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**మహిళలకు తగ్గనున్న ప్రయాణ ఖర్చులు..**

ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలు వివిధ బస్సుల్లో వారానికి నాలుగు సార్లు సరాసరి ప్రయాణిస్తారు. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే రోజు వారీ ప్రయాణిస్తారు. దీని నిమిత్తం నెలకు ఒక్కో మహిళకు సుమారుగా రూ.1000 నుంచి రూ.3000 వరకు ఖర్చు అవుతుంది. ముందుగా కేవలం సిటీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనలు వచ్చినా.. బస్సులో ప్రయాణించే ప్రతి పేద, మధ్య తరగతి, సామాన్య మహిళకు ప్రయాణ ఖర్చు తగ్గించాలి, దూర ప్రయాణాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం సుమారుగా రూ. 1942 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఈ మొత్తం భరించడం కష్టమే అయినా.. మహిళలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్గించేలా ఉంటుందని ప్రభుత్వం ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన హామీని నెరవేర్చినట్టు అయింది. ప్రయాణికులు రాష్ట్ర వాసులు అయ్యుండాలి. ఓటర్ ఐడీ, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్‌సహా ఇలాంటివి కండక్టర్లకుచూపించి ఉచిత ప్రయాణం చెయ్యవచ్చు. నాన్‌స్టాప్‌లు, సూపర్ లగ్జరీలు, ఏసీ బస్సులు, ఘాట్ రూట్లలోతిరిగే సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు.

## పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటిసి ఉపఎన్నికల రీపోలింగ్‌పై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** పులివెందుల, ఒంటిమిట్టలో జడ్పీటీసీ ఉప ఎన్నికలకు సంబంధించిన వైఎస్సార్సీ దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌ను గురువారం హైకోర్టు కొట్టి వేసింది. పులివెందులలో15, ఒంటిమిట్టలోని 30 జడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలంటూ ఏపీ హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసిది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉపఎన్నిక రీపోలింగ్ అంశంపై ఎన్నికల సంఘం (ఇసి) నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేసింది.

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీలకు ఉపఎన్నికను ఆగస్టు 12వ తేదీన నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పులివెందుల టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి 6,035 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అలాగే ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
టెండర్ నం. GTL-EM-24-2025-26
తేది : 13.08.2025
PUB/0983
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/నిర్వహణ/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.
టెండర్ నం. GTL-EM-24-2025-26, పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్-చిత్తూరు మరియు కడప స్టేషన్ భవనాల వద్ద లిఫ్టుల యొక్క ఏర్పాటు మరియు మదనపల్లి రోడ్, పీలేరు మరియు కదిరి రైల్వేస్టేషన్‌ల యొక్క ఫుట్ ఓవర్ వంతెనలపై. (లిఫ్టు పోర్షన్). సుమారు విలువ రూ:2,74,32,516.00/-.
ముగింపు తేదీ మరియు సమయం: 03.09.2025 15.00 గం. వద్ద
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్‌కు సవరింపు ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును. టెండర్‌దారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
గమనిక: ఈ టెండర్‌లో పాల్గొనటం/బిడ్‌కు టెండర్‌దారునికి చెల్లుబాటైన DSC కలిగి ఉండవలెను. (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్)
సీనియర్ డివిజనల్ విద్యుత్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్
A1217
తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# విజయవాడలో నేడు ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ముస్తాబవుతోంది. వేడుకల సందర్భంగా నగరంలో శుక్రవారం ట్రాఫిక్ మళ్లింపులు చేసినట్లు సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. ఆగస్టు 15న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయన్నారు. ఉదయం 7 గంటల తర్వాత కంట్రోల్ రూమ్ నుంచి బెంజ్ సర్కిల్ వైపునకు వెళ్లు అన్నీ వాహనములను ఆర్టీసీ వై జంక్షన్ నుంచి ఏలూరు రోడ్ మీదుగా స్వర్ణ ప్యాలస్, దీప్తి సెంటర్ చుట్టుగుంట, గుణదల, రామవరప్పాడు రింగ్ మీదుగా బెంజ్ సర్కిల్ వైపునకు మళ్లిస్తామన్నారు.

బెంజ్ సర్కిల్ వైపు నుంచి బందర్ రోడ్ లోనికి వచ్చే వాహనాలను ఫకీర్ గూడెం, స్క్యూ బ్రిడ్జ్, నేతాజీ బ్రిడ్జ్, బస్టాండ్ వైపుకి మళ్లిస్తామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు వెల్లడించారు. రెడ్ సర్కిల్ నుంచి ఆర్.టీ.ఏ జంక్షన్, శిఖామణి సెంటర్ నుంచి వెటరినరీ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. బెంజ్ సర్కిల్ నుంచి డీ.సీ.పీ. బంగ్లా కూడలి వరకు (యం.జీ. రోడ్ నందు )ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆహ్వానితులను మాత్రమే అనుమతిస్తామన్నారు. అలాగే ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆర్.టీ.సీ "వై" జంక్షను నుంచి బెంజ్ సర్కిల్ వైపునకు ఆర్.టీ.సీ బస్సులు అనుమతించబడవని స్పష్టం చేశారు. ఆర్.టీ.సీ. 'వై' జంక్షను నుంచి బందరు రోడ్డు, రూట్ .నెం.5 లో వెళ్లు ఆర్టీసీ సిటీ బస్సులు ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు రింగ్ వరకు వెళ్లి అక్కడనుంచి బెంజ్ సర్కిలు వైపునకు వెళ్తాయని సీపీ రాజశేఖర బాబు తెలిపారు. ఎఎ పాస్ కలిగిన వారు గేట్ నం.3 (ఫుడ్ కోర్ట్) నుంచి ప్రవేశించి అక్కడే నిర్దేశించబడిన స్థలములో వాహనాలు పార్కింగ్ చేయాలనీ సూచించారు.ఏ1, ఏ2 పాస్ కలిగిన వారు గేట్ నం. 4 (మీ సేవ వద్ద ఉన్నది) ద్వారా లోపలికి ప్రవేశించి వారి వాహనములను హ్యాండ్ బాల్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకోవాలన్నారు. బి1, బి2 పురస్కార గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు, పాస్ కలిగిన వారు గేట్ నం. 2 ద్వారా ప్రవేశించి ఫుట్ బాల్ గ్రౌండ్ నందు లేదా స్టేడియంకు ఎదురుగా వున్న ఆర్మ్ డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో పార్క్ చేసుకోవాలన్నారు. స్కూల్ విద్యార్థులు, ఇతర ఆహ్వానితులు వాటర్ ట్యాంక్ రోడ్డులోని గేటు నెం.6, 7 ద్వారా ప్రవేశించాలని తెలిపారు. మీడియా, పాత్రికేయులు గేట్ నెం.2 ద్వారా స్టేడియం లోపలికి అనుమతిస్తామన్నారు. వీరు తప్పనిసరిగా ఫొటో, అక్రిడేషన్ కార్డు, ఫొటో ఐడి కలిగిన కార్డ్‌నీ ధరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు. పాసులు కలిగిన ఆహ్వానితులు ఉదయం 8 గంటలలోపు స్టేడియం వద్దకు చేరుకోవాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు.

**వారం - వర్జ్యం**

15-08-2025,శుక్రవారం
(స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీకృష్ణాష్టమి)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
సప్తమి రా.11.50
అశ్విని ఉ.7.36
వర్జ్యం : సా.4.36-6.06
దు.ఉ.8.24-9.15, 2) మ.12.38-1.29
రాహుకాలం - ఉ.10.30-12.00

**వార్తాఫలం**

**మేషం :** ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం :** బంధువులు, సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వస్తు సేకరణ.

**సింహం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**కన్య :** నూతన పెట్టుబడులకు తగిన ఫలితం దక్కుతుంది. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి.

**తుల :** ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీపర్యటన యోగం.

**ధనుస్సు:** వసులు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులనుండి శుభవార్తలు అందుకుంటారు.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**కుంభం:** నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. వాహన యోగం.

**మీనం :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



కిష్టావర్‌లో వర్షబీభత్సానికి దెబ్బతిన్న కార్లు

## జమ్ము-కాశ్మీర్‌లో వర్ష బీభత్సం

>> చేపట్టింది. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యలో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వర్షాల కారణంగా 38 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలు ఆయన సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఈ ఘటనపై జమ్మూ కశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వర్షాల కారణంగా 38 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

## వికసిత్‌భారత్ సందేశంతో పంద్రాగస్టు వేడుకలు

### 11వేల మందితో ఎర్రకోట చుట్టూ భారీ బందోబస్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** స్వాతంత్ర్యదినోత్సవ సంబరాలకోసం ఎర్రకోట ముస్తాబయింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత ఎర్రకోట బురుజుపైనుంచి ప్రధాని నరేంద్రమోడీ చేసే కీలక ప్రసంగంపైనే అందరూ ఆసక్తిచూపుతున్నారు. ప్రతి ఏటా స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో ఏదో ఒక కొత్త ప్రతిపాదనను ప్రకటించే మోడీ ఈ సారి ఏం ప్రకటిస్తారన్న ఉత్కంఠ పెరిగింది. మొత్తం ఐదువేల మందికిపైగా విశిష్ట అతిథులు వస్తారనిఅంచనా. వీరిలో 1500 మందికి పైగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలనుంచి సాంప్రదాయ వస్త్రధారణతో వస్తారని కేంద్ర సమాచారశాఖప్రకటించింది. కేంద్ర మంత్రులతో పాటు వివిధ రంగాల ప్రముఖులు కూడా హాజరవుతారు. వికసిత్ భారత్-2047, నవీనభారత్ రూపొందిద్దాం అన్న సందేశాత్మక నినాదంతో ఈసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. 2047 నాటికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు అవుతున్నందున అదే సందేశంతో అభివృద్ధిదిశగా ముందుకు వెళ్లే సందేశం ఇవ్వాలని ఎన్డీయే సర్కారు నిర్ణయించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎర్రకోటవద్దకు వచ్చినవెంటనే రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతరసీనియర్ అధికారులు ఆయనకు స్వాగతం పలుకుతారు. 96 మందిసిబ్బంది ఉన్న ఉమ్మడి సాయుధ దళాల బృందం గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత ఫ్లాయింగ్ అధికారి రషిక శర్మ పిఎంను జాతీయ పతాకం ఎగరవేసేందుకు తోడ్కొని వెళతారు. నేషనల్ ఫ్లాగ్ గార్డ్, దేశభక్తి వందనం చేస్తుంది. ఎయిర్‌ఫక్షర్స్ బ్యాండ్, అగ్నివీర్‌వాయు సంగీతకారులు జాతీయ గీతం ఆలపిస్తారు. రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు పైనుంచి పూలు జల్లుతాయి.

: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప

15-8-2025 శుక్రవారం
సంపుటి: 31 సంచిక: 195
పేజీలు: 10+4 వెల: 6.50



## శుభాకాంక్షలు

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

# పులివెందుల, ఒంటిమిట్ట టిడిపికే



పులివెందుల టిడిపి విజేత మారెడ్డి లతా రెడ్డి



ఒంటిమిట్ట టిడిపి విజేత ముద్దు కృష్ణారెడ్డి

### జెడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో జగన్‌కు షాక్

### పులివెందుల వైఎస్సార్సీ అభ్యర్థికి డిపాజిట్ గల్లంతు

**కడప, ఆగస్టు 14, ప్రభాతవార్త బ్యూరో :** జడ్‌పిటిసి ఉప ఎన్నికల ఫలితాలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికు షాక్ తగిలాయి. గురువారం వెలువడిన ఫలితాలు వైఎస్సార్సీకి చేదు అనుభవాన్ని మిగిల్చాయి. పులివెందుల, ఒంటిమిట్ట స్థానాలకు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. పులివెందులలో వైఎస్సార్సీకి డిపాజిట్ గల్లంతైంది. ఆపార్టీ అభ్యర్థి హేమంత్‌రెడ్డికి కేవలం 683 ఓట్లు లభించాయి. దీంతో కూటమి నేతలు సంబరాలు జరుపుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారంచేశారు. అయితే ఊహించనివిధంగా తెలుగుదేశం పార్టీ పులివెందులలో పాగా వేయడం చర్చనీయాంశమైంది. పులివెందులలో మొత్తం >>2



# 'ఆపరేషన్ సిందూర్' చరిత్రాత్మకం

### స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చరిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషమని అన్నారు. అయితే, ఈదాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక >>2



రాష్ట్రపతి పతకాలకు ఎంపికైన భద్రయ్య చెన్నుపాటి, రాజీవ్‌కుమార్ గోపు

### ఇద్దరు పోలీసు అధికారులకు
## రాష్ట్రపతి పతకాలు

### ఈగిల్ చీఫ్ రవికృష్ణ సహా 20మందికి ఉత్తమ సేవా పతకాలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి పతకాలు లభించాయి.ఎస్పీగా పనిచేస్తున్న భద్రయ్య చెన్నుపాటికి, డిఎస్పీ రాజీవ్‌కుమార్ గోపుకు ఈ అవార్డులు లభించాయి.భారత ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ డికె ఘోష్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు. ఇక ఈగిల్ విభాగం డిఐజీ రవి కృష్ణ ఆకేతో సహా 20మందికి ఉత్తమ ప్రతిభా సేవ పతకాలు లభించాయి. లభించాయి. డిఎస్పీ శ్రీనివాసరావు వల్లూరి,డిఎస్పీ వీరవెంకట ప్రతాపకుమార్ తోట,అస్సిస్టెంట్ కమాండెంట్ కోదండర్శి రామచంద్రరాజు,ఇన్‌స్పెక్టర్ గోవిందరాజు మామిడి ఇన్‌స్పెక్టర్ రామ >>2

# ముంచెత్తిన వాన

### స్తంభించిన జనజీవనం, ఆరుగురి మృతి

### నీటమునిగిన పంటచేలు, ఆగిన రవాణా

### మరో 24 గంటలు అల్పపీడన ప్రభావం



అమరావతి ప్రాంతంలో వరద నీట మునిగిన పంటచేలు



విజయవాడలో కొండచరియ విరిగిపడి కూలిన ఇల్లు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు దంచికొడుతున్నాయి. పలు జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపైకి వరద నీరు రావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రమాదకర ప్రవాహాలకు అనేక గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. పంటలు నీటమునగడంతో రైతులు బావురుమంటున్నారు.అనుహ్యాంగా పంట నష్టం వాటిల్లింది.గురువారం అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి భారీవర్షాలు కారణంగా చోటు చేసుకున్న ప్రమాదాల్లో ఇప్పటి వరకు ఆరుగురు మరణించారు. భారీ వర్షాల దృష్ట్యా పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది,విజయవాడ నగరంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి టైలర్ పేట వీరయ్య వీధిలోని కొండపైన నిర్మించిన ఇల్లు కూలింది. కింద ప్రాంతంలో ఉన్న ఇళ్లపై పడ >>2

## ఆ 65 లక్షల మంది ఓటర్ల జాబితా వెల్లడించండి

### ఇసికి సుప్రీం కోర్టు ఆదేశం

2లో

## మహిళలకు 'ఉచిత బస్సు' నేటినుంచి ఆరంభం

### స్త్రీశక్తి పేరుతో పథకాన్ని ప్రారంభించనున్న సిఎం

## మేఘ విస్ఫోటం

### జమ్ము-కాశ్మీర్‌లో
## వర్ష బీభత్సం

### కిష్టావర్, పహల్గాంలో క్లౌడ్ బరస్ట్

### మాచైల్ యాత్ర మార్గంలో 50 మంది యాత్రికులు మృతి

### 220 మంది పైగా ఆచూకీ గల్లంతు

### హిమాచల్‌లోనూ కుంభవృష్టి

**శ్రీనగర్, ఆగస్టు 14:** జమ్మూ కాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం మేఘ విస్ఫటనం సంభవించింది. ఆ క్రమంలో 50 మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. సుమారు 220మందికిపైగా ఆచూకీ గల్లంతయినట్లు అధికారులు చెపుతున్నారు. 70 మందిని ఇప్పటివరకూ సహాయక బృందాలు రక్షించాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు >>2





79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, స్వదేశీని స్వీకరించి, స్వావలంబన భారతదేశాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేయండి.

ఆర్థిక స్వాతంత్ర్యం: ఆక్స్‌ఫామ్ గ్లోబల్, యు.కె. మరియు మరికొన్ని ఏజెన్సీలు నిర్వహించిన ఆర్థిక స్వేచ్ఛ సర్వేలు 1765 మరియు 1900 మధ్య కాలంలో విదేశీ కంపెనీలు మరియు దురాక్రమణదారులు భారతదేశం నుండి 100 ట్రిలియన్ డాలర్లకు పైగా విలువైన ఆస్తులను దోచుకున్నాయని వెల్లడించాయి. నేటికీ, అనేకవిదేశీ కంపెనీలు వాణిజ్యం పేరుతో దేశం నుండి లక్షల కోట్ల రూపాయలను దోచుకుంటున్నాయి. ఈ దోపిడీని స్వదేశీ ద్వారా ఆపివేసి భారతదేశాన్ని ఆర్థిక సూపర్ పవర్‌గా మారుస్తామని స్వామీజీ ప్రతిజ్ఞ చేశారు. దాతృత్వానికి సంపద - పతంజలి తన లాభాలలో 100% భారత మాత సేవలో పెట్టుబడి పెడుతోంది. అది అలాగే చేసింది, చేస్తోంది కూడా మరియు అలాగే కొనసాగుతుంది. నేడు, స్వాతంత్ర్య దినోత్సవం నాడు, మాతృదేశం కోసం అమరవీరుల కలల సాఫల్యానికి 100% స్వదేశీని స్వీకరించాలని ప్రతిజ్ఞ చేద్దాం.

విద్యా స్వేచ్ఛ: 1835లో మెకాలే తీసుకొచ్చిన బానిసత్వానికి దారితీసే విద్యా వ్యవస్థను కూల్చివేయండి. మీ పాఠశాలలను భారతీయ శిక్షా బోర్డు (BSB)తో అనుబంధించండి. గొప్ప వ్యక్తిత్వాలు, నాయకత్వ నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వం కలిగిన యువతరాన్ని పెంచడానికి భారతమాతను బానిసత్వ విద్య నుండి విముక్తి చేయడానికి BSBతో అనుబంధించబడిన పాఠశాలల్లో మీ పిల్లలకు విద్యను అందిస్తామని ప్రతిజ్ఞ చేయండి.

వైద్య స్వేచ్ఛ: పతంజలి మరియు ఆయుర్వేదాన్ని అప్రతిష్టపాలు చేయడానికి డ్రగ్ మాఫియా మరియు వైద్య మాఫియా చేసిన కుట్ర విఫలమైంది. చివరికి నిజం గెలిచింది. వ్యాధులను నిర్వహించడానికి సింథటిక్ మందులను బహిష్కరించండి. యోగా మరియు ఆయుర్వేదంతో వ్యాధులను వదిలించుకోవడానికి, దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న 10,000 కంటే ఎక్కువ పతంజలి కేంద్రాలలో వైద్య చికిత్స తీసుకోండి. పతంజలి పరిశోధన మరియు ఆధారాల ఆధారిత మందులను స్వీకరించండి. ఉచిత వైద్య సంప్రదింపుల కోసం సంప్రదించండి: 18002961111

ఉత్తమ ఇంటిగ్రేటెడ్ చికిత్స కోసం పతంజలి వెల్నెస్, యోగగ్రామ్, నిరామయంకు రండి. బుకింగ్ కోసం సంప్రదించండి: 8954666111, 8954666222 %ఔ%ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు%ె

సైద్ధాంతిక మరియు సాంస్కృతిక స్వేచ్ఛ: సనాతన ధర్మాన్ని యుగ ధర్మంగా స్థాపించడానికి పతంజలి సంస్థ మరియు వ్యవస్థలో చేరండి, శాశ్వత విలువలు, ఆదర్శాలు మరియు జీవన సూత్రాలను రూపొందించడం ద్వారా సనాతన ధర్మం ప్రతి వ్యక్తి జీవనశైలి. యోగా గురువు స్వామి రామ్‌దేవ్ జీని ప్రతిరోజూ ఉదయం 5:00 నుండి 7:30 వరకు మరియు రాత్రి 8:00 గంటలకు ఆస్థా LIVE ఛానెల్‌లో చూడండి. ఛానల్ లేదా ప్రతి ఉదయం 7:56 గంటలకు INDIA TV ఛానల్ & రాత్రి 9:00 గంటలకు संस्कार THE CHANNEL OF INDIA




దంత సంరక్షణ: దేశంలోనే నంబర్ 1 టూత్‌పేస్ట్ మరియు తాజాదనం యొక్క కొత్త అవతార్ దంత్ కాంతి ఫ్రెష్ యాక్టివ్ జెల్.




కేశ సంరక్షణ: ఈ ఉత్పత్తులు జుట్టు రాలడం మరియు చుండ్రు మొదలైన వాటిని ఆపడానికి మూలికల శక్తితో సహజ పోషణను అందిస్తాయి.




వ్యక్తిగత సంరక్షణ: కలబంద, పసుపు, గులాబీ మొదలైన వాటి అద్భుత లక్షణాలను కలిగివున్న ఉత్పత్తులతో సహజంగా మెరిసే చర్మాన్ని పొందండి.




ఆహార ఉత్పత్తులు: ఈ శ్రేణిలో దేశంలోనే నంబర్ 1 ఆవు పాల బిస్కెట్లు, ట్రాన్స్ ఫ్యాట్స్ లేని మరియు శుద్ధి చేసిన పిండి ఆరోగ్యకరమైన కుకీలు మరియు నూడుల్స్, దేశంలో నంబర్ 1 ఆవు నెయ్యి, ఆవాల నూనె, రైస్ బ్రాన్ ఆయిల్ మరియు ఇతర ఆరోగ్యకరమైన ఉత్పత్తులు ఉన్నాయి.




ఆరోగ్య సంరక్షణ: పతంజలి మందులన్నింట దేనిపైనా నిషేధం లేదు. మా అన్ని మందులు పతంజలి కేంద్రాలు మరియు ప్రధాన దుకాణాలలో అందుబాటులో ఉన్నాయి.




ఇంటింట సంరక్షణ: హానికరమైన రసాయనాలతో తయారు చేసిన ఉత్పత్తులను బహిష్కరించండి మరియు దేశ సేవకు దోహదపడటానికి పతంజలి స్వదేశీ మరియు సాత్విక ఉత్పత్తులను స్వీకరించండి.

వార్త

బలీయమైన విశ్వాసాలు, నైతిక సూత్రాలకు కట్టుబడిన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-ఆండర్సన్

# అవినీతే అసలు సమస్య!

ధర్మాధర్మాలు తెలియవని కాదు, ఒకటి ఒంట బట్టడం లేదు, మరొకటి వదిలిపెట్టడం లేదు అన్నట్లుగా ఉంది అవినీతి విషయంలో పెద్దలు వ్యవహరిస్తున్న తీరు. ఏ కోణంలో చూసినా అవినీతికి పాల్పడడం ధర్మంకాదని అందరికి తెలిసిందే. పైగా అది చట్టప్రకారం నేరం కూడా. అందులో అది సాధారణ నేరం కాదు. ప్రజల దైనందిన జీవితాలను దుర్భరం చేసే మహాపాతకం. ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన వనరులు, అవకాశాలు న్యాయం వంటి వాటిని సామాన్య జనం అందుకునే అవకాశం లేకుండా చేసే దుష్టశక్తి అది. స్వాతంత్ర్య పోరాటం తర్వాత అవినీతిని పారద్రోలేందుకు నడుం కట్టాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు మహాత్ముడే ఆనాడే పిలుపునిచ్చారు. కానీఅవన్నీ మాటలకే మిగిలిపోయాయి. అవినీతికి పాల్పడేవారిసంఖ్య ప్రస్తుతం దేశంలో కోట్లల్లో ఉన్నారు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామనిపాలక పెద్దలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. దేశ ప్రధాని నరేంద్రమోడీతో సహా అనేక మంది ముఖ్యమంత్రులు,అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదలిపెట్టే ప్రసక్తే లేదని సందర్భాలు వచ్చినప్పుడల్లా పాలకులు పదేపదే వల్లిస్తున్నారు. ఎంత మంది నేతలు ఎన్నిరకాల విన్యాసాలతో చెప్పినా, హెచ్చరికలు జారీచేసినా అవినీతి అంతకంతకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా ఉన్నతస్థాయిలో ప్రధానంగా రాజకీయ అవినీతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. కొందరు నేతలు అవినీతి కూపంలో దిగబడి కేసులతో జైళ్లపాలైనా అవినీతి మాత్రం ఆగడం లేదు. ప్రధానంగా గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అవినీతి అదుపు తప్పుతుందనే చెప్పొచ్చు. ఆశయం, నైతిక విలువలు, మానవత్వం వంటివి రానురాను అడుగంటిపోతున్నాయి. ఈ అక్రమ సంపాదనలో మంచి, చెడులు పట్టించుకోవడం లేదు. అందుకే ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలు, క్షేత్రస్థాయిలో పూర్తిగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ఏ పథకాన్ని అయినా తీసుకోండి. ప్రాజెక్టులైనా పరిశీలించండి. అవినీతి ఆరోపణలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వాలు మారి కొత్త ప్రభుత్వాలు వచ్చినప్పుడు అవినీతి ఆరోపణలపై విచారణ చేయించడం సర్వసాధారణమైంది. వాటిలోకూడా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి రుజువులతో న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబెట్టలేకపోతున్నారు. నిరుపేదలకు ఇచ్చే ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డుల్లో కానీ, వృద్ధాప్య పింఛన్లు, సంక్షేమ కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా దళారులతో ఈ అవినీతి అధికారులు చేయి కలిపి ప్రజాసొమ్మును ఎలా భోంచేస్తున్నారో తెలియని విషయం కాదు. అందుకే అభివృద్ధి, అవినీతి కలిసి పయనించలేవు. అవినీతి పెరిగే కొద్దీ అభివృద్ధికి తూట్లు పడకతప్పదు. అభివృద్ధి ముందుకు నడిచే కొద్దీ అవినీతి వెనక్కి గుంజుకుంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి అక్కడే ఏదోఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు. కానీ మనది ప్రజాసంక్షేమ ప్రభుత్వం. ప్రజల అవసరాలు, సమస్యలను పరిష్కరిస్తూ పురోగాభివృద్ధివైపు పయనించాల్సిందే. అందుకే దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలతో కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నారు.ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం ఒకటేమిటి? ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఈ అవినీతిని నియంత్రించకపోతే నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేరు. అవినీతిని అడ్డుకొని ప్రజాధనాన్ని కాపాడేందుకు ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. అవినీతిని నియంత్రించేందుకు దాదాపు ఏడు దశాబ్దాల క్రితమే రాష్ట్రాల్లో అవినీతి నిరోధకశాఖను కేంద్రస్థాయిలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)ని నెలకొల్పారు. ఇవికాక మరెన్నో నిఘా విభాగాలున్నాయి. ఎన్నో చట్టాలుచేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. వేలాది మంది అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. మరెందరినో ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టినందుకు అరెస్టులు చేసి జైళ్లకు పంపారు. చివరకు ఆస్తులను రికవరీ చేస్తున్నారు. కానీ అవినీతి ఏమాత్రం తగ్గడం లేదు. ఒర్లిఒర్లి వారుపోతారు, వండకతిని మనం పోతాం అన్నట్లుగా అవినీతి అధికారులు వ్యవహరిస్తున్నారు. ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా మరెంత మందిపై చర్యలు తీసుకున్నా అవినీతి ఆగడం లేదు. రోజురోజుకు విజృంభిస్తున్నది. చిన్నచిన్న అధికారులను పట్టుకున్నా వందలాది కోట్ల రూపాయలు అక్రమ ఆస్తులు కనుగొంటున్నారు. అవినీతి అధికారుల్లో భయభక్తులు లేకుండాపోతున్నది. కీలకపదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు మరికొందరు రాజకీయ నాయకులవల్లనే ఈ పరిస్థితిఏర్పడుతున్నది.వారి రాజకీయ అధికారం ధాటికి సమర్థులైన అధికారులు సైతం నిస్సహాయంగా ఉండిపోతున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని అరికట్టకుండా దేశంనుంచి అవినీతి పారద్రోలడం అంత సులభం కాదు. అందుకు నడుంకట్టడం అంటే గొంగడిలో కూర్చొని వెంట్రుకలు ఏరుకున్నట్లుగా ఉంటుంది. ఏదిఏమైనాఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి మరెన్నో సంస్థలను, బ్యాంకులనుఒప్పించి,మెప్పించి దేశవ్యాప్తంగా అప్పుతెచ్చుకుంటున్న లక్షలాది కోట్లరూపాయలకు వడ్డీతోసహా ప్రతిపైసా చెల్లించాల్సింది ప్రజాధనం నుండే అనే విషయాన్ని విస్మరించరాదు.అప్పులు తెచ్చుకుంటున్న ఈ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.



ఇంద్రియ పరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగ తెంపులు చేసుకుంటాడో, అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.

రమణ మహర్షి



ఇతరుల దోషాలను చూసినట్లు తమ దోషాలను చూసుకోగలిగితే చెడు అనేది సమసిపోతుంది.

సోక్రటీస్

# ప్రజావాక్కు



## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది.ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్ లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తు వున్నారు. ఆహార పదార్థాలల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, అల్సర్ల్,కాలేయ వ్యాధులు సంభవించి మృత్యు వాతపడుతూ వున్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారు ఇష్టానుసారంపదార్థాలు తయారు చేసి విక్రయిస్తువున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరి బారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్ల మీద దాడులు చేసీ వానిని సీజ్ చేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## జీఓలో రిటైర్మెంట్ లేని వారికి రిటైర్మెంటా?

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్వ్యవస్థలో 2000 సంవత్సరంలో ఇంటర్ విద్యార్థులకు తరగతులు బోధించుటకు కాంట్రాక్ట్ అధ్యాపక పోస్టులను ప్రవేశపెట్టి, పి.జి.లో 50 శాతం మార్కులున్నవారు అప్లై చేసుకోవచ్చునని, ఎం.ఫిల్.,పి.హెచ్.డి. ఉన్నవారికి, రిటైర్డ్‌పర్సన్స్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని నోటిఫికేషన్లో ఇచ్చి త్రీమెన్ కమిటీల ద్వారా కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించియున్నారు. రిటైర్మెంట్‌కు ఇంత వయసుండాలని నియమం మాత్రం ఆ జి.ఓ.లో పేర్కొనలేదు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## ఉపాధి హామీని అవకాశంగా తీసుకోవాలి

తెలంగాణలో బీడు భూములు దాదాపు 5శాతం ఉన్నాయి. గాలిలో తేమ పెరిగిన నేపథ్యం లో వర్షం కూడా సమృద్ధిగా కురుస్తుంది కావున నీటి పారుదల వసతులు పెరగడం మూలంగా బీడుగా ఉన్న భూములు సాగులోకి తేవడంవల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం నుండి వచ్చేసాయం అందుతుంది.అందువల్ల సంపూర్ణ మాగానం తయారు అవుతుంది. దానికి ప్రధాన కారణం ఉపాధి హామీ అని గుర్తు పెట్టుకోవాలి. ఉపాధి హామీలో భూమి అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలి.

- భారత అవినాష్, జనగాం

## భారీ వర్షాలతో జాగ్రత్త

హైదరాబాద్ నగరానికి వాతావరణశాఖ హెచ్చరిక జారీచేసింది. ఈ నాలుగు రోజులు సాయంత్రం సమయంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, రానున్న కాలంలో కూడా అడపాదపా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలు అందించడానికి పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, హైడ్రా, విద్యుత్ అధికారులు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అన్ని ప్రభుత్వ శాఖలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలు ఎవ్వరికి వాళ్లు ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలి. వాతావరణ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. మీ వాహనాలు సరైన కండిషన్ లో ఉన్నాయో లేదా సరిచూసుకోండి. వర్షం నీళ్ల నిలిచి ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలి.

-డాక్టర్. వై. సంజీవ కుమార్, హైదరాబాద్

## జంప్ జిలానీలకు చెక్ ఎప్పుడు ?

ఇటీవల సుప్రీం కోర్టు తెలంగాణ రాష్ట్ర శాసనసభాధ్యక్షునికి, మరో పార్టీలో చేరిన 10 మంది శాసన సభ్యుల విషయమై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడం ఒక చారిత్రాత్మక తీర్పు. ఇదిప్రజాస్వామ్యవ్యవస్థలో నైతిక ప్రమాణాలను కాపాడే దిశగా ఒక బలమైన అడుగు అయినప్పటికీ, ఈ తీర్పు ఒకపెద్ద ప్రశ్నను కూడా లేవనెత్తింది.ఎప్పటికప్పుడు జరుగుతున్న పార్టీ మార్పులను పూర్తిగా అరికట్టేలా బలమైన రాజ్యాంగ నిబంధన ఎందుకు ఉండకూడదు? ఎన్నికల్లో గెలిచిన వెంటనే లేదా పదవీకాలంలో మధ్యలో,చాలామంది ప్రజా ప్రతినిధులు తమ పార్టీలను విడిచి మరొక పార్టీలో చేరుతున్నా రు. ఇది ఓటర్ల నమ్మకాన్ని తుంచడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించే చర్య.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బాధ్యతలు చేపట్టాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులలోని హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో ప్రతి విద్యా సంస్థలలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లకు వేరు వేరు చేసి నియామకాలు చేయాలి. ఈ విధానం వలన పని విభజన జరుగుతుంది. ఎప్పటి కప్పుడు పనులు పూర్తి అవుతాయి. డాక్టరేట్ పట్టా పొందిన వారిని గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలి. ఇన్చార్జి బాధ్యతలు కూడా ఏర్పాటు చేయాలి. మూడవ ప్రిన్సిపాల్‌గా నియమించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్వాతంత్ర్య ఫలాలు అందరికా! కొందరికేనా?

**ఆనాటి తరం నిస్వార్థం,త్యాగాల రాజకీయ విలువలను నిలువునా పాతరేసి, అవినీతి జాతర చేస్తూ కనిపించేదంతా మనదే అన్నట్లుంది మన నాయకుల పనితీరు. ఇలా నీతి తప్పిన ఆకలి ఎన్ని కంచాలల్లో తిన్నా కడుపు నిండదు. ఈ దురా శను కఠిన చట్టాలతో కట్టడి చేసినప్పుడే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరిట నేరచరిత్ర,అవినీతి నేతలకు ఎన్నికల్లో అభ్య ర్థిత్వాలు కట్టబెడుతున్న పార్టీలకు పగ్గాలు పడుతాయి. కళం కిత నేతలను కట్టడి చేయకపోతే,ప్రజాధనం దోపిడి ఆగదు. అంతేకాదు. మనదేశాన్ని, వివిధ రాష్ట్రాలను పట్టిపీడిస్తున్న అనైతిక, అవినీతి రాజకీయాలు సమూలంగా నిర్మూలించ బడాలి.గుప్పెడు మంది చేతిలో ఉన్న దేశ (జాతి)సంపద సమంగా పంచబడినప్పుడే నాటి త్యాగాలకు సార్థకత చేకూరుతుంది. ఆ వైపుగా ఇక నుంచి అయినా ప్రజాస్వా మ్యాన్ని పరిరక్షి స్తూ రాజ్యాంగంపై పదవి ప్రమాణం చేసిన మేరకు ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధ పాలన అందించా లి. స్వాతంత్ర్య ఫలాలు కొందరికే కాదు, అందరికీ అనేలా పాలనలో నిరూపించబడాలి. ఇదే నాటి సమరయోధుల త్యాగాలకిచ్చే నిజమైన గౌరవం అవుతుంది.**



మేకిరి దామోదం

భారత దేశంలో ముష్కర బ్రిటిష్ నిరంకుశ పాలనను అంతం చేయడానికి మన సమరయోధుల చైతన్యం, ఉత్తేజం,పోరాటం, త్యాగం అనన్య సామాన్యం. ఆ తర్వాత ప్రజాస్వామ్య పాలనలో అభివృద్ధి జరిగింది గోరంత, జరగాల్సింది కొండంత ఉంది. మన తర్వాత స్వాతంత్ర్యం పొందిన చిన్న దేశాలు అభివృద్ధిలో మనకంటే ముందు ఉన్నాయి. పాలకుల ప్రచారం చేస్తుంది నాణేము(క్రైన్)కి ఒకవైపే, మరోవైపు దేశంలో అసమానతలు, పేదరికం,అవినీతితో జాతి సంపదంతా కొద్దిమంది నాయకుల, వ్యాపార కార్పొరేట్ దిగ్గజాల చేతిలో ఇంకెన్నాళ్లు? నాటి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో సంపదను వారి చెర నుండి విడిపించి సమంగా పంచేలా భరతజాతి నిర్లిప్తత వీడి మరో పోరాటానికి సిద్ధమవ్వాలి. దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన సమరయోధులు నిస్వార్థంగా వారి ఆస్తిపాస్తులను, లక్షల్లో సంపాదించే వృత్తులని వదులుకొన్నారు. ఆకలి, అవిద్య, నిరుద్యోగం, పేదరికం వంటివి నిర్మూలించబడాలని పరితపించారు. అలా భారతీయుల జీవితాల్లో స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం ప్రజాసేవకు అంకితమైన ఆనాటి నాయకులు తమ సర్వస్వం ధారపోసినారు. వారి త్యాగాలకు వెలకట్టలేం, అలా కష్టపడి సాధించిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని ఆ తర్వాత ప్రజాపాలన కాలంలో 'చీమలు పెట్టిన పుట్టలోకి పాములు దూరినట్లు' రాజకీయాల్లోకి నేరగాళ్లు, వ్యాపారులు, ప్రజాసేవ పేరుతో నాయకులై జాతి వనరుల(సంపద)ను పప్పు బెల్లాల్లా వంతుల వారీగా పంచుకు తింటున్నారు. మనదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78ఏళ్లకు చేరిన ప్రజాపాలనలో సామాన్యుల ధన, మాన, ప్రాణాలకు కనీస రక్షణలేని పరిస్థితులు దాపురించాయి. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల భావన ఢిల్లీ నుండి పల్లె దాకా ప్రతి ఇంటికి నమ్మకాన్ని నింపిందా అంటే లేదని చెప్పక తప్పదు. ఎందుకంటే? ఒకరి చేతిలో లక్షల కోట్ల సంపద ఉండగా, మరొకరి చేతిలో భిక్ష పాత్ర ఎందుకు ఉంది? విద్య, వైద్యం పేదలకు, సంపన్నులకు ఎందుకు వేరువేరుగా ఉన్నాయి.? ఆర్థిక, సామాజిక, రాజకీయ అవకాశాల్లో అంతరాలు, అసమానతలు అధికంగా ఉన్న సమాజంలో ప్రగతి ఫలాలు అందరికీ సమానంగా పంపిణీ కావట్లేదన్నది ఎవరు కాదనలేని వాస్తవం. మనం ఏర్పరుచుకున్న అత్యున్నత రాజ్యాంగంలోని నిర్దేశాలైన ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్యాయాన్ని అందించడంలో వ్యక్తి గౌరవాన్ని, స్వేచ్ఛను కాపాడడంలో రాజ్యం ఎవరి పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదన్న అంశాలు నేటికీ సంపూర్ణంగా అమలుకు నోచుకోవడం లేదనేది చేదు నిజం. దేశవ్యాప్తంగా నేరగ్రస్త, స్వార్థపూరిత రాజకీయంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులపై నమోదైన అన్ని కేసుల్లోనూ ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడిఆర్) నిరుటి నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా 16మంది ఎంపీలు,135 మంది ఎమ్మెల్యేలు మహిళలపై దాష్టికాల కేసులో నిందితులుగా ఉన్నారు. ఏడీఆర్ క్రోడీకరించిన సమాచారం మేరకు 28 రాష్ట్రాలకు చెందిన1861 మంది శాసనసభ్యులు, 251మంది లోక్‌సభ ఎంపీలు వివిధ నేరాభియోగాలు నెత్తిన మోస్తు




న్నారు. ఈ ఏడాది ఆరంభం నాటికి తాజాగా,మాజీ ప్రజాప్రతినిధులపై దేశవ్యాప్తంగా 4,732 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అనర్హులను ఇలా అందలాలు ఎక్కిస్తున్న నేరమయ రాజకీయాలు మన ప్రజాస్వామ్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అపహాస్యం చేస్తున్నాయి. వీరిపై విచారణను వేగవంతం చేసి అపరాదులుగా తేలిన నేతలకు త్వరగా శిక్ష పడేలా చేస్తేనే నేర రాజకీయాల ధృతరాష్ట్ర కౌగిలి నుంచి దేశానికి విముక్తి లభిస్తోంది. సామాజిక అంతరాలకు అతీతంగా ప్రజలందరి బాగుకోసం విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల వృద్ధికి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు, పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన విధానాలు ప్రజాపాలనలో చిత్తశుద్ధితో అమలు జరగాలి. అవినీతి వటావృక్షానికి తల్లివేరు రాజకీయ అవినీతే అంటూ ఎన్నో నివేదికలు ఉటంకించినాయి. ఆ మేరకు ప్రజాపనుల్లో అక్రమాల మేటలు వేస్తూ ప్రజాపాలనా కార్యాలన్నింటిలో అవినీతి, దుర్గంధం విస్తృత దుష్ప్ర భావం చూపుతోంది. భారీస్థాయి అవినీతి భాగోతాలు జాతి నిర్మాణ కార్యక్రమాలకు ఆటంకాలవుతున్నాయి. 'పనిమంతుడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలి పోయిందట'!.అడ్డదారిలో అక్రమాలకు పాల్పడిన అవినీతి సొమ్మును తినమరిగిన అధికారులు,రాజకీయ నాయకులు ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతికి పాల్పడుతున్నారు.జనం సొమ్ముతో వారు చేపడుతున్న నిర్మాణాలు ఎన్నో మూన్నాళ్లకే పేకమేడల్లా కూలిపోతున్నాయి. నాణ్యత విలువల సంగతి దేవుడెరుగు,కనీస భద్రత ప్రమాణాలను పాటించకుండా పనిచేస్తున్న కాంట్రాక్టర్ల తీరును వేడుక చూస్తున్న సర్కారు విధానాల మూలంగా సామాన్యుల ప్రాణాలు పోతున్నాయి. మనదేశంలో ప్రజాపనులన్నింటా లోపాలే. ప్రణాళికల నుంచి పర్యవేక్షణ వరకు ప్రతి దశలోనూ వైఫల్యాలే. సాధారణ మురుగు కాల్వలు మొదలు భారీ సాగునీటి ప్రాజెక్టుల దాకా ఏవి ఇందుకు అతీతం కాకపోవడమే దురదృష్టకరం. ఇలా అవినీతి వ్యవస్థాగతమైన భారతావని ప్రజా పనుల్లో అక్రమాలు అన్ని రాష్ట్రాలకు విస్తరించాయి. ప్రభుత్వాల ఉదాసీనత, పెడపోకడల వల్లే ప్రజాధనం దొంగల పాలౌతుంది. ఇలా అవినీతి గజ్జెగట్టి ఆడుతున్న విధానాలతో దేశ ప్రగతి పడకేస్తూ అసమానతలు, పేదరికం పెరుగుతోంది. మన రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు కూడా ఆ కోవలోకే వస్తోంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు సేవ చేస్తామని పాలకులైన నాయకులు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఉండాల్సినవారే, అవినీతి, నేరాలు, అరాచకత్వంతో రాజ్యమేలుతున్నారు. వ్యక్తిత్వహీనులు చట్టసభల్లోకి అడుగు పెడితే,ప్రజాప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. దాన్ని నివారించేందుకు ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు కాలపరిమితి విధించేలా వ్యవస్థాగత సంస్కరణలు తీసుకురావాలి. ఆనాటి తరం నిస్వార్థం,త్యాగాల రాజకీయ విలువలను నిలువునా పాతరేసి, అవినీతి జాతర చేస్తూ కనిపించేదంతా మనదే అన్నట్లుంది మన నాయకుల పనితీరు. ఇలా నీతి తప్పిన ఆకలి ఎన్ని కంచాలల్లో తిన్నా కడుపు నిండదు. ఈ దురాశను కఠిన చట్టాలతో కట్టడి చేసినప్పుడే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరిట నేరచరిత్ర,అవినీతి నేతలకు ఎన్నికల్లో అభ్యర్థిత్వాలు కట్టబెడుతున్న పార్టీలకు పగ్గాలు పడుతాయి. కళంకిత నేతలను కట్టడి చేయకపోతే,ప్రజాధనం దోపిడి ఆగదు. అంతేకాదు. మనదేశాన్ని, వివిధ రాష్ట్రాలను పట్టిపీడిస్తున్న అనైతిక, అవినీతి రాజకీయాలు సమూలంగా నిర్మూలించబడాలి.గుప్పెడు మంది చేతిలో ఉన్న దేశ (జాతి)సంపద సమంగా పంచబడినప్పుడే నాటి త్యాగాలకు సార్థకత చేకూరుతుంది. ఆ వైపుగా ఇక నుంచి అయినా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగంపై పదవి ప్రమాణం చేసిన మేరకు ప్రజా ప్రతినిధులు రాజ్యాంగబద్ధ పాలన అందించాలి. స్వాతంత్ర్య ఫలాలు కొందరికే కాదు, అందరికీ అనేలా పాలనలో నిరూపించబడాలి. ఇదే నాటి సమరయోధుల త్యాగాలకిచ్చే నిజమైన గౌరవం అవుతుంది. ●

# పర్యాటక రంగం అభివృద్ధికి కృషి అవసరం

ఐ.ప్రసాదరావు

క్లౌడ్ బరస్ట్‌తో మరుభూమిగా మారిన దైవభూమిగా పిలువబడే ఉత్తరాఖండ్ రాష్ట్రం మరోసారి ప్రకృతి ప్రతీకారానికి చిరునామాగా మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ముఖ్యంగా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా అనగా 2000 సంవత్సరం నుంచి మనదేశంలో తరచూ క్లౌడ్ బరస్ట్‌లతో, వరదలతో దేశంలో చాలా ప్రాంతాలు ఆస్తి నష్టం, ప్రాణనష్టాలతో సతమతం అవుతున్న పరిస్థితి. దీనికి ప్రధాన కారణం మానవ తప్పిదాలు. ముఖ్యంగా అడవులు నరికివేత, అక్రమ మైనింగ్,కొండలను తొలచడం, అక్రమ నిర్మాణాలు, కొండవాలు ప్రాంతాల్లో భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టడం, వాతావరణ కాలుష్యం, పెట్రోలు డిజిటల్ వాడకం పెరగడం, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ వేస్ట్, వ్యవసాయంలో పెస్టిసైడ్ వాడకం, కొండలను తొలిచి భారీ ప్రాజెక్టులు నిర్మాణం, విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు నిర్మాణం, ఆధునికీకరణ పేరుతో చెట్లను నరకడం, రోడ్లు నిర్మాణం, ప్రకృతి వనరులు దోపిడి, పర్యాటకం అభివృద్ధి పేరుతో అడవులు కొండలు లోయలు కనుమరుగు చేస్తూ వివిధ నిర్మాణాలు చేపట్టడం, గ్లోబల్ వార్మింగ్ పెరగడం ఒకటా రెండా ఇలా అనేక విధ్వంసకరమైన నిర్ణయాల వలన తరచూ క్లౌడ్ బరస్ట్, అకస్మాత్తుగా వరదలు రావడంతో లోతట్టు ప్రాంతాలు, అక్కడ ఉన్న గ్రామాలు, ప్రజలు, ఆస్తులు క్షణాల వ్యవధిలోనే కనుమరుగవుతున్నాయి. వందల కొద్దీ, వేలకొద్దీ ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ఇలా గత ఇరవై ఐదు సంవత్సరాలుగా పలు విపత్తులు సంభవిస్తున్నా ఎక్కడా తగ్గేదేలే అన్నట్లు ప్రభుత్వాలు, ప్రజలు, పర్యాటకులు ప్రవర్తించడంతో పలు విపత్తులు సంభవిస్తున్నాయి. ఇకనైనా మారకుంటే, భారీ మూల్యమే ఇంతకు పది రెట్లు చెల్లించుకోవాల్సి వస్తుంది అని తెలుపుటలో అతిశయోక్తి లేదు. తస్మాత్ జాగ్రత్త పౌర సమాజమా మేల్కొనండి. ఇటీవల ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అకస్మాత్తుగా సంభవించిన క్లౌడ్ బరస్ట్‌తో ధరాలీ గ్రామం చూస్తుండగానే కాలగర్భంలో కలిసిపోయింది. గతంలో కేరళలో వాయినాడ్‌లో సంభవించిన క్లౌడ్ బరస్ట్, వరదలు, హిమాచల్‌ప్రదేశ్‌లో తరచూ సంభవిస్తున్న క్లౌడ్ బరస్ట్‌లు, వరదలనుంచి ఎవరూ సరైన గుణపాఠాలు నేర్చుకున్న దాఖలాలు కనిపించడం లేదు. గతంలో చెన్నైలో,ముంబైలో,బెంగళూరులో, హైదరాబాద్‌లో క్షణాల్లో కురిసిన విపరీతమైన భారీ వర్షాలకుసంభవించిన వరదలు వలన ఎంత భారీ నష్టం జరిగిందో మన అందరికీ తెలియనిదికాదు. గత ఏడాది బుడమేరు, తదితర వాగులు పొంగడం,కృష్ణానది వలన దాదాపు నెల రోజుల పాటు విజయవాడ నగరం, పరిసర ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుని విలవిలలాడిన పరిస్థితి మన కళ్లముందే కదలాడుతుంది. అయినా ప్రకృతిపరిరక్షణ కోసం పరితపించే పరిస్థితి కనిపించడం లేదు.ఇటీవల కాలంలో తరచూ హైదరాబాద్ నగరం వరద నీటిలో మునుగుతూ తేలుతూఉంది. కేవలం కొన్నిగంటల వ్యవధిలో పదులసంఖ్యలో సెంటీమీటర్ల వర్షపాతం నమోదవుతూ మహానగ రాలు ముంపునకు గురవుతున్నాయి. దీనికిప్రధాన కారణం మానవ తప్పిదాలు, వాతావరణ మార్పులు.పర్యావరణ పరిరక్షణకు ఇకనైనా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వాలు కఠినమైన నిబంధనలు నిర్ణయాలుతీసుకోవాలి. సక్రమంగా చట్టాలు అమలు చేయాలి.అభివృద్ధిపేరుతోపర్యావరణాన్ని పాడుచేయరాదు. పర్యాటక రంగం అభివృద్ధికి, ప్రభుత్వాలు ఆదాయంకొరకు పచ్చని చెట్లను,అడవులను నిర్మూలన చేస్తే అంతిమంగా ప్రకృతి ప్రకోపానికి మనం అందరం బలికాక తప్పదు. ●

# భారత్ స్వాతంత్ర్య స్ఫూర్తికి దర్పణం గాంధీజీ

డా॥ విజయకుమార్

భారత స్వాతంత్ర్య పోరాట సంగ్రామ చరిత్రకు ముఖచిత్రం మన మహాత్మాగాంధీనే! ఇది వివాదరహితం! స్వాతంత్ర్య పోరాట ఫల పుష్పాలు వికసించిన తరుణంలో, దేశమంత సంబరపడుతున్న సమయాన, ఒక మత విద్వేషి జరిపిన కాల్పుల్లో మన మహాత్ముడు నేలకొరగడం చరిత్రలో చెరగని విషాధ ఘట్టం. 1948 జనవరి 30వ తారీఖు సాయంత్రం 5.17 గం॥లకు బాపూజీ న్యూఢిల్లీలోని బిర్లా మందిరంలో సర్వమత ప్రార్థనచేస్తున్న సమయంలో నాథూరాం వినాయక్ గాడ్సే అనే హిందూఛాందస వ్యక్తి పాయింట్ బ్లాంక్ రేంజిలో మూడు రౌండ్లు గాంధీ ఛాతీపై కాల్చాడు. జాతిపిత ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఆకాశం నల్లబడింది, దేశ జన హృదయాల్లో కన్నీటి కలకలంసముద్రమై ఉప్పొంగింది. ఆ ఘటన నేటికీ ప్రజల హృదయాల్ని ఘోష పెడుతూనే వుంది. ఆ మహనీయుడిని ఒకసారి స్మరించుకొంటూ రెండు కన్నీటి బొట్లతో తర్పణం వదలుదాం. 75 సం॥ నిండినా ఆ మహనీయుని స్ఫూర్తి ప్రపంచ దేశాలెన్నింటిలోనో ఆదర్శంగా నిలుస్తున్నది. ఏయే దేశం వెళ్లినా ఆయన విగ్రహం మనకు కన్పిస్తుంది. ప్రపంచ మంతటా వందలాది విగ్రహాలు, గాంధీ బోధనలు స్మరణకు తెస్తూనే వున్నాయి. అమెరికా దేశంలో ఏ రాష్ట్రానికి వెళ్ళినా మనకు ఆయన విగ్రహం దర్శమిస్తుంది. మహాత్ముని చరిత్రకు ఎలాంటి సంబంధం లేకపోయినా, ఆ దేశంలో ఆయన పర్యటించక పోయినా ఆయన విగ్రహాలు మాత్రం కనిపిస్తుంటాయి. ఈ దేశంలో 30కిపైగా ఆయన విగ్రహాలు నెలకొల్పబడ్డాయి. భారతదేశానికి ఆవల ప్రపంచంలో ఎక్కువగా మహాత్మా గాంధీ విగ్రహాలు నెలకొన్న దేశం అమెరికా కావడం చాలా గొప్ప విషయమే! న్యూయార్క్‌ని స్క్వైర్ పార్క్‌లో 1986లో మొట్టమొదటి బాపూ విగ్రహాన్ని నెలకొల్పారు. మొట్టమొదటి సారిగా వాషింగ్టన్ డి.సి.లో ఆరంభించిన గాంధీ స్మారక సెంటర్ ఈ రోజుకు కూడా ఎంతో చురుకుగా పని చేస్తుండడం విశేషం. స్క్వైర్ పార్క్‌లో అనేక మంది స్వాతంత్ర్యయోధుల విగ్రహాలు నెలకొని వుంటాయి. శ్రీ రజ్‌దమ్ అధ్యక్షతన అట్లాంటా కేంద్రంగా ఏర్పడ్డ అమెరికా గాంధీ ఫౌండేషన్ దేశమంతటా అనేక విగ్రహాలు నెలకొల్పేందుకు దోహదపడింది. ఈ కృషికే రజమ్ 2013లో కేంద్రం ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డ్ కూడా ఇచ్చింది.మానవ హక్కుల కోసం ఎంతో పోరాటం చేసిన మార్టిన్ లూథర్క్, ఒబామాకు కూడా గాంధీ ఆదర్శవంతంగా నిలిచాడు. 2000 సం॥ సెప్టెంబర్ 16వ తేదీన వాషింగ్టన్ డి.సి. దౌత్య కార్యాలయానికి ఎదురుగా ఏర్పరిచిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని వాజ్పేయి,బిల్ క్లింటన్‌తో కలిపి అవిష్కరించారు. తర్వాత కాలిఫోర్నియా, మసాచూట్స్, శాన్ఫ్రాన్సిస్కో, చికాగో, టెక్సాస్‌లలో కూడా గాంధీ విగ్రహాలు నెలకొల్పారు. 2012 లో ఫ్లోరిడాలో ఏర్పరచిన 7 అడుగుల గాంధీజీ కాంశ్య విగ్రాహాన్ని అబ్దుల్ కలాంగారు ఆవిష్కరించారు. అమెరికాలో విగ్రహాలు నెలకొల్పడం అంత సులువు కాదు. పట్టుదల, కృషి, అంకిత భావం అన్నీకావాలి. అక్కడ విగ్రహాల సంస్కృతి చాలా తక్కువ, మనలాగా ఎక్కడ పడితే అక్కడ వీధి వీధుల్లోనూ విగ్రహాలు నెలకొల్పేందుకు అనుమతించరు.



మహాత్మాగాంధీ

రకరకాల అనుమతులు అవసరం అవుతాయి. నిర్వాహకులే నిర్మాణ వ్యయాన్ని భరించాలి. అలా ఎంతో శ్రమతో, అంకిత భావంతో పట్టుదలతో దాదాపు 5 ఏళ్ల కృషితో టెక్సాస్లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని నెలకొల్పింది గాంధీ ఫౌండేషన్ సంస్థ. ఈ సంస్థకు అధ్యక్షులు తోటకూర ప్రసాద్. నిలువెత్తుగాంధీ విగ్రహం స్థాపన వెనుక శ్రమ, వ్యధ కూడా దాగి వుంది. 2010లో ఒకానొక రోజు ప్రసాద్‌కు మహాత్మా గాంధీ విగ్రహాన్ని టెక్సాస్లో నెలకొల్పాలన్న ఆలోచనా భావం కల్గింది. ఇదే విషయాన్ని ఈయన ఇండియన్ అమెరికన్ కౌన్సిల్లో లేవనెత్తారు. ఈ ఆలోచనను కౌన్సిల్లో అందరూ బలపరిచారు. వెంటవెంటనే విగ్రహస్థాపన కోసం ప్రసాద్ అధ్యక్షతన ఒకస్టీరింగ్ కమిటీ, ఫండ్ రైజింగ్ కమిటీలు కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ విగ్రహ ప్రతిపాదనను ప్రసాద్ ఇర్వింగ్ సిటీ అధికార్ల ముందుకు తీసుకెళ్ళారు. విగ్రహాల సంస్కృతి ఇక్కడ లేదని, అనుమతులివ్వడం కుదరదని విచారం వ్యక్తం చేశారు. అసలు ఆయన పేరుతో నెలకొల్పిన పార్కులో ఆ జఫర్సన్ విగ్రహం కూడా మేము నెలకొల్పలేదన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా గాంధీ విగ్రహాలు నెలకొల్పి వుంటే వాటి బైలాస్ కూడా చూపమన్నారు. పట్టువదలని ప్రసాద్ అతి కష్టం మీద అన్ని ప్రాంతాల్లో శోధించి అక్కడి బైలాస్ తెప్పించి ఇర్వింగ్ అధికార్లకు సమర్పించారు. చివరికి అతికష్టంపై అనుమతులివ్వడం జరిగింది. జఫర్సన్ పార్కులో విగ్రహం నెలకొల్పేందుకు తిరిగి పార్క్ అండ్ రిక్రియేషన్ బోర్డు అనుమతి కావాల్సి వచ్చింది. దానికి మరొక ఏడాది సమయం పట్టింది. బాలారిష్టాలన్నీ తొలగిపోయాయి. ఈ మహా సంకల్పానికి నిధుల సేకరణ అనేది మరో మహాయజ్ఞం. ఇందుకు తోటకూర ప్రసాద్‌తోపాటు,రావ్ కలవలతో కూడిన స్టీరింగ్ కమిటీ ఏర్పడింది. ఇక నిధుల వేటలో నిమగ్నమైపోయారు. మొట్టమొదటగా భారతదేశం నుండి వచ్చి పారిశ్రామిక వేత్తగా నిలదొక్కుకున్న బీహార్‌కు చెందిన రమేష్ భాటియా గడప తొక్కారు. విగ్రహ స్థాపన సంకల్పాన్ని వ్యక్తపరిచారు. భాటియా చెక్‌బుక్ తీసుకొన్నాడు. ప్రసాద్ ఎంత ఇస్తాడు అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. చెక్‌రాసేశాడు. అది పదివేల డాలర్లుగా ప్రసాద్‌కు తోచింది. మరొక సారి ఎన్ని సున్నాలో లెక్కించారు. తీరా చూస్తే అది పదివేలు కాదు లక్ష డాలర్లు. ఆనాటి మారక రేటు ప్రకారం మన భారత కరెన్సీ లెక్కన దాదాపు 80 లక్షల రూపాయలు. ప్రసాద్ ఆశ్చర్యానికి గురయ్యారు. నోటమాట రాలేదు. భాటియానే సంభాషణ కొనసాగిస్తూ ఇంకా ఏ అవసరమొచ్చినా నన్ను కలవండి అని చెప్పాడు. అలా నిధుల వేటలో శుభం ఎదురైంది. నిధులు సమకూరడం వేగం అందుకొంది. డా॥ చంద్ర, డా॥గీత, సరితా నవీన్‌లు తలో పాతిక వేలు డాలర్లు డొనేషన్ ఇచ్చారు. ఎందరెందరో మహానుభావులు తలో చెయ్యి వేశారు. విగ్రహాన్ని విజయవాడలో చెక్కించి తెప్పించారు. సముద్ర ప్రయాణం ద్వారా విగ్రహం నెల రోజులకు ఇర్వింగ్ సిటీకి చేరింది. 2010లో ఆరంభించిన ఈ మహాయజ్ఞం 2014లో ముగిసింది. అక్టోబర్ 2, 2014లో ఈ విగ్రహం అత్యంత వైభవంగా, ఆడంబరంగా ఆరంభించారు. ఈ విగ్రహం కూడా గాంధీ నిలబడినట్లుగా అద్భుతంగా ఉంది. ఈ విగ్రహ స్థాపనకు ప్రభుత్వం 18 ఎకరాల స్థలం కేటాయించింది. జాఫర్‌సన్ పార్క్‌లో అత్యంత సుందరంగా మన మహాత్ముడు దర్శనమిస్తుంటాడు. ఈ పార్క్ చుట్టు ప్రక్కల దాదాపు 80 శాతం భారతీయులే నివసిస్తున్నారు. భారత దేశం నుండి విదేశాలనుండి వచ్చే టూరిస్టు కూడా మహాత్ముడి విగ్రహాన్ని సందర్శించి నివాళులర్పిస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖులు, రాజకీయ నాయకులు,శాసనసభ్యులు, మంత్రులు ఎవరు టెక్సాస్ వచ్చినా మహాత్ముడి విగ్రహాన్ని విధిగా సందర్శిస్తారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గత ఏడాది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సందర్శించిన వారిలో ఉన్నారు. ●

# ప్రజాస్వామ్యం గెలిచింది

## టిడిపి అభ్యర్థుల ఘన విజయం..

### మంత్రులు సవిత, రాంప్రసాద్, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నేత వాసు



**కడప కార్పొరేషన్ ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని.. టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించారని మంత్రులు సవిత, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, టిడిపి నేత శ్రీనివాస్ రెడ్డి లు పేర్కొన్నారు. గురువారం కడప హరిప్రియలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో 40 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో వైయస్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడం ద్వారా భయపెట్టి గెలిచేదని ఆరోపించారు. పులివెందులలో మారెడ్డి లతారెడ్డి ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేశారన్నారు. అదే నమ్మకంతో కూటమి సహకారంతో ఆమె భారీ మెజార్టీతో గెలిచిందని పేర్కొన్నారు. అలాగే ఒంటిమిట్టలో కూడా టిడిపి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి గెలవడం జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓట్లు వేయమని ప్రజలకు చెప్పడంతో వారు ధైర్యంగా వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును మొదటిసారి వేశారని తెలిపారు. అవినాష్ రెడ్డి ఇంటింటికి వచ్చి ఓటు వేయమని సేవ్ డెమోక్రసీ అడుగుతుంటే ప్రజలు నవ్వుకున్నారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి గెలవమని తెలుసుకుని 4 రోజులు నుంచి డ్రామాలాడుతూ ఎన్నికలు రద్దు చేయాలంటున్నారని విమర్శించారు. రెండు స్థానాలు రీపోలింగ్ అన్నారు, మళ్లీ రీపోలింగ్ జరిపారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలను రద్దు చేయాలని అంటున్నారని తెలిపారు. ప్రజలే వైసిపి ప్రభుత్వాన్ని బైకాట్ చేస్తున్నారనే విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని చెప్పారు. పులివెందులలో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ఏ రోజు కూడా పులివెందులను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. పులివెందులలో క్రూయల్ డెమోక్రసీ నుంచి రియల్ డెమోక్రసీ వచ్చిందని తెలిపారు. వైసిపి అరాచక పాలన, నిధుల దోపిడీతో మా కూటమి పోరాట ఫలితం చంద్రబాబు, మోడీ అభివృద్ధి వల్లే పులివెందుల విజయం అన్నారు. అవినాష్ రెడ్డి, భారతి దగ్గరుండే వివేకానంద రెడ్డిని హత్య చేయించి, పోలీసులను నోరు మూయించిన విషయం బయటకు వచ్చాయని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన వైయస్ కుటుంబానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది ఏదో పొడుస్తానని విర్ర వీగుతున్నారని, కలలో కూడా జరగదన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్న కారణంగానే పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజలు టిడిపికి ఓటు వేశారని చెప్పారు. వైయస్ కుటుంబం దారుణంగా పులివెందులను పట్టిపీడిస్తోందని విమర్శించారు.

వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేసి వైసిపిని ఓడిస్తారని జోష్యం చెప్పారు. వైసిపి రాష్ట్రంలో కనుమరుగడం ఖాయమని చెప్పారు.

పులివెందుల జడ్పిటిసి గా ఎన్నికైన లతా రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో విజయం సాధించానని పేర్కొన్నారు. అనంతరం లతారెడ్డిని అభినందించారు. సమావేశంలో ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, హరిప్రసాద్, రిత్విక్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## విజన్ 2047 అమలుపై మంత్రి నారాయణ సమీక్ష

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల విజన్ 2047 అమలు విధానం, మౌళిక సదుపాయాలు అంశాలపై రాష్ట్రమంత్రి నారాయణ గురువారం సాయంత్రం తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడుతో సమీక్షించారు. ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరితో కలసి ఈ సమీక్ష నిర్వహించారు. తిరుమలలో పచ్చదనం పెంపు, టౌన్ప్లానింగ్ విధానం తదితర వాటిపై చర్చించారు. భక్తులకు దర్శనం విధానం, సౌకర్యాల మెరుగు వంటివాటిపై చర్చించారు.

## వరుస సెలవులతో తిరుమల కొండ కిటకిట

**తిరుమల,ఆగస్ట్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం,వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. గురువారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. వైకుంఠం-2 క్యూ కాంప్లెక్స్ లో 28కంపార్టుమెంట్లు భక్తులు చేరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 41వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న మాజీ సీఎం వైఎస్.జగన్మోహన్రెడ్డి

## విశ్వేశ్వరరెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన మాజీ సిఎం వైఎస్ జగన్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్తబ్యూరో** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం అనంతపురంలో పర్యటించారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి వివాహానికి ఆయన హాజరయ్యారు. ముందుగా హెలీప్యాడ్ వద్ద వైఎస్సార్సీపీ శ్రేణులు వైఎస్ జగన్కు ఘన స్వాగతం పలికాయి. అనంతరం రుద్రంపేట సర్కిల్ మీదుగా ఇంద్రప్రస్థ కళ్యాణ వేదిక దాకా వైఎస్ జగన్కు ప్రజలు నీరాజనాలు పలికారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కల్యాణ వేదికకు చేరుకున్న జగన్ నూతన వధూవరులు ప్రణయ్ రెడ్డి-సాయి రోహితలకు అభినందనలు తెలిపి వారిని ఆశీర్వదించారు. వివాహ వేడుకకు పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మె ల్యేలు, ప్రముఖులు, జిల్లా వైస్సార్సీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సిపిఎం నేతలు ఉన్నారు.

# శ్రీశైలంలోని పురూరవ వంశ నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్‌లో అక్రమాలు

### విచారణ జరిపించాలని సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేసిన ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు

**హైదరాబాద్,ఆగస్టు 14 ప్రభాతవార్త:** శ్రీశైలంలోని పురూరవ వంశ (ముదిరాజ్ కోలి) న్యితాన్నదాన చారిటబుల్ ట్రస్టులో జరిగే అక్రమాలపై విచారణ జరిపించాలని ట్రస్టు అద్యక్ష,కార్యదర్శులు కాశిబోయిన పూర్ణచంద్రరావు,మాచినేని ప్రకాశ్ ముదిరాజ్లు ఏపి సిఎం చంద్రబాబునాయడుకుకి విజ్ఞప్తి చేశారు.గురువారం వారు ఈ మేరకు సిఎంను కలిసి వినతి పత్రం సమర్పించారు.శ్రీశైలంలో 8 కులాలకు సత్రాల కోసం ముదిరాజ్ల విజ్ఞప్తి మేరకు 65 సెంట్లు కేటాయించినట్లు తెలిపారు.1992లో కాశిబోయిన జానకి రామయ్య ముదిరాజ్ చారిటబుల్ ట్రస్టు కమిటీ అధ్యక్షుడిని ఉన్న ఆయన 2013 చనిపోయారని తెలిపారు.ఆయన మరణాంతరం అతని కుమారుడు పూర్ణచంద్రరావును అద్యక్షునిగా,ఉపాధ్యక్షునిగా వెంకటాచలం, ప్రకాశ్ను ఎన్నుకున్నట్లుగా తెలిపారు.ఈ నేపథ్యంలో పులివెందుల నివాసి బెస్తసామాజికి కులానికి చెందిన గువ్వల గంగాధరం 2008లో సదరు సత్రానికి వచ్చి తప్పుడు కులదృవీకరణ పత్రం సమర్పించి అన్నదాన సత్రానికి రూ.1.60 వేలు ఇచ్చి అన్ని సౌకర్యాలు పొందాడని తెలిపారు. ఇదే విధంగా అదే బెస్తకులానికి చెందిన మరో వ్యక్తి కొద్దిమంది రాజకీయ పలుకుబడిని ఉపయోగించి వారి సహకారంతో సదరు సత్రంలో ముదిరాజ్ భక్తులకు రూమ్లు ఇవ్వకుండా,అన్నదానం చేయకుండా ట్రస్టుకు చెందిన రూమ్లను అద్దెకు ఇస్తూ రూ.500 నుంచి 2 వేల వరకు అద్దెకు ఇస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.అంతే కాకుండా ముదిరాజ్ భక్తులపై బైండోవర్ కసులు పెట్టి దైవదర్శనానికి వచ్చి ట్రస్టులో ఉండే ముదిరాజ్ భక్తులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.అంతే కాకుండా సత్రానికి చెందిన డాక్యుమెంట్లను ఫోర్జరి చేశారని ఇదే అంశంపై పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా డిఎస్పి విచారణ నిర్వహించి వారిపై క్రిమినల్ కేసులు కూడా మనోదు చేసినట్లు తెలిపారు.ఇదే అంశంపై విద్యాశాఖ మంత్రి లోకేష్తో పాటు దేవదాయశాఖ మంత్రికి,ఇతర ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



ఈ అశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి కబ్జాదారుల నుంచి సత్రానికి విముక్తి కలిగించి ముదిరాజ్భక్తులకు న్యాయం చేయాల్సిందిగా సిఎం చంద్రబాబునాయుడికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.సిఎంను కలిసివారిలో ట్రస్టు సభ్యులు శ్రీనివాసులు మదిరాజ్,మేకల లక్ష్మయ్య,ఎల్లబోయిన మల్లయ్య తదితరులు ఉన్నారు.

## రైల్వేలో ఘనంగా తిరంగా ర్యాలీ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాత వార్త** దేశసమగ్రత కు,సౌభ్రాతృత్వానికి త్రివర్ణపతాకం స్ఫూర్తిదాయకమని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగా బైక్ ర్యాలీని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ జివి గోపాల్ రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. తిరంగ బైక్ ర్యాలీ స్థానిక డిఆర్ఎం కార్యాలయం నుంచి పట్టణపుర వీధుల మీదుగా రైల్వే స్టేషన్ భవనం వరకు తిరంగ బైక్ ర్యాలీని ఆనందోత్సహాలతో సాగింది. గాంధీచౌక్ వద్ద జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ త్రివర్ణ పతాకం విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో డిఎస్సి ఆకాష్ కుమార్, జైశ్వాల్, డిపిఓ కోఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్, మనోజ్, శ్రీనివాస్, మంగాచార్యులతో పాటు పలువురు ఉన్నతాధికారులు, పట్టణ సిఐలు మనోహర్, మస్తాన్వలి, ఆర్పిఎఫ్సిఐ వసంతరావు ఎస్ఐలు అనిల్ కుమార్,ఎం వీరేష్,సెక్యూరిటీ,పర్సనల్ తదితర విభాగాలకు చెందిన రైల్వే అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డిఆర్ఎం సిఎస్ గుప్తా

## 18న ఆన్‌లైన్‌లో నవంబర్ నెల ఆర్జిత సేవా టిక్కెట్లు

### -21న వర్చువల్ సేవా టిక్కెట్లు
### -23న అంగప్రదక్షణ టోకెన్లు

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. రానున్న నవంబర్నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్లైన్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన ఆన్లైన్విధానంలో భక్తులు నేరుగా బుక్చేసుకునే సదుపాయం కల్పిస్తున్నారు. 18వతేదీ ఉదయం 10గంటలకు ఆన్లైన్లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల నుండి నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 22వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. వర్చువల్ సేవా టిక్కెట్లను 21వ తేదీమధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. 23వతేదీ అంగప్రదక్షణ టోకెన్లు ఉదయం 10గంటలకు , శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోటా రోజుకు 500 లెక్కన ఉదయం 23న 11గంటలకు విడుదల చేస్తారు. వృద్దులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్ట్ 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 24న ఉదయం 10గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు. 25వతేదీ ఎస్ఇడి ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా ఆన్లైన్లో విడుదలవుతుంది. గదుల కోటాను 25న మధ్యాహ్నం విడుదలవుతుంది.

## సోలార్ విద్యుత్ షాక్‌కు యువకుడు మృతి

**సత్యవేడు, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండలంలోని మదనంబేడు గ్రామంలో సోలార్ విద్యుత్ షాక్కు గురై యువకుడు శ్రీరామ్ షణ్ముగం(32) మృతి చెందాడు. ఈ ప్రమాద సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా....తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడులో నివసిస్తున్న నాధముని కుమారుడు శ్రీరామ్ షణ్ముగం సాగులో ఉన్న పంటకు నీరు పారేందుకు పొలాల వద్దకు బుధవారం సాయంత్రం వెళ్లారు. ఈ నేపథ్యంలో నీటి పంపింగ్ కోసం సోలార్ని ఆన్ చేయడానికి దగ్గరకు వెళ్ళగానే అనుకోకుండా సోలార్ పెన్సింగ్పై పడ్డాడు. దీంతో సోలార్ పెన్సింగ్లో చిక్కుకుని సోలార్ విద్యుత్ షాక్కు గురై యువకుడు షణ్ముగం మృతి చెందాడు. ఈ ప్రమాద సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో షణ్ముగం మృత్యువాత పడ్డాడు. కాగా 3,4 గంటలు గడిచినా పొలాల వద్దకు వెళ్లిన షణ్ముగం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలాల వద్దకు వెళ్లారు. సోలార్ పెన్సింగ్పై పడి ఉన్న షణ్ముగంను గుర్తించారు. మృతి చెందిన షణ్ముగంకు ఒక కుమారుడు ఉన్నట్టు బంధువులు తెలిపారు.



సోలార్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన శ్రీరామ్ షణ్ముగం(ఫైల్‌ఫోటో)

## దసరాకు 10 రోజుల ముందుగా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలి

### దేవదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించబోయే దసరా ఉత్సవాలకు పదిరోజుల ముందుగానే ఇపుడు నిర్మాణంలో వున్న భవనాల్లో తాత్కాలిక వసతులను సిద్ధం చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ కె రామచంద్ర మోహన్ ఆదేశించారు. గురువారం ఇఒ వికె శీనా నాయక్తో కలిసి ఆయన నిర్మాణంలో వున్న లడ్డూపోటు, అన్నదాన భవనం, ఎలివేటెడ్ క్యూకాంప్లెక్స్, నూతన బిటిరోడ్డు, మరమ్మత్తులు నిర్వహిస్తున్న ఘాట్రోడ్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బంధీగా ముందుగానే పూర్తి చేయాలన్నారు. శివాలయం మెట్ల నుండి కనకదుర్గానగర్ ప్రవేశ ద్వారం వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణం, ప్రస్తుతం వున్న ఘాట్రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఈఓ వివరిస్తూ దసరా ఏర్పాట్లను ఒక పథకం ప్రకారం భక్తుల కావాల్సిన ఏర్పాట్లన్నింటిని సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతిరోజు సుమారుగా 1లక్ష మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని, మూల నక్షత్రం రోజున 1.5 లక్షల మంది వస్తారని అంచనాతో ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. క్యూలైన్లు, లడ్డూ ప్రసాదం, అన్నప్రసాదం, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఇంజనీర్లుపాల్గొన్నారు.



కృష్ణానదికి పూజలు నిర్వహిస్తున్న ఇఒ

## తమిళనాడు భక్తుల కారులో చోరీ

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానికి తిరుమలకు వచ్చిన తమిళనాడు భక్తులు పార్కుచేసిన కారులో చోరీజరిగింది. భక్తులు కారును నారాయణగిరి కారుపార్కింగ్లో నిలిపివేసి బుధవారం రాత్రి ఎస్ఇడి దర్శనానికి వెళ్ళారు. భక్తులు తిరిగి వచ్చేలోపు కారు అద్దాలు పగలగొట్టిన దుండగులు అందులోని 40గ్రాముల బంగారాన్ని చోరీ చేసుకెళ్ళారు. భక్తులు వచ్చేలోపు ఈ దొంగతనం జరగడంతో క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మళ్ళీ తిరుమలలో దొంగలు హాల్చల్చేసి అందినకాడికి దొంగతనం చేసుకెళుతున్నారు.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాలకు ముందే అలిపిరిలో అదనంగా మరో 12 స్కానర్లు

### - వివిధ భాషల్లో సైన్, సూచిక బోర్డులు



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందే అలిపిరి తనిఖీ కేంద్రంలో అదనంగా మరో 12 స్కానర్లు ఏర్పాటు చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు అన్ని భాషల్లో అర్థమయ్యేలా ఏ దారి ఎటు వెళుతుంది, ఆలయానికి ఎలా చేరుకోవాలి, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను సూచించే సైన్ బోర్డులు, సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భద్రత, అలిపిరిలో వాహనాలు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం సాయంత్రం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి(వర్చువల్గా), సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు ఎస్టీవిరామ్కుమార్, సదాలక్ష్మితో కలసి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ తిరుమలలో సెప్టెంబర్ 24నుండి అక్టోబర్ 2వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, విచ్చేసే భక్తులకు భద్రత, సౌకర్యాల కల్పన పటిష్టంగా ఉండాలన్నారు. టిటిడి విజిలెన్స్,పోలీసుశాఖలు సమన్వయంగా పనిచేయాలన్నారు. గత బ్రహ్మోత్సవాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి బ్రహ్మోత్సవాల్లో టిటిడి విజిలెన్స్ ,పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనసేవలు వీక్షణ, గ్యాలరీల్లో సౌకర్యాలు, భద్రత, ట్రాఫిక్కు అసౌకర్యం లేకుండా పార్కింగ్ స్థలాలు ఎంపికచేయాలన్నారు. అన్నీ ముందస్తుగా పరిశీలించాలని అధికారులకు నిర్దేశం చేశారు.

## 20వతేదీ నుండి పుష్కరిణి హారతి పునరుద్ధరణ

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో దేవదేవుని ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి బ్రహ్మోత్సవాలకు ముందు జోరుగా సాగుతున్నాయి. పుష్కరిణిని నెలరోజులు మూసివేసి మరమ్మతులు, శుద్ధి పనులు చేపడుతున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ఏడుకొండల స్వామి బ్రహ్మోత్సవాలకు ముందు నెలరోజులు పాటు పుష్కరిణి మూసివేసి నీటిని పూర్తిగా తొలగిస్తారు. పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపడతారు. ఈ ఏడాది సెప్టెంబర్ 23నుండి వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. అంతకంటే ముందే పుష్కరిణి మరమ్మతులు, శుద్ధి చేసే పనులు చేపట్టేలా టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి ఇంజనీరింగ్, వాటర్వర్క్స్ విభాగం అధికారులకు ఆదేశాలిచ్చారు. గతనెల 19వతేదీ నుండి ఈనెల 20వతేదీ వరకునెలరోజుల పాటుపూర్తిగా స్వామివారి పుష్కరిణి మూసివేశారు.

నెలరోజులు పుష్కరిణి హారతి ఉండదు. భక్తులను కూడా అనుమతించరు. భక్తులకు స్నానాలకోసం వరాహస్వామి ఆలయం సమీపంలోనే స్నానఘట్టాలు,

నీటికొళాయిలు ఏర్పాటు చేయడంతో సాఫీగా భక్తులు స్నానాలా చరిస్తున్నారు. 20వతేదీ నుండి పుష్కరిణి హారతి పునరుద్దరణ జరగనుంది.

## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### - శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉంటుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్రెడ్డి తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం జస్టిస్ సుదర్శన్రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విఐపి బ్రేక్లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు స్వామివారి తీర్థప్రసాదాలు బహుకరించారు. ఆలయంలోపల భక్తిభావం ఉండేలా టిటిడి చక్కటి ఏర్పాట్లు చేయడం సంతోషం వ్యక్తం చేశారు.



## గోవిందుని సన్నిధిలో రేపు గోకులాష్టమి ఆస్థానం

### - ఎల్లుండి ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాత వార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మదినాన్ని గోపికలు,ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వర స్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగా జరగనుంది. 16వతేదీ శనివారం (రేపు)శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భమ్డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయమర్థనుడికివిశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి,శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేస్తారు. - ఎల్లుండి ఉట్లోత్సవం: గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటుచేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో 17వతేదీ ఆదివారం మధ్యాహ్నం నుండి ఆలయ మాఢవీధుల్లో ఏర్పాటుచేసిన ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

## 'పరమ్‌సుందరి' చిత్రం విజయవంతం కావాలని వేడుకున్నాం

### - శ్రీవారి ఆశీస్సులందుకున్న జాన్వీకపూర్

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** బాలీవుడ్నటులు జాన్వీకపూర్,సిద్ధార్థ్ నటించిన ""పరమ్సుందరి"చిత్రం విజయవంతం కావాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు జాన్వీ తెలిపారు. ఈనెల 29న ఆ చిత్రం విడుదలకానుందన్నారు. వీరివురూ గురువారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి వెళ్ళారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. జాన్వీకపూర్ అందమైన తెలుగుయువతిలా సాంప్రదాయదుస్తులు ధరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన జాన్వీకపూర్, సిద్ధార్థ్ను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు.



# మాజీ సీఎం జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి ఆనం




**నెల్లూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మొన్న పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల ఫలితాలు చూస్తే, ప్రజలు జగన్ ను ఎలా అడ్డుకట్ట వేశారో అర్థం అవుతుంది. ప్రతిపక్షం హోదా లేని నాయకుడు జగన్. భారత రాజ్యాంగం యొక్క విలువ, విశ్వసనీయత గడిచిన ఎన్నికల్లో ఏంటో కూటమి ప్రభుత్వంకు వచ్చిన రిజల్ట్ చూస్తే తెలుస్తుంది. జగన్ ఇష్టారాజ్యంగా మాట్లాడటం చూస్తే ఆయన మానసిక స్థితి పై బాధ వేస్తుంది. పట్టుమని 11 సీట్లు ఇచ్చిన జగన్ అండ్ కో టీం లో మార్పు లేదు. వాక్ స్వాతంత్రం ఉంది అని ఎలా బడితే అలా మాట్లాడితే సహించేది లేదు. ఎన్నికల కమీషన్ దగ్గర నుండి చిన్న స్థాయి పోలింగ్ అధికారిణి కూడా నిన్న దుమ్మెత్తి పోసిన జగన్. .నేడు రిజల్ట్ చూస్తే ఆ బాధ ఇంకా ఎక్కువ ఉంది. జగన్ ముఖ్యమంత్రిపై వాడిన పదజాలం సభ్య సమాజం సహించదు. రాజకీయాలతో పదవి, వయసు గెలుపు ఓటమితో పోల్చడం అనేది రాజ్యాంగంలోనే లేదు. ప్రజలు సుపరిపాలన కోరిన అన్ని రోజులు పరిపాలన దక్షిత కలిగిన నాయకులు సేవ చేస్తూనే ఉంటారు. ఒంటిమిట్ట, పులి వెందుల జరిగిన ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమి మార్చవు. కానీ ప్రజాస్వామ్యం విలువలు కాపాడుకునే ఎన్నికలు గతంలో మీరు ఓటర్లను పోలింగ్ స్టేషన్లకు కూడా రానీయకుండా ఎన్నికలు జరిపిన తిరు సిగ్గుచేటు. గెలుపు ఓటములు ప్రజాస్వామ్యంలో సర్వసాధారణం. చిన్న పెద్ద కూడా తెలియకుండా నీ తండ్రి సామానులు, అలాంటి వ్యక్తిని పట్టుకొని నోటికొచ్చినట్లు, కృష్ణ, రామ అనే పేరు కూడా పలకడం నీకు ఇష్టం లేదు. ఆ పేర్లు పలకడం కూడా ఇష్టపడని కుటుంబం మీది. పులి వెందులలో ఒక మహిళ, నీకు నీ పార్టీకి డిపాసిట్లు కూడా గల్లంతు అయ్యేలా చేసింది. ఏమి ఎన్నికలు నీ కనసున్నల్లో జరగాలని కోరుకుంటున్నావా. గతంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపేఈ ఎన్నికలు ఎలా జరిగాయో గుర్తు తెచ్చుకో. నామినేషనల్ కూడా వేయకుండా చేసి అభ్యర్థులను కిడ్నాప్ చేసిన ఘనత మీది.11 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అంటే ప్రజాస్వామ్యంకు మా ప్రభుత్వం ఎంత విలువ ఇస్తుందో తెలుసుకోండి. మాట మర్యాదలో తేడా వస్తే.. జగన్ అయినా ఒకటే, అవినాష్ రెడ్డి అయినా ఒకటే. జాగ్రత్త. సుపరిపాలనలో గడపగడపకు వెళ్లే 1.20 లక్షల మంది ఇంటికి వెళ్లి గడప తట్టి అడిగాము. మా పాలన గురించి పార్టీలకు అతీతంగా మతాలకు అతీతంగా చివరికి నీకు ఓటు వేసిన వాళ్ళు కూడా మాకే మద్దతు తెలుపుతున్నారు. ప్రతి పక్షం హోదా కూడా లేని నువ్వా చంద్రబాబు గురించి మాట్లాడేది. ముఖ్యమంత్రి కంటే ఎక్కువ సెక్యూరిటీ నీకు ఇస్తున్నాము. నీకు సెక్యూరిటీ ఇచ్చే పోలీసులు పైనే ఏదో ఏదో మాట్లాడుతున్నావు. నిన్న జరిగిన ఎన్నికల్లో ఎన్ని దుర్మార్గాలు చూశారో పులివెందుల ప్రజలు.. జగన్ అరాచకాలు చూసి టీడీపీ అభ్యర్థి ని గెలిపించారు. నువ్వు ఎలానో అసెంబ్లీకి రావు, వాళ్ళని పంపవు ఎందుకు ఆ మాత్రండానికి పదవులు, రాజీనామా చేయించు మేము గెలుస్తాం. అభివృద్ధి చేస్తాం. సూపర్ సిక్స్ పథకాలు గడపగడపకి అందిస్తున్నాము. షర్మిలను అడ్డుపెట్టుకుని రాజకీయంగా ఎదిగి ఆమెను పక్కకు నెట్టిన ఘనుడివి నువ్వు. తల్లిని, చెల్లిని మర్యాద ఇవ్వడం చేత కానీ వాడివి నువ్వు. ఒంటిమిట్టపోతే ఒంటరిగా మిగిలిపోతావన్నారు.

# స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లకు ఇపిఎంఎసి: సిఎం చంద్రబాబు



- విద్యుత్ కొనుగోళ్ల వ్యయం తగ్గించేలా కొత్త విధానం
- ఎనర్జీ పోర్ట్ ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టంపై సమీక్ష
- పిఎం సూర్యఘర్ అమలులో నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ చేసినప్పుడే వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ఎనర్జీ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలుపై సీఎం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ఈపీఎంఎస్ విధానం సమర్థంగా పనిచేస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. తద్వారా విద్యుత్ కొనుగోళ్లలో డిస్కంలు గణనీయంగా ఆదా చేయగలుగుతాయని తెలిపారు. ఇంట్రా డే, బ్లాక్ వైజ్ కొనుగోళ్ల ద్వారా డిస్కంలకు నిధులు ఆదా అవుతాయని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఎం ఏఐ ఆధారిత డిమాండ్ ఫోర్‌క్యాస్టింగ్, కెపాసిటీ ప్లానింగ్ టూల్స్‌ను ఉపయోగించి ఖచ్చితమైన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలోని వేర్వేరు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ ప్రణాళికలు రూపొందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గత ఏడాది విద్యుత్ కొనుగోళ్లు, వచ్చే ఏడాది అవసరాల అంచనాలను విశ్లేషించి, మార్కెట్ కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు.
ఈపీఎంఎస్ ద్వారా డిస్కంలు చేసే కొనుగోలు వ్యయంలో భారీగా ఆదా చేసే అవకాశం ఉన్నట్టు అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ లాంటి అధునాతన సాంకేతికత పరిజ్ఞానం ద్వారా డిమాండ్ ఫోర్‌కాస్టింగ్, యూనిట్ కమ్మిట్‌మెంట్, ధరల ఫోర్‌కాస్టింగ్, మార్కెట్ విశ్లేషణ, బిడ్ నిర్వహణ వంటి కీలక అంశాలలో ఈపీఎంఎస్ పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్‌లో గ్రీన్ ఎనర్జీ అత్యంత కీలకంగా మారుతుందని... సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మిగులు విద్యుత్ నిల్వ సమస్యను పరిష్కరించడానికి బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులు కీలకమని, మార్కెట్ కొనుగోళ్లతో పోలిస్తే బ్యాటరీ స్టోరేజ్ కు ఎంత వ్యయం అవుతుందో పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా రూ.705 కోట్ల మిగులు సాధించినట్టు అధికారులు వివరించారు. విశాఖలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ద్వారా పరిశోధన, నైపుణ్యం, పరిశ్రమఅకాడెమియా అనుసంధానం ద్వారా వినూత్నమైన మార్గాలను అన్వేషించాలని సూచించారు. డ్రోన్ ఆధారిత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మానిటరింగ్, ఆఫ్‌షోర్ విండ్ ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

## మద్యం స్కాం, అవినీతిపై ప్రశ్నిస్తే జగన్ మౌనంగా ఉన్నారు

### - మాణికం ఠాగూర్

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి,అక్రమాలకు పాల్పడిన మాజీ సీఎం జగన్ కాంగ్రెస్‌పై విమర్శలు చేయుడం వింతగా ఉందని వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జగన్‌పై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్ విమర్శలు చేశారు. జగన్ చంద్రబాబు తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రాహుల్‌గాంధీతో టచ్‌లో ఉన్నారని జగన్ విమర్శించడం హాస్యాస్పదమన్నారు. కేంద్రప్రభుత్వం ఆదేశాలతో ఎన్నికల సంఘం ఓట్లు తొలిగించడంపై విజయవాడలో కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా మాణికం ఠాగూర్ మీడియాతో మాట్లాడుతూ 'మోదీ,అమిత్ షా ఓట్ల చోరీ ఆపరేషన్ చేపట్టారు. ఈసీలు,రాజీవ్‌కుమార్,జ్ఞానేశ్వర్‌ను మోదీ,అమిత్ షా ఎంచుకున్నారు. వైఎస్ జగన్ ఈ విషయాలను మర్చిపోయారు. జగన్‌ను చివరిసారిగా అమిత్‌షా ఎప్పుడు ప్రశ్నించారు?మద్యం స్కాం,అవినీతిపై ప్రశ్నిస్తే జగన్ మౌనంగా ఉన్నారు. అమిత్‌షాతో మాత్రమే జగన్ హాట్‌లైన్ అలవాటు చేసుకున్నారు. రాహుల్ గాంధీ పేద ప్రజలతో హాట్‌లైన్ కలిగి ఉన్నారు. ఏపీ జుమ్లాల గురించి ప్రస్తావించే ధైర్యం షర్మిలకు మాత్రమే ఉంది. జుమ్లాలకు భయపడి జగన్ దూరంగా ఉంటారు. సొంత ప్రయెజనాల కోసం మమ్మల్ని నిందిస్తున్నారు'ఠాగూర్ అన్నారు.

## సచివాలయంలో మెప్మాజూట్ బ్యాగ్స్‌స్టాల్స్‌ప్రారంభం

### పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్

**సచివాలయం,ఆగష్టు 14,ప్రభాతవార్త :** రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాగ్స్ సా ధనంలో జూట్ బ్యాగ్స్ వినియోగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జూట్ బ్యాగ్స్ స్టాల్స్ ను ..రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా ఏపి సెక్రటేరియట్ తీర్చి దిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఈ జూట్ బ్యాగ్స్ ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది జూన్ 5కల్లా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలనే రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు నాంది పలుకుతూ తొలుత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా రాష్ట్ర సచివాలయాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యాచరణ అమల్లో భాగంగా తొలుత రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వసు ్తవులైన ప్లాస్టిక్ బాటిళ్ళు,ప్లాస్టిక్ కప్పులు,ే ్లట్లు,స్టిక్కర్లు,సాచెట్లు మరియు పా ్లస్టిక్ క్యారీ బ్యాగులు అమ్మకం, పంపిణీ,వాడకంపై తక్షణ నిషేధాన్ని అమలు చేయడం జరుగు తుందన్నారు. వీటి స్థానంలో పునర్వి నియోగ,బయోడిగ్రేడబుల్ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సచివాలయంలో అన్ని బ్లాకుల్లో తాగునీరు అందుబాటులోఉండే విధంగా ఆర్ఓ ప్లాంట ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని,సచివాలయ ఉద్యోగులకు పునర్వినియోగించదగిన స్టెయిన్‌లెస్ స్టీల్ వాటర్ బాటిళ్ళను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాని ్న విజయవంతం చేసేందుకు సచివాలయ ఉద్యోగులు,సందర్శకులు

## సబ్బవరంలో గృహిణి ని హత్యచేసి కాల్చేసిన దుండగులు

**అనకాపల్లి, ఆగస్ట్ 14, ప్రభాత వార్త :** అనకాపల్లి జిల్లా సబ్బవరంలో దారుణం చోటు చేసుకుంది. సబ్బవరం మండలం బంజరి వద్ద గుర్తు తెలియని గర్భవతిని హత్య చేసి కాల్చిపడేసిన సంఘటన స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఎవరీ ఘాతుకానికి పాల్పడ్డారనే విషయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని అనకాపల్లి జిల్లా!!!ఎస్పీ తుహిన్ సిన్హా!!!పరిశీలించారు. సంఘటన స్థలంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం తనిఖీలు చేశారు. హతురాలి వయసు 32!!35 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు!!!చెబుతున్నారు. కాళ్లు చేతులు కట్టేసి!! పీక నులిమి చంపేసిన ఆనవాళ్లు!!!కనిపిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. సంఘటన స్థలాన్ని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు!!!పరిశీలించి పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంత దారుణానికి పాల్పడిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షి ంచాలని అన్నారు. కాగా సంచలనం రేకెత్తించిన ఈ హత్య కేసును చే దించేందుకు పోలీసు బృందాలు తీవ్రంగా అన్వేష చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

## లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ అనకాపల్లి ఎస్ఐ నమోదు కాని కేసుకు లంచం

**డిమాండ్ అనకాపల్లి, ఆగస్టు 14, ప్రభాత వార్త :** సహజంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి లంచం డిమాండ్ చేస్తుంటారు. కానీ అసలు కేసు నమోదు లేకుండా లంచం డిమాండ్ చేయడం అనకాపల్లి పోలీసుల ప్రత్యేకతగా చెప్పవచ్చు. గత కొంత కాలంగా అనకాపల్లి పట్టణ పోలీసులపై అనేక ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ ఎస్ఐ దాసరి ఈశ్వరరావు 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు దొరికిపోవడం విశేషం. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెందుర్తికి చెందిన బంగారం వ్యాపారి ఎస్ అప్పారావుకు అనకాపల్లిలో ఒక దుకాణం ఉంది. దానిని ఆయన గత మే నెలలో శస్తి మండల్ అనే వ్యక్తికి రూ. 2లక్షలు అడ్వాన్సు తీసుకుని అద్దెకు ఇచ్చారు. అయితే శస్తి ఒక దొంగ అనే విషయం తెలియదు. ఈ దుకాణం పక్కనే ఒక బంగారం షాపు ఉంది. ముందస్తు ప్రణాళిక తోనే ఈ షాపును అద్దెకు తీసుకున్నారనే విషయం ఇపుడు బయట పడింది. గత నెల 16వ తేదీన షాపు అద్దెకు తీసుకున్న మండల్ తన దుఖానం పక్కన ఉన్న బంగారం దుకాణానికి కన్నం వేసేందుకు ప్రయత్నించాడు. గత కొద్దిరోజులుగా తన షాపు నుంచి రంధ్రం తవ్వి దొంగతనం కు స్కెచ్ వేసాడు. అయితే అది బయట పడడంతో మండల్ పరారైపోయాడు. అయితే తన షాపులో దొంగతనం యత్నానికి ఎవరో యత్నించారని సదరు బంగారు షాపు వర్తకుడు పోలీసులకు నోటి మాటగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదు తీసుకున్న పోలీసులు స్వతంత్ర్య దర్యాప్తు మొదలుపెట్టారు. ఒక దొంగకు దుకాణం అద్దెకు ఇవ్వడమేంటంటూ అప్పారావు ను స్టేషన్ కు పిలిపించుకుని విచారణ చేపట్టారు. ఆయన షాప్ కి పోలీసులు తాళం వేసేశారు. మండల్ ఇచ్చిన అడ్వాన్స్ రూ.2లక్షలు ఇవ్వాలంటూ బేరం మొదలు పెట్టేసారు. ఇందులో నేను చేసిన తప్పిదం ఏమిటని అప్పారావు ప్రాధేయపడిన ఫలితం లేకపోయింది. గంటల కొద్దీ స్టేషన్ లో పోలీసులు కూర్చోబెట్టడంతో అప్పారావు విసుగు చెందాడు. దీంతో తనకు తెలిసిన ఒక న్యాయవాది ద్వారా ఈ నెల 2న ఎస్ఐ ఇంటికి వెళ్లి మరీ అప్పారావు అభ్యర్థించాడు. తనకు లక్ష లంచం ఇస్తే దుకాణం తెరిచేందుకు అనుమతి, తాళాలు ఇవ్వడంతో పాటు ఈ చోరీ యత్నం కేసులో అప్పారావు ప్రమేయం లేదంటూ చేస్తానని ఎస్ఐ ఈశ్వరరావు స్పష్టం చేసినట్లు తెలిసింది. లాయర్ మధ్యవర్తిత్వం వలన ఆ మొత్తాన్ని రూ.50వేలకు ఎస్ఐ ఈశ్వరరావు కుదించారు.

## గిరి బలిజ గా దొమ్మర పేరు మార్పు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** బిసి జాబితాలోని దొమ్మర్ల పేరును దొమ్మర (గిరి బలిజ)గా మార్పు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బిసి సంక్షేమ శాఖ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సవరిస్తూ ఆ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ తాజాగా గురువారం ఉత్తర్వులు ఇచ్చారు. 1970లో ఇచ్చిన ఉత్తర్వుల్లో బిసి జాబితాలోని కేటగిరి'ఏ'లో ఉన్న'దొమ్మర్ల పేరును దొమ్మర (గిరి బలిజ)గా సవరణ చేశారు. దొమ్మర అనే పదాన్ని దుర్భాషలాడేందుకు ఉపయోగిస్తున్న కారణంగా ఆ వర్గానికి చెందిన వ్యక్తుల మనోభావాలు దెబ్బతింటున్నట్లు, ఆత్మగౌరవాన్ని దిగజార్చే విధంగా ఉన్నట్లు ఆ వర్గానికి చెందిన కొందరు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో, ఈ అంశాన్ని పరిశీలించి పేరులో మార్పు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## వరదముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి నాదెండ్ల

**తెనాలి ఆగస్ట్ 14 (ప్రభాతవార్త):** భారీ వర్షాల కారణంగా, ముంపునకు గురైన ప్రాంతాల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం పర్యటించారు. నీట మునిగిపోయిన పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడిన అనంతరం అక్కడే అధికారులకి దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గం లోని కొల్లిపర మండలంలోని కరకట్ట సమీప లంక గ్రామాలకు చేరుకొని అక్కడ వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం అత్తోట,ఐతానగర్ సమీప గోలిడొంక ప్రాంతాల్లో నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులతో మాట్లాడుతూ,కృష్ణానది పరివాహక ప్రాంతాలు,లంకగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,నదిలో చేపలు పట్టడం,ఈతకు వెళ్ళటం, నదిలో ప్రయాణం వంటివి చేయవద్దన్నారు.అత్యవసర సహాయం కోసం 1070,112,18004250101 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.సబ్ కలెక్టర్ సంజనా సిన్హా,కొల్లిపర తహసీల్దార్ సిద్ధార్థను వరద సహాయక చర్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయకచర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ప్రయాణికుల, రక్షణ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

### రైల్వే జీఎం ఎస్‌కె శ్రీవాత్సవ



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14,ప్రభాతవార** రైలు ప్రయాణికుల భద్రతా, రక్షణ,మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ తెలిపారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రైల్వే సిబ్బందికి తన సందేశాన్ని పంపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంతృప్తికరమైన పనితీరుతో దక్షిణ మధ్య రైల్వే అభివృద్ధి పయనంలో నడుస్తోందని చెబుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి నాలుగు మాసాల్లో ఏప్రిల్-జూలై మధ్య రూ.6,960కోట్ల స్థూల ఆదాయాన్ని తమ జోన్ అర్జించిందన్నారు. 49మిలియన్ టన్నుల సరుకు రవాణాను నమోదు చేయడం ద్వారా రూ.4601కోట్ల ఆదాయం అర్జించడంతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దూర ప్రాంతాలకు 96మిలియన్ల ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1.990కోట్ల ఆదాయాన్ని అర్జించామన్నారు. ఇప్పటివరకు 283కి.మీల మేర రైలు మార్గాలను పునర్నిర్మించామని, 364కి.మీల సెక్షనల్ వేగాన్ని 130కి.మీలు పెంచామన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారు

### - సుపరిపాలనకు సంఘీభావంగా రైతుల ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలుపుతూ కోవూరు నియోజకవర్గ రైతులు చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ, వరికి గిట్టుబాటు ధర తదితర ప్రభుత్వ రైతు సంక్షేమ విధానాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వందలాదిగా రైతులు తరలివచ్చి కొడవలూరు నుంచి రాజుపాలెం వరకు భారీ ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టారు. రైతులు చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గతంలో అస్తవ్యస్తమైన సాగునీటి కాలువల వల్ల ఆయకట్టు చివరి భూములకు నీటిపారుదల కష్టతరంగా మారిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక సాగునీటి కాలువలు బాగా లేవని రైతుల నుంచి ఫిర్యాదు రాగానే ప్రభుత్వ నిధులు అందుబాటులో లేకుంటే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సాగు కాలువల్లో పూడిక తీసి రైతులను ఆదుకున్నామన్నారు. గతంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు దక్కడమే గగనమైన పరిస్థితుల నుంచి రైతులు పండించిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనడమే కాకుండా 24 గంటల్లో రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమమే లక్ష ్యంగా ఎన్నికల ముందు చేసిన అన్నదాత సుఖీభవ హామీ అమలుతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు నాయుడు ముందుచూపు కారణంగా రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలన్ని జలకళతో కళ కళ లాడుతున్నాయన్నారు. పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను తెలియజేస్తూ వ్యవసాయంగాన్ని చంద్రబాబునాయుడు లాభసాటిగా మార్చారన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన సాగునీటి సంఘాలను పునరుద్ధరించే పునరుద్ధరించడంతో పాటు రైతులకు సబ్సిడీ ధరపై ప్రేయర్లు, స్పింక్లర్లు డ్రోన్లు అందిస్తూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ లోని దాదాపు అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకుంటున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య నిర్మూలించడమే లక్ష ్యంగా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్



కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారని కోవూరులో ఈరోజు జరిగిన జాబ్ మేళా గురించి ప్రస్తావించారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా బడ్జెట్లో 42 వేల 340 కోట్ల రూపాయలు కేటాయించి తాను రైతు పక్షపాతినని చంద్రబాబు చాటుకున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి,

# దమ్ముంటే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్!

### - పార్టీ అనుమతులతో ఇద్దరం బరిలోకి దిగుదాం..
### - అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఫైర్



**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌పై అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్టీని భ్రష్టు పట్టించావని, పార్టీ కార్యకర్తలను ఫోన్లు చేసి బెదిరించాడని, నాపై అసత్య ప్రచారం చేస్తావా అంటూ టిడిపి నేత, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, తెలుగుదేశం పార్టీకి చెందిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. గురువారం అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరిపై వివిధ ఆరోపణలు చేశారు. సొసైటీ ఆస్తులను కాజేశారని, తాళిబొట్లు తెంచారని, అనంతపురం నగరంలో తనకు చెడ్డపేరు వచ్చే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాడని తదితర ఆరోపణలు తీవ్ర స్థాయిలో చేశాడు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి కూడా తనదైన శైలిలో స్పందించారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, ఇలాగే వ్యవహరిస్తే, అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తే నేను కూడా తగిన రీతిలో స్పందించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పార్టీని భ్రష్టు పట్టించాడని, అనంతపురం ఎమ్మెల్యే వ్యవహార శైలి వల్ల జిల్లాలో ఇతర నియోజకవర్గాల్లో చెడ్డపేరు వస్తోందని, ఆయన ఆరోపించారు. టిడిపి నాయకుడు రహంతుల్లా మరణానికి కారణం నేనంటావా..ఎందరో తాళి బొట్లు తెంచానంటావా..సొసైటీ స్థలాలను ఆక్రమించావంటావా, ఏం మాట్లాడుతున్నావంటూ ప్రభాకర్‌చౌదరి తీవ్రస్థాయిలో ఎమ్మెల్యేను ప్రశ్నించారు.

# ఇబ్రహీంపట్నం ఎపిహెచ్‌ఎంఇఎల్‌ను సందర్శించిన తెలంగాణ డిప్యూటీ సిఎం

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఆంధ్ర ప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్(ఏపీహెచ్‌ఎంఇఎల్ )ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ ఏపీహెచ్‌ఎంఇఎల్‌ను సింగరేణి సిఎండి బలరాం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులతో తదుపరి మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు ఏపీహెచ్‌ఎంఇఎల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సంస్థలో పనిచేసే అధికారులు, కార్మికులకు కావాల్సింది ఒక నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన, ఉన్న వ్యవస్థను సక్రమంగా వాడుకోవడం ఎలా అన్న తపన ఉంటే చాలని, మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు. ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీ ని నియమిస్తాం వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే అంత బాగా లాభాలు సాధిస్తాం, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు అని తెలిపారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలి, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలి, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని ఆదేశించారు. కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచనలతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుందని తెలిపారు.

# రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి 779.74 కోట్లు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధిపై దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక దృష్టి సారించారు. వాటిని అభివృద్ధి చేయ డమే కాకుండా తద్వారా ఒకవైపు భక్తుల సంఖ్యను పెంచడంతో పాటు టూరి జంను అభివృద్ధి చేయడం ద్వారా కూడా ఆదాయాన్ని పెంచేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పలు దేవాలయాల అభివృద్ధికి మొత్తం రూ.779.54 కోట్లను వ్యయం చేయనున్నారు. వీటిలో సుమారు రూ.200 కోట్లను 9 ప్రముఖ ఆలయాలపై వెచ్చించనుండగా మరో రూ.579.74 కోట్లను రాష్ట్రంలోని 502 చిన్న దేవాయలకు వెచ్చించ నున్నారు. వీటి ద్వారా ఆలయాల అభివృద్ధికి నిధులివ్వ డమే కాక.. దేవాలయాల భూములను కాపాడేందుకు డిజిటలైజేషన్ మొదలు పెట్టారు. ఈ సంస్కరణలు దేవస్థానాల పరి పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభు త్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో.. రాష్ట్రంలోని తొమ్మిది ప్రముఖ దేవాలయాల కోసం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించింది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.సిజిఎఫ్, ఇతర నిధుల నుంచి మొత్తం రూ. 779.74 కోట్లతో ఈ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణలో 48 ఆలయాల్లో ఎస్డీఎఫ్ పనులకు రూ.64 కోట్లకు పైగా నిధులు కేటాయించ నున్నారు. ఆర్ అండ్ బీ వర్క్ కింద 24 దేవాలయాల్లో రూ.7.86 కోట్లు ఇవ్వనున్నారు. వీటితో పాటు..తెలంగాణలో చిన్న చిన్న ఆలయాలకు రూ.502 కోట్లను సీజీఎఫ్ నిధుల కింద కేటాయించనున్నారు. ఈ మాస్టర్ ప్లాన్‌లో చేర్చిన తొమ్మిది ముఖ్య దేవాలయాలు ఇలా ఉన్నాయి. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, బాసర జ్ఞానసరస్వతి దేవస్థానం, కొండగట్టు ఆంజ నేయస్వామి ఆలయం, కొడంగల్ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానం, ఆలంపూర్‌లోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయం, కీసరగుట్ట రామ లింగేశ్వరస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం, చెర్వుగట్టు పార్వతిజడల రామలింగేశ్వరస్వామి ఆలయం.ఈ దేవాలయాల అభివృద్ధి కోసం ఇప్పటికే వేములవాడకు రూ. 111.25 కోట్లు, బాసరకు రూ. 50 కోట్లు, భద్రాచలానికి రూ. 34 కోట్లు, కొడంగల్‌కు రూ. 30 కోట్లు వంటి నిధులు కేటాయించారు. ఇది ఆలయాల్లో మౌలిక వసతులను మెరుగు పరచడమే కాకుండా, పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తుంది. దేవాదాయ భూముల పరిరక్షణ.. దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు, దేవాదాయ భూముల పరిరక్షణకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.హైదరాబాద్ లోని బొగ్గులకుంట ఎండోమెంట్ కార్యాలయంలో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా మంత్రి సురేఖ, కడ్తాల్ గ్రామంలో ఎండోమెంట్ ల్యాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభి

# భూముల మార్కెట్ విలువ పెంపునకు సర్కార్ కసరత్తు

## ముందుగా ఒఆర్ఆర్ లోపలి ప్రాంతంలోనే!

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో భూముల మార్కెట్ విలు వను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో భూముల విలువలను పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్కెట్ విలువలకు, బహిరంగ మార్కెట్‌లో ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించి ఆదాయం పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. త్వరలో మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుంటారు. తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మేరకు రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలపై సమీక్ష నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (ఔటర్ రింగ్ రోడ్డు లోపల) పరిధిలో భూముల విలువలను పెంచాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

ప్రభుత్వ మార్కెట్ విలువలకు, బహిరంగ మార్కెట్‌లో ఉన్న వాస్తవ విలువలకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటమే పెంపుకు కారణంగా తెలుస్తోంది. కోర్ అర్బన్ పరిధిలోని వ్యవ సాయ భూముల ప్రభుత్వ విలువ ఎకరాకు రూ. 20 లక్షలు ఉండగా.. బహిరంగ మార్కెట్‌లో అదే భూమి రూ. 10 నుంచి 20 కోట్ల వరకు అమ్ముడవుతోంది. అదేవిధంగా గజం భూమి ప్రభుత్వ విలువ రూ. 2 వేల2,500 ఉండగా, బయట మార్కెట్‌లో రూ. 3050 వేల వరకు పలుకుతోంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. భూముల విలువలను రెండు నుంచి మూడు రెట్లు పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే, ఈ పెంపుపై రాబోయే మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముందుగా కోర్ అర్బన్ రీజియన్‌లో అమలు చేసి ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దీనిని విస్తరించే అవకాశం ఉంది. ఈ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్ల నుంచి నివేదికలు వచ్చిన తర్వాతే దీనిపై ఒక స్పష్టత వస్తుంది.ఇక రాష్ట్రవ్యాప్తంగా అన్ని భూములకు ఖిభూధార్ఖి నంబర్లను కేటాయించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

వారసత్వ, ఇతర మ్యుటేషన్ల దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లు చేసే భూ సర్వేలను రెగ్యులర్ సర్వేయర్లు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. కోర్ అర్బన్ పరిధిలో కొత్తగా నిర్మించనున్న 10 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ఈ కార్యాలయాల్లో పార్కింగ్, క్యాంటీన్ వంటి మౌలిక వసతులు ఉండేలా చూడాలని ఆదేశించారు.

## రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం.. అమర వీరుల త్యాగఫలమే స్వా తంత్ర్య దినోత్సవమన్నారు. బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం సాధించి.. సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని.. భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు ఆగస్టు 15 అన్నారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యం విరాజిల్లుతూ.. రాజ్యాంగాన్ని రక్షి ంచుకుంటూ ప్రజల గొంతుకు న్యాయం చేస్తూ భవిష్యత్తులో ప్రజల ఆకాంక్షల కొరకు ప్రభుత్వాలు పనిచేస్తూ .. సాధించుకున్న స్వాతంత్ర్యంలో అందరం కలిసి ప్రజాస్వామికంగా రక్షి ం చుకుందామని, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

## పీపుల్ ఇన్ ఎఐ జాబితాలో మంత్రి శ్రీధర్‌బాబు ఎంపిక హర్షణీయం

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పీపుల్ ఇన్ ఎఐ జాబితాలో పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు చోటు లభించడం హర్షణీయమని టిపిసిసి చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అభినందనలు తెలిపారు. ఏ.ఐ విభాగం దేశంలో అత్యంత ప్రభావిత వంద మంది వ్యక్తులతో రూపొందించిన జాబితాలో మంత్రి శ్రీధర్‌బాబు పేరు కూడా ఉందని ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అన్ని రంగాలలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ప్రజాపాలన సాగిస్తుందని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఎఐ రంగం దూసుకుపోతున్న క్రమంలో తెలంగాణలో ఎఐ ఆధారిత కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ అనేక చర్యలు చేపడుతున్న మంత్రి శ్రీధర్‌బాబుకు పీపుల్ ఇన్ ఎఐ 2025 జాబితాలో చోటు లభించిందని మహేష్‌కుమార్ హర్షం వ్యక్తం చెప్పారు.

## బిసి రిజర్వేషన్లపై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసి రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బిసి రిజర్వేషన్లపై బిజెపి వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలి సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ పార్టీలు, బిసి సంఘాలు, మేధావులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశం తర్వాతనే బిసి రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం ముందుకు వెళ్లాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయని, తీరా ఢిల్లీలో పార్లమెంటులో చట్టం చేసే విషయంలో బిజెపి పార్టీ ద్వంద విధానం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారంటూ తప్పుడు ప్రచారం సృష్టించి బిసిల్లో గందరగోళం చేస్తున్న విధానాన్ని ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి తక్షణం అఖిలపక్ష రాజకీయ పార్టీలు, బిసి సంఘాలు, మేధావులు, పౌర సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని జాజుల డిమాండ్ చేశారు. బిసిలకు రిజర్వేషన్లు పెంచే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ.. ఉల్టా చోర్ కొత్వాల్ అన్న చందంగా ఉందని.. బిసి రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బిజెపి నేతలు డిమాండ్ చేయడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు.



గురువారం భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

## కాంగ్రెస్ నాయకులకు ప్రజాస్వామ్యంపై గౌరవం ఉందా?

### పారదర్శకత కోసం మోడీ ప్రభుత్వం పనిచేస్తోంది: ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గౌరవించరు, భారత రాజ్యాంగాన్ని గౌరవించరు, న్యాయ వ్యవస్థలను గౌరవించరని మెదక్ ఎంపి రఘునందర్‌రావు అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ కమిషన్‌ను సైతం గౌరవించడం లేదన్నారు. మరో అగ్రనేత ప్రియాంక గాంధీ జడ్జీల గురించి, న్యాయ వ్యవస్థలపై అగౌరవపర్చేలా మాట్లాడుతున్నారని అన్నారు. రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ నాయకులకు ప్రజాస్వామ్యం మీద విలువ లేదు, ప్రజాస్వామ్య వ్యవస్థలపై విలువ లేదు. అందుకే ప్రజలు వాళ్లకు విలువ నివ్వడం లేదనేది అర్థం చేసుకోవాలన్నారు. ఒక వ్యవస్థపై ఆరోపణ చేస్తున్నప్పుడు, ఒక వ్యవస్థని నిందిస్తున్నప్పుడు, లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ శాస్త్రీయంగా ఆ వ్యవస్థపై స్టడీ చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓపిక ఉంటే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలను బ్యాలెట్ పేపర్లతోనే పెట్టాలని, లేదంటే రాయబరేలిలో రాహుల్ రాజీనామ చేసి, బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలకు పోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించే రీతిలో, విశ్వాసం లేకుండా వ్యవహరించకూడదని అన్నారు. పారదర్శకత కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకే గెలిస్తే ఈవిఎంలు మంచివని, ఓడితే తప్పు అనే ఆరోపణలను మానుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దురదృష్టవశాత్తూ, ఈ దేశంలో లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఉన్నటువంటి వ్యక్తికి, కాంగ్రెస్ పార్టీకి దేశంలోని ఏ వ్యవస్థలపై కూడా నమ్మకం లేకపోవడం బాధాకరంగా ఉందని అన్నారు. ఎందుకంటే, రాజీవ్ గాంధీ 1989లో ఓటమి తర్వాత బ్యాలెట్ పేపర్లు మంచివి కావని, బ్యాలెట్ పేపర్లతోనే కాంగ్రెస్ పార్టీ దేశంలో ఓడిపోయిందని, అందుకే, బ్యాలెట్ పేపర్లను తీసేసి, ఈవిఎంలను తీసుకురావాలని నిర్ణయించారు. మొట్టమొదటి సారిగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో షాద్ నగర్ అనే నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, బ్యాలెట్ పేపర్లను రద్దు చేసి, ఈవిఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించారు.మూడు రోజుల క్రింద ఒక మీడియా సమావేశంలో ఈ దేశంలో దురదృష్టవశాత్తూ ఎంపి అయ్యానంటూ రాహుల్ గాంధీ మాట్లాడారు. ఆయన బాధ్యత ఏంటో కూడా రాహుల్ కు తెలియకపోవడం సిగ్గుచేటు. ఓటు చోరీ అంటూ మాట్లాడుతున్న రాహుల్ గాంధీ, తను పోటీ చేసి గెలిచిన రాయ్ బరేలిలో రాజీనామా చేసి, బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలకు రండి. మాకు అభ్యంతరం లేదు. కానీ, పోటీ చేయడానికి రాజీనామా చేసేందుకు మీకు ధైర్యం ఉందా..?బ్యాలెట్ పేపర్లకు, ఈవిఎంలకు మధ్య తేడా ఏంటని, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎప్పుడైనా శాస్త్రీయంగా ఒక స్టడీ చేశారా? అంటూ ప్రశ్నించారు.

## పోలీసులందరూ పట్టభద్రులు కావాల్సిందే



గురువారం హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంఒయు కార్యక్రమంలో ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న డిజిపి జితేందర్, ఓపెన్ వర్సిటీ విసి ఘంటా చక్రపాణి

### బిఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ, తెలంగాణ పోలీస్ ఎంఒయు కార్యక్రమంలో డిజిపి జితేందర్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణలో పోలీసుందరికీ కనీస విద్యా ర్హత గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించినట్లు డిజిపి జితేందర్ అన్నారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంఒయు కార్యక్రమంలో తొలి సారిగా బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ పోలీస్ ఒప్పందం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది, ఇంటర్ విద్యనభ్యసించి పోలీస్ శాఖలో ఉద్యో గులుగా చేరారని గుర్తు చేశారు. అయితే వీరం దరికీ గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో రాజీ కుదుర్చుకున్నట్లు తెలిపారు. డిపార్ట్ మెంట్ లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్లసహా 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని, వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యు యేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే మనం ఉత్తమ స్థానంలో ఉన్నా మని చెప్పారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పనిచేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం, మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి తమ యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పి స్తున్నామన్నారు. అంతే కాకుండా వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒకవైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను పోలీస్ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నట్లు విసి ఘంటా చక్రపాణి పేర్కొన్నారు.

## రేడియో కాలర్స్‌పై దృష్టి సారించని అటవీ శాఖ

### పులుల గుర్తింపులో కీలకపాత్ర పోషిస్తున్న రేడియో కాలర్స్

### ఖరీదు అధికం కావడంతో దాతల కోసం ఎదురుచూపులు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పెద్ద పులులు సంరక్షణలో కీలకపాత్ర పోషించే రేడియోకాలర్స్ వినియోగంలో రాష్ట్ర అటవీశాఖ అంతకగా దృష్టి సారించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పులులు, చిరుతలు ఎక్కడైనా చిక్కినా లేదా ఏదైనా ఘటనలో దొరికినా వెంటనే వాటికి రేడియో కాలర్స్ అమర్చి వాటిని కదలికలను గమనిస్తూ వాటి రక్షణ నిమిత్తం తగు చర్యలు తీసుకుంటారు. మహారాష్ట్రతోపాటు పలు ఇతర రాష్ట్రాల్లో వీటిని వినియోగం సమర్ధవంతంగా ఉండగా రాష్ట్ర అటవీశాఖ మాత్రం వీటి వినియోగంపై అంతగా దృష్టి పెట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి.ఇప్పటి వరకు ఈ రేడియో కాలర్స్‌ను పులులకు అమర్చిన దాఖలాలు లేవని సమాచారం.

ఇటీవల కాలంలో రెండు చిరుతలను పట్టుకోగా వాటికి ఈ రేడియో కాలర్స్‌ను అమర్చలేదని తెలిసింది రేడియో కాలర్ ఖరీదు రూ.1 లక్షల నుంచి 1.50 వరకు ఉండగా ఆ మొత్తాన్ని వెచ్చించలేకనో ఇతర కారణాలతో వీటిని కొనుగోలు చేసేందుకు అధికారులు ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. వీటి కొనుగోళ్లకు ఏవరైనా దాతలు ముందుకు వచ్చే అవకాశం కోసం అధికారులు ఎదురు చూస్తున్నట్లు సమాచారం. అమ్రాబాద్‌లో టైగర్ సంఖ్య 38కి చేరుకోగా, అక్కడ పులుల వృద్ధికి అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. అదే కవ్వాల్ టైగర్ రిజర్వు రిజర్వులో ఒక్క రెసిడెంట్ (టైగర్ స్థిర నివాసం ఏర్పరుచుకున్న పులి) కూడా లేక పోవడం గత పదేళ్ళలో ఈ ప్రాంతంల మూడు నాలుగు, పులులు వేటగాళ్ళ ఉచ్చులకు బలికావడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా గతంలో పట్టుపడిన పులులు రక్షణ చర్యలతో పాటు వాటి కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తదనుగుణంగా చర్యలు తీసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## స్వాతంత్ర్యయోధుల త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి

### సినీ రచయిత, ఎంపి విజయేంద్రప్రసాద్

### సాలార్‌జంగ్ మ్యూజియంలో ఫొటో ప్రదర్శన ఆరంభం



సాలార్‌జంగ్ మ్యూజియంలో ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న సినీ రచయిత, రాజ్యసభసభ్యుడు వి.విజయేంద్రప్రసాద్, హైదరాబాద్ కేంద్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వరరావు తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** కేంద్ర సమచార, ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సిబిఐ) ఆధ్వర్యంలో తెలుగు స్వాతంత్ర్య సమర యోధులపై సాలార్ జంగ్ మ్యూజియం సెంట్రల్ హాల్‌లో ఏర్పాటుచేసిన 5 రోజుల ఛాయాచిత్ర ప్రదర్శనను గురువారం ప్రముఖ సినీ రచయిత, రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్ర ప్రసాద్, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం (యుఒహెచ్) ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్‌రావు పత్రికా సమాచార కార్యాలయం, సిబిసి అదనపు డైరెక్టర్ జనరల్ శృతిపాటిల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 1857 సిపాయిల తిరుగుబాటు కాలం నాటి సమర యోధులతోపాటు కొమరం భీం, కాళోజీ నారాయణరావు, సంగం లక్ష్మీ బాయమ్మ, ముఖ్దుం మొహినుద్దీన్, దాశరథి తదితర 40 మంది స్వాతంత్ర్య సమరయోధుల వివరాలతో పాటు జాతీయ పతాకం రూపొందిన తీరుపై వివ రాలతో కూడిన చిత్రాలు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వి.విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నాటితరం చేసిన అమూ ల్యమైన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. జాతీయపతాకం అంటే దేశ ప్రజలందరి భావోద్వేగం అన్నారు. ఇలాంటి ప్రదర్శనలు యువతకు మరింత చేరువ చేయాలని ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు కోరారు. ఐదురోజుల ఛాయచిత్ర ప్రదర్శనను యువత సందర్శించాలని కోరారు.

ఛాయాచిత్ర ప్రదర్శన ఆరంభం అనంతరం పత్రికా సమాచార కార్యాలయం, సబిసి అదనపు సం చాలకులు శృతిపాటిల్ అధ్యక్షతన జరిగిన సద స్సు లో ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు మాట్లా డుతూ నూతన తరం దేశ ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కర ణలలో క్రియాశీల భాగస్వా మ్యంతోనే నిజ మైన వికసిత్ భారత్ సాధ్యం అవుతుందని హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ బి.జగదీశ్వర్‌రావు పేర్కొ న్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రభాగాన నిలవాలంటే నూతన ఆవిష్కరణలు మరింత అవసరమని, నేటి యువత ఆ వైపుగా దృష్టి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా సిబిసి హైదరాబాద్‌లోని వివిధ డిగ్రీ, పిజి కళాశాలల విద్యార్థులకు ఆపరేషన్ సిందూర్ ఆత్మనిర్భర్ భారత్ అనే అంశం మీద వ్యాసరచన, కవిత్వం పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో విజేతలకు ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు, రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్‌ప్రసాద్ బహుమతులు, సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సదస్సులో ప్రభుత్వ సిటీ డిగ్రీ కళాశాల, వివేక వర్ధిని డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వాతంత్ర్య పోరాట యోధులపై కవితలు విని పించగా వారిని వి.విజయేంద్ర ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం క్యూరేటర్ ఘన్‌శ్యామ్ కుసుమ్, సిబ్బంది రమణి, పిఐబి ఉపసంచాలకులు డాక్టర్ మానస్ కృష్ణకాంత్, సిబి ఉపసంచాలకులు కరీనా బి.తెంగమామ్, సహాయ సంచా లకులు జి.

## ఆధార్‌కార్డు అప్‌డేట్‌తో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాలో డబ్బు జమ

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా.. ఆర్థిక సాయం పొందుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వం కీలకమైన అలర్ట్ జారీ చేసింది. ఆధార్ వివరాలు సరిగా లేని కారణంగా సుమారు 30 శాతం మందికి చెల్లింపులు ఆగిపోయాయి. దీంతో వారికి ప్రభుత్వం ఒక అవకాశం ఇచ్చింది. వారు రెండు రోజుల్లో ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలను సరిచేసుకోవాలని తెలిపింది. ఈ ప్రక్రియ పూర్తయితే లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం సులభమవుతుందని చెప్పుకొచ్చింది. ఆ వివరాలు.. రాష్ట్రంలో సొంతిల్లు లేని పేదవారి కోసం రేవంత్ సర్కార్ ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తోంది. అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోంది. ఇల్లు కట్టుకోవడానికి జాగా లేని వారికి ప్రభుత్వమే స్థలం కేటాయిస్తుంది. ఇప్పటికే తొలివిడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. ఇప్పుడు రెండో విడత లబ్ధిదారులను ఎంపిక చేసే పనిలో ఉన్నారు. ఇంటి నిర్మాణం వివిధ దశలకు అనుకూలంగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందుతుంది. అయితే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరికి చెల్లింపులు ఆగిపోయాయి. వారికి ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. రెండు రోజులు అవకాశం ఇచ్చింది. ఆ వివరాలు.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో కొందరికి చెల్లింపులు నిలిచిపోయాయి. లబ్ధిదారులు బ్యాంక్ ఖాతా నంబర్లకు ఆధార్ లింక్ లేకపోవడం, రెండు కార్డుల్లో వివరాలు సరిపోలకపోవడం వంటి సమస్యల కారణంగా తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో సుమారు 30 శాతం మందికి చెల్లింపులు ఆగిపోయాయి. వీరికోసం ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ లబ్ధిదారులు వారి ఆధార్ కార్డుల్లో తప్పులు ఉంటే సరి దిద్దుకు నేందుకు చివరి అవకాశం ఇచ్చింది. ఈమేరకు హౌసింగ్ సెక్రటరీ వీపీ గౌతమ్ తాజాగా దీని గురించి కలెక్టర్లకు సర్క్యులర్ జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇకపై డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్) ద్వారా చెల్లింపులు జరుగుతా యని అధికారులు తెలిపారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ), ఏపీబీఎస్ (ఆధార్ పేమెంట్ బ్రిడ్జి సిస్టం) ద్వారా డబ్బులు చెల్లిస్తారు. దీంతో లబ్ధిదారుల జాబితాలో.. ఆధార్‌కార్డుల్లో తప్పు లున్న వారి వివరాలను సేకరించి సరిచేయాలని కలెక్టర్లకు వీపీ గౌతమ్ ఆదేశాలు జారీ చేశారు. పేర్లు, ఆధార్ నంబర్లను అప్డేట్ చేయాలని చెప్పారు. దీని కోసం ఆధార్ హెల్ప్ లైన్ నంబర్లు, సిబ్బంది సహాయం తీసు కోవాలని తెలిపారు.పేర్ల మార్పు కోసం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు రెండు రోజుల సమయం ఇచ్చారు. 'ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లలో పేర్లు మార్చుకునేందుకు రెండు రోజులపాటు అవకాశం ఇచ్చామని' వీపీ గౌతమ్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత పంచాయతీ సెక్రటరీ, వార్డ్ ఆఫీసర్ లాగిన్లో కొత్త వివరాలు కనిపి స్తాయని, ఆ తర్వాత లబ్ధిదారులు ఖాతాల్లో డబ్బు లు జమ చేయడం సులభమవుతుందని తెలి పారు. ఈక్రమంలో లబ్ధిదా రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ వివరాలను సరి చేసుకోవాలని సూచించారు.

## బిజెపి రాక్షసానందంతో రైతులకు ఇబ్బందులు

### ప్రజలకు అన్యాయం చేస్తున్న పార్టీ రాష్ట్ర శాఖ

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపైన వివక్ష చూపిస్తోంది, రైతులను ఇబ్బంది పెట్టి బిజెపి కేంద్ర పాలకులు శాడిస్టులా రాక్షసానందం పొందుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. గురువారం సిఎల్‌పిలో మీడియాతో మాట్లాడుతూ డిమాండ్‌కు తగ్గట్లు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయడం లేదని ఆగస్టులో 35 శాతం లోటు సరఫరా ఉందని ఆవేదన చెందారు. పది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి, వ్యవ సాయ శాఖ మంత్రి స్వయంగా కేంద్ర మంత్రులను కలిసి కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి వారానికో లేఖ రాస్తున్నా స్పందన లేదని ఆయన అన్నారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీలు రైతుల కోసం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు. బిజెపి నాయకులను తెలంగాణ ప్రజలు ద్రోహులుగా పరిగణిస్తారని హెచ్చరించారు. బిజెపి, బిఆర్ఎస్‌లు లాలూచీపడి చీకటి ఒప్పందాలు చేసుకు న్నాయని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ చెప్పుచేతల్లో ఉంటూ బిజెపి రాష్ట్ర శాఖ ప్రజలకు అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు సెమీకండక్టర్ ప్రాజెక్ట్ ఇచ్చి తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపించారని ఆవేదన చెందారు. సెమీకండక్టర్ ప్రాజెక్టుల విషయంలో కూడా కేంద్రం తెలంగాణకు అన్యాయం చేసింది. తెలంగాణకు కేంద్రంలోని బిజెపి సర్కార్ తీరని అన్యాయం చేస్తోందని, సవతితల్లి ప్రేమ చూపిస్తోందని అన్నారు.

## రూ.122 కోట్లతో మత్స్య సంపదకు ప్రోత్సాహం

### సెప్టెంబరు 15 నాటి టెండర్లు ఖరారు

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా నీటి వనరుల్లో మత్స్య సంపద ప్రోత్సహించడానికి రూ.122 కోట్లతో చేప విత్తనం పంపిణీకి అనుమతి లభించిందని ఫిషరీస్ చైర్మన్ మెట్టుసాయికుమార్ తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులో మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొనసాగు తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని ఈ ఏడాది అమలు చేసేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసిందని తెలిపారు. 2025-26 సంవత్సరానికి 90 కోట్ల చేప పిల్లలను కొనుగోలు చేసి పంపిణీ చేయాలని కార్యాచరణ పెట్టుకొన్నామని తెలిపారు. ఆగస్టు చివరి వారం వరకు టెండర్లు పిలిచి వచ్చే నెల 15 నాటికి వాటిని ఖరారు చేయాలని మత్స్య శాఖ భావిస్తున్నాదనిమెట్టు సాయికుమార్ వివరించారు. తెలంగాణలో సుస్థిరమైన మత్స్య అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మత్స్య కార్మికుల ఆదాయం రెట్టింపు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

## రాజీవ్‌జ్యోతికి గాంధీభవన్‌లో ఘనస్వాగతం

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** రాజీవ్‌గాంధీ దేశసమగ్రతను కాపాడేందుకు తన ప్రాణాలను పణంగా పెట్టారని డిసిసిసి రోహన్‌రెడ్డి అన్నారు. గురువారం రాజీవ్‌జ్యోతికి గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ప్రతియేటా శ్రీ పెరంబదూర్ నుంచి ఆగస్టు 20 రాజీవ్ గాంధీ జయంతి నాటికి ఢిల్లీకి చేరుకునేలా చేపట్టే యాత్ర యథావిధిగా హైదరాబాద్‌కు చేరుకుంది. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సూచన మేరకు యాత్రకు గాంధీభవన్‌లో ఘన స్వాగతం పలికారు. డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఉపా ధ్యక్షులు కుమార్ రావ్, నాంపల్లి ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజల హక్కులు ప్రమాదంలో పడ్డాయని రాజ్యాంగ పరిరక్షణ చేయడానికి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా ఎన్నుకోవడానికి ప్రజలు సమాయత్తమైనారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ప్రజలు చైతన్యంతో ఉద్యమిస్తే ప్రజాస్వామిక శక్తులు అధికారంలోకి వస్తాయని ఆయన తెలిపారు.

## ఎన్ఎంసి అప్పీల్ కమిటీ సభ్యుడుగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ గంగాధర్

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి)లో అప్పిల్ కమిటీని తిరిగి నియమిస్తూ ఎన్ఎంసి ఉత్తర్వులు జారీ చేసింది. ఛైర్మన్‌తోపాటు ఇద్దరు సభ్యులను నియమిస్తూ ఎన్ఎంసి ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అభిజతనచంద్రకాంత్ సేత్‌ను నియ మించగా.. సభ్యులుగా ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) డాక్టర్ డికె శర్మను, తెలంగాణ రాష్ట్రం నుంచి నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్) డైరక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ గంగాధార్ తాడూరిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్ఎంసి అప్పిల్ కమిటీ కన్వీనర్‌గా ఎన్ఎంసి సెక్రటరీ వ్యవహారిస్తారు.

## దేశసమైక్యత, అఖండతా రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** దేశ సమైక్యత, అఖండతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 800 పైగా సంవత్సరాల పాటు బ్రిటీషర్లు మన భారతదేశాన్ని పాలించారని, లక్షలాది స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల కారణంగా భారతదేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. దీన్ని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అఖండ భారత్ ముక్కలవడానికి కారణం, గత పాలకుల, గత ప్రభుత్వ నాయకుల స్వార్థ ప్రయోజనాల పాలన కారణం అన్నారు. భారత ప్రజలు ఈ పరిస్థితిని మార్చి మోడీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు.ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ రక్షణకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. యువతకు గత చరిత్ర తెలుసుకోవడం ముఖ్యమని, .అందుకే జాతీయ భావాన్ని, దేశభక్తి స్ఫూర్తిగా తిరంగా ర్యాలీలు నిర్వహించ బడుతున్నాయన్నారు. అఖండ భారతదేశంలో, ప్రాంతాలు, కులాలు, మతాలను దాటి, మనందరం కలిసి దేశ ఐక్యతను కాపాడాలి. ఇందులో యువత భాగస్వామ్యం కావాలన్నారు.

# సమాజాన్ని చైతన్యపరిచే 'ఆపద్బాంధవుడు'

శ్రీ లక్ష్మీ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై పలు బాలల చిత్రాలు రూపొందించి ప్రేక్షకుల ఆదరణతో పాటు ప్రతిష్టాత్మక అవార్డులు దక్కించుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన రచనా, దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం "ఆపద్బాంధవుడు" శ్రీ పెంచల్ రెడ్డి. డి. లీలావతి నిర్మించారు. ఈ చిత్రంలో పెంచల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఝాన్సీ, ప్రతిమ, నాగేశ్వరరావు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ప్రెస్ మీట్‌ను ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో దర్శకుడు భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, వ్యాపారం, కుటుంబం, సమాజ సేవ.. ఈ మూడింటిని సమన్వయం చేసుకుంటూ సేవా రత్నగా గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి శ్రీ పెంచల్ రెడ్డి. ఆయన నాకు ఎంతో కాలంగా తెలుసు. దర్శకులుగా మనం సమాజం నుంచి, మన చుట్టూ ఉన్న వాళ్ల దగ్గర నుంచే స్ఫూర్తి పొందుతాం. అలా మీ జీవితం ఆధారంగా లఘు చిత్రం రూపొందించాలని ఉంది అని అడిగినప్పుడు ఆయన నాకంటే గొప్పవాళ్లు ఎంతోమంది ఉన్నారు, నాకంటే ఎక్కువగా సేవ చేసిన వాళ్లున్నారు అని తిరస్కరించేవారు. చివరిసారి ప్రయత్నం చేసినప్పుడు మాత్రం మౌనంగా ఉండిపోయారు. ఆయన మౌనాన్నే అంగీకారంగా తీసుకుని నేను "ఆపద్బాంధవుడు" చిత్రాన్ని రూపొందించాను. ఈ చిత్రంలో ఆయన నటించడం విశేషం. నేనూ ఆయన మిత్రుడిగా నటించాను. ఇది సజీవ పాత్రలతో సాగే ఫిలిం. దీన్ని బయోపిక్ లా, లైవ్‌గా, సరికొత్త పద్ధతిలో తెరకెక్కించాం. నేటి బాలలే రేపటి పౌరులు అని నమ్మే నేను గతంలో ఆదిత్య క్రియేటివ్ జీనియస్, విక్కీస్ డ్రీమ్, డాక్టర్ గౌతమ్, అభినవ్ వంటి చిల్డ్రన్ ఫిలింస్ చేశాను. ఇప్పుడు మాస్టర్ సంకల్ప్ అనే చిల్డ్రన్ ఫిలిం చేశాం. సెప్టెంబర్ 5న ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు




జరుపుతున్నాం. వయసైన పెద్దవాళ్లు కుటుంబ సభ్యుల నిరాదరణకు గురై వృద్ధాశ్రమాల్లో గడుపుతున్నారు. వయోధికులు తమ సంపాదనను కేవలం వారసులకే కాకుండా కొంత సమాజ సేవకు ఉపయోగిస్తే ఎంతో ఆత్మసంతృప్తి పొందుతారు. అలాంటి ఆత్మ సాక్షాత్కారం పొందిన వ్యక్తి పెంచల్ రెడ్డి గారు. "ఆపద్బాంధవుడు" చిత్రాన్ని ఎన్నో ఇనిస్టిట్యూషన్స్ లో ప్రదర్శించాం. వాళ్లందరి దగ్గర నుంచి ప్రశంసలు దక్కాయి. ఈ లఘు చిత్రం ప్రేక్షకుల్లో, సమాజంలో చైతన్యం తీసుకొస్తుంది. పెంచల్ రెడ్డి లాంటి సమాజ సేవకులు ముందుకొచ్చినప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. ఆయన పేద విద్యార్థులు, అన్నార్థులు, పేద మహిళలు..ఇలా ఎంతోమందిని ఛారిటీ ద్వారా ఆదుకున్నారు. "ఆపద్బాంధవుడు" వంటి సజీవ చిత్రాన్ని ఏపీ, తెలంగాణ, ఇండియన్ గవర్నమెంట్స్ అనుమతి ఇచ్చి వాలెంటరీ ఆర్గనైజేషన్స్ ద్వారా ప్రదర్శిస్తే ఎంతోమందిలో సేవాభావం కలిగించినవారం అవుతాం. విద్యార్థుల్లో, యువకుల్లో కూడా మనమూ పెంచల్ రెడ్డిలా సేవ చేయాలనే స్ఫూర్తి కలుగుతుంది. శ్రీ లక్ష్మీ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్, సంతోష్ ఫిలింస్ బ్యానర్స్ పై ఏవో కమర్షియల్ సినిమా తీయొచ్చు, డబ్బు చేసుకోవచ్చు. కానీ డబ్బు కంటే సమాజానికి ఒక మంచిని చెప్పే సినిమా చేయడం ముఖ్యమని భావించాం అన్నారు. పెంచల్ రెడ్డి మాట్లాడుతూ, చిన్న వ్యవసాయ కుటుంబం నుండి వచ్చాను. జి వి కె కంపెనీ లో చిన్న ఉద్యోగిగా చేరాను. ఆలా నేను అంచాలంచెలుగా ఏదిగాను. నేను సంపాదించిన సంపాదనలో యాభై శాతం విరాళాల రూపంలో చారిటిలకు ఇస్తున్నాను. అదే నాకు సంతృప్తి ఇస్తుంది. స్కూల్స్, కాలేజస్, టెంపుల్స్, సీనియర్ సిటిజన్స్ అందరికి సహాయం చేస్తున్నాను. డైరెక్టర్ సుధాకర్ నా బయోపిక్ ని సినిమా రూపంలో తీస్తానన్నప్పుడు వద్దన్నాను. కానీ అయన వదలకుండా నన్ను ఒప్పించి సినిమా మొదలుపెట్టారు. వారికి ధన్యవాదములు తెలియచేస్తున్నాను అన్నారు.




# 'సితారే జమీన్ పర్' లోఅమీర్‌ఖాన్

తాజాగా జవాన్లతో కలిసి సితారే జమీన్ పర్ సినిమా చూసిన అమీర్ ఖాన్..ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేనుప్రతి సినిమాకు భయపడతాను. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ గురించి వరిచయాలు ప్రత్యేకంగా అవసరంలేదు. అద్భుతమైన నటనతో విలక్షణ నటుడిగా పేరు సొంతం చేసుకున్నారు. అటు బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూనే.. ఇటు సౌత్ హీరోలతోసత్సంబంధాలు కొనసాగిస్తూ మంచి పేరు అందుకున్నారు. ముఖ్యంగా సౌత్ హీరోల సినిమాలలో కూడా నటిస్తూ ఇటు సౌత్ ఆడియన్స్ ని కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇక అందులో భాగంగానే తాజాగా ఆయన రజనీకాంత్ హీరోగాలోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన కూలీ సినిమాలో 15 నిమిషాల క్యామియో పాత్ర పోషించారు. ఇప్పటికే థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టు కుంటున్నట్లు సమాచారం.



'వార్2 మూవీ రివ్యూ ఇదిలా ఉండగా.. ఒకవైపుసౌత్‌సినిమాలలో గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తున్న అమీర్‌ఖాన్ మరొక వైపు బాలీవుడ్లో నటించిన చిత్రం 'సితారే జమీన్ పర్'.అటుఈసినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు..ముఖ్యంగా ఈ సినిమాని ఓటీటీలోకి అందుబాటులోకి తీసుకు రాకుండా యూ ట్యూబ్లో రెంటల్ పద్ధతిలో అందుబాటులోకి తీసుకొచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు అమీర్‌ఖాన్. ఈ సినిమాతో ఇప్పటికే రూ.260 కోట్లకు పైగా కలెక్షన్స్ వసూలు చేసినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ప్రతి సినిమాకి భయపడతాను అంటూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు అమీర్ ఖాన్. మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..? తాజాగా జవాన్లతో కలిసి సితారే జమీన్ పర్ సినిమా చూసిన అమీర్ ఖాన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ప్రతి సినిమాకు భయపడతాను. రిస్క్ ఉన్న సినిమాలను అంగీకరించడం అలవాటైపోయింది. అందుకే ప్రతి ప్రాజెక్టుకి కూడా భయం ఉంటుంది.. ఆ భయమే నన్ను మరింత కష్టపడేలా చేస్తోంది. అంటూ తెలిపారు అమీర్ ఖాన్. ప్రస్తుతం అమీర్‌ఖాన్ చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఏదేమైనా ప్రేక్షకుడిని మెప్పించి తనకంటూ ఒక గుర్తింపు సొంతం చేసుకోవాలి అంటే హీరోలు ఈ మాత్రం కష్టపడాల్సిందే అని నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. ఇక సితారే జమీన్ పర్ మూవీ విషయానికి వస్తే.. ఏడాది జూన్ 20వ తేదీన విడుదలైన స్పోర్ట్స్ కామెడీ డ్రామా మూవీగా నిలిచింది ఈ చిత్రం. 2018లో విడుదలైన స్పానిష్ సినిమా ఛాంపియన్స్ ఆధారంగా అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై అమీర్ ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అమీర్ ఖాన్ హీరోగా.. జెనీలియా హీరోయిన్‌గా నటించింది. దాదాపు రూ.65 95 కోట్ల బడ్జెట్తో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.262 కోట్లు వసూలు చేసి సంచలనం సృష్టించింది. అంతేకాదు ఈ ఏడాది అత్యధిక కలెక్షన్లు సాధించిన హిందీ మూడవ చిత్రంగా కూడా రికార్డు సృష్టించింది. అలాగే ఈ ఏడాది అత్యధిక కలెక్షన్లు రాబట్టిన చిత్రాలలో నాలుగవ భారతీయ చిత్రంగా కూడా పేరు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ సినిమాని ఆగస్టు ఒకటి నుండి హిందీతో పాటు తెలుగులో 100 రూపాయల రెంటల్ పద్ధతిలో అమీర్ ఖాన్ టాకీస్..అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా అందుబాటులోకి తీసుకొచ్చారు.

# సమంత చేతిలో స్టార్ ఆఫర్స్

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత మళ్లీ బిజీ అవ్వబోతుంది. సమంతమొన్నటిదాకామయోసైటిస్‌వల్ల బాధ




పడింది. సౌత్ స్టార్ హీరోయిన్ సమంత మళ్లీ బిజీ అవ్వబోతుంది. సమంత మొన్నటి దాకా మయోసైటిస్ వల్ల బాధపడింది. దాని నుంచి పూర్తిగా కోలుకుని ఇప్పుడు మళ్లీ సినిమాలకు బిజీ అవుతుంది. ఈమధ్యనే బాలీవుడ్ లో సిటాడెల్ వెబ్ సీరీస్ చేసింది సమంత. తెలుగులో తన ప్రొడక్షన్ లో శుభం అంటూ ఓ సినిమా చేసింది అమ్మడు. అందులో కూడా సమంత క్యామియో రోల్ కూడా చేసింది. స్టార్ ఛాన్స్ లు రావట్లేదా.. ఐతే సమంత తెలుగు సినిమా ఎప్పుడు చేస్తుంది. స్టార్ ఛాన్స్ లు రావట్లేదా అంటూ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. లేటెస్ట్ గా ఒక అప్డేట్ సమంత ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. సమంత గ్లోబల్ స్టార్ రాం చరణ్ తో ఆడిపాడుతుందట. రామ్ చరణ్ చేస్తున్న పెద్ది సినిమాలో సమంత స్పెషల్ సాంగ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పుష్ప సినిమాలో సమంత ఉ అంటావా సాంగ్ తో ఊపు ఊపేసింది. ఇప్పుడు మళ్లీ పెద్ది కోసం అలాంటి ఒక స్పెషల్ ఐటెమ్ కు రెడీ అవుతుందని తెలుస్తుంది. మూవీ రివ్యూ : 'కూలీ' మరోపక్క సమంత కర్తీతో కలిసి సినిమా చేస్తుందని టాక్. కార్తి ఖైదీ 2 లో కూడా సమంత హీరోయిన్ గా నటించే అవకాశాలు ఉన్నాయట. లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఖైదీ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆ సినిమాలో కార్తికి హీరోయిన్ లేదే అన్న భావన కూడా రాకుండా చేశాడు లోకేష్. ఇక ఇప్పుడు ఖైదీ 2 సిద్ధం చేయబోతున్నారు. ఈ సినిమాలో కార్తి సరసన సమంత హీరోయిన్ గా నటిస్తుందట. సమంత మళ్లీ టాలీవుడ్ లో బిజీ.. దాదాపు ఈ రెండు ఆఫర్లకు సమంత ఓకే చెప్పేసిందట. అఫీషియల్ గా అనౌన్స్ చేయడమే లేట్ అని తెలుస్తుంది. సమంత మళ్లీ టాలీవుడ్, కోలీవుడ్ లో బిజీ అయితే మాత్రం మిగతా హీరోయిన్స్‌కి టఫ్ ఫైట్ ఇస్తుందని చెప్పొచ్చు. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి తర్వాత మరో సినిమా చేయలేదు అమ్మడు. ఐతే తన ఓన్ ప్రొడక్షన్ ట్రాలాలా మూవీస్ బ్యానర్ లోనే సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం సినిమా చేస్తుంది.

# చీర కట్టులో డ్రాగన్ బ్యూటీ

డ్రాగన్ బ్యూటీ సాధారణంగానే హీరోయిన్స్ చీరకట్టులో కనిపిస్తే ఖచ్చితంగా ప్రేక్షకుల గుండె జారి గల్లంతు అవుతుంది. అలాంటిది కయాదు చీర కట్టు ఫోటోలు షేర్ చేయడం ద్వారా మతి పోయినంత పని అయింది. అస్సాంకు చెందిన ముద్దుగుమ్మ కయాదులోహార్. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన కయాదు ప్రస్తుతం ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. అందుకు కారణం కయాదు అందం అనడంలో సందేహం లేదు. అంతే కాకుండా తనకు నటనకు ఆస్కారం ఉన్న పాత్రను ఇస్తే కచ్చితంగా న్యాయం చేస్తుందని పలు సార్లు నిరూపించుకుంది. లక్ కలిసి రాకపోవడం వల్ల ఇండస్ట్రీలో అడుగు పెట్టిన చాలా కాలం పాటు ఎక్కువ ఆఫర్లు దక్కించుకోలేక పోయింది. 2021లో కన్నడ మూవీ ముగిల్పేట సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కయాదు లోహార్‌కి ఈ ఏడాది వచ్చిన డ్రాగన్ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తమిళ్ మూవీ అయినప్పటికీ అది తెలుగులోనూ కయాదుకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ సినిమా వల్ల ప్రస్తుతం ఆమె చేతిలో పది సినిమాలు ఉన్నాయి. రజనీకాంత్ పెదరాయుడు ఎందుకు చేశాడంటే..? టాలీవుడ్ హీరోలకు కయాదు లోహార్ మోస్ట్ వాంటెడ్ తెలుగులో 2022లోనే అల్లూరి అనే సినిమాను చేసిన కయాదు లోహార్ ఆ సమయంలో పెద్దగా నోటెడ్ కాలేదు. కానీ ఎప్పుడైతే ఈ అమ్మడు డ్రాగన్ సినిమాతో వచ్చిందో అప్పటి నుంచి తెలుగు హీరోలు సైతం ఈమె వైపు చూస్తున్నారు. ముఖ్యంగా తెలుగు టైర్ 2 హీరోలు ఈమెతో రొమాన్స్‌కి ఆసక్తి చూపిస్తున్నారు. అందమైన రూపంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. సినిమాలో ఎలాంటి పాత్ర అయినా ఈమె చేస్తే బాగుంటుంది అనే విధంగా ఈమె హావ భావాలు ఉంటాయి, నటన కూడా ప్రతి సినిమాలోనూ మెరుగు పరుచుకుంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంటూ వెళ్తుంది. అందుకే కయాదు లోహార్‌కి సోషల్ మీడియాలో ఫాలోయింగ్ విపరీతంగా పెరుగుతుంది. దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్న కయాదు తాజాగా చీర కట్టు ఫోటోలు షేర్ చేసి కన్నుల విందు చేసింది. ఆ తెలుగు డైరెక్టర్లంతా ఏమయ్యారు? కొత్త ప్రాజెక్టులు ఇంకెప్పుడు? చీరకట్టు అందాలతో గుండె జారి గల్లంతు సాధారణంగానే హీరోయిన్స్ చీర కట్టులో కనిపిస్తే ఖచ్చితంగా ప్రేక్షకుల గుండె జారి గల్లంతు అవుతుంది. అలాంటిది కయాదు చీర కట్టు ఫోటోలు షేర్ చేయడం ద్వారా మతి పోయినంత పని అయింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో చీర కడితే ఏ స్థాయిలో అందంగా ఉంటారో కయాదును చూస్తే అర్థం అవుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కయాదు లోహార్ యొక్క అందం ముందు ఎంతటి వారు అయినా దిగదుడుపే అంటూ ఈ బ్లూ చీర కట్టులో ఆమెను చూస్తూ ఉంటే అనిపిస్తుందని ఫాలోవర్స్, అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. చీర కట్టులో సింపుల్ మేకోవర్‌తో, డీసెంట్ హెయిర్ స్టైల్‌తో సిగ్గుపడుతున్నట్లుగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం ద్వారా కయాదు చూపు తిప్పనివ్వడం లేదు. ఈ స్థాయి అందం ఉన్న కయాదు ఇండస్ట్రీలో ఇన్నాళ్లు గుర్తింపు దక్కించుకోలేక పోవడం విడ్డూరంగా ఉందనే కామెంట్స్ వస్తున్నాయి.

# స్టార్ హీరోయిన్‌గాదూసుకుపోతున్న బాలీవుడ్ నటి అలియాభట్

బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ తెలుగు సినీ ప్రియులకు కూడా సుపరిచితురాలే. బీ టౌన్ లో స్టార్ హీరోయిన్‌గా కొంతకాలంగా దూసుకుపోతున్న ముద్దుగుమ్మ సౌత్ సినిమాల్లో నటించడానికి ఎప్పుడూ రెడీగా ఉంటుందనే చెప్పాలి. ఇప్పటికే తెలుగులో ఆర్ఆర్ఆర్ మూవీతో సందడి చేసిన విషయం తెలిసిందే. ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన ఆ సినిమాలోతనయాక్టింగ్ తో సీతగా మెప్పించింది. మూవీలో ఆలియా కనిపించేది కొద్దిసేపే అయినా ఆడియన్స్‌ను ఫిదాచేసిందనే చెప్పాలి.ఇప్పుడు తెలుగులో మరోమూవీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.యంగ్ అడల్ట్ మూవీలో నటించనుంది అమ్మడు. వెంకటరమణ నేపథ్యమంతా విశా! 18 ప్లస్ వాళ్లు చూసే కంటెంట్ తో రూపొందే ఆ సినిమా షూటింగ్ అక్టోబర్ లో ప్రారంభం కానుంది. కళాశాల వాతావరణంలో కొత్త క్యాస్టింగ్ తో ఫ్రెష్ గా తీయబోతున్నారని సమాచారం. అమెజాన్ ప్రైమ్ వీడియో ఒరిజినల్ గా రూపొందనున్న ఆ మూవీకి నిర్మాతల్లో ఒకరిగా కూడా ఆలియా భట్ వ్యవహరించనుంది. ఎటర్నల్ సన్ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించనుండగా, చాక్ బోర్డు ఎంటర్టైన్మెంట్ బ్యానర్ సహా నిర్మాణ సంస్థగా వ్యవహరించనుంది.
శ్రీతి ముఖర్జీ దర్శకురాలిగా పరిచయం అవ్వనున్నారు. వార్2 డైరెక్టర్ అయాన్ ముఖర్జీ బంధువు అయిన ఆమె.. ఇప్పుడు ఆలియా భట్ తో డెబ్యూ మూవీ చేస్తుండవార్2ఖి మూవీ రివ్యూ అయితే అలియా శ్రీతి కాంబినేషన్ లో రానున్న సినిమా కథ వెనుక ఇంట్రెస్టింగ్ కథ ఉందని తెలిసింది. నిజానికి అలియా భర్త, స్టార్ హీరో రణబీర్ కపూర్ నటించిన వేక్ అప్ సిద్ మూవీ అంటే ఆమెకు చాలా ఇష్టమట. ఆ మూవీ కథను అమ్మాయిల కోణంలో, కాస్త బోల్డ్ గా చెబితే బాగుంటుందని శ్రీతి ముఖర్జీకి చెప్పిందట అలియా. దీంతో ఇంకేముంది.. శ్రీతికి కాన్సెప్ట్ నచ్చి స్టోరీని డెవలప్ చేసినట్లు సమాచారం. ఇప్పుడు అలియా.. ఆ కథతో తీయనున్న సినిమాలో యాక్ట్ చేస్తున్నారు. తెలుగు సహా అన్ని భాషల్లో స్ట్రీమింగ్ అవ్వనుంది ఆ చిత్రం. అదే సమయంలో మరిన్ని మూవీల్లో నటిస్తూ అలియా బిజీగా ఉంది. చాముండా మూవీలో యాక్ట్ చేస్తున్నారు. కల్కి 2లో కూడా నటించనున్నారని టాక్ వస్తోంది. మరి అప్ కమింగ్ మూవీస్ తో ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.



# బిగ్‌బాస్ 9 లోకి లక్స్‌పాప..



తెలుగులో కొన్నాళ్లు సందడి చేసి అటు బాలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ సినిమాలతో పాటు వెబ్ సీరీస్ లు కూడా చేసింది. లక్స్ పాప లక్స్ పాప లంచుకొస్తావా అంటూ బాలయ్యతో ఆడి పాడిన బ్యూటీ ఆశా షైనీ గుర్తుంది కదా.. ఆ అమ్మడు ఇప్పుడు ఫ్లోరా షైనీ గా పేరు మార్చుకుంది. తెలుగులో కొన్నాళ్లు సందడి చేసి అటు బాలీవుడ్ షిఫ్ట్ అయిన అమ్మడు అక్కడ సినిమాలతో పాటు వెబ్ సీరీస్ లు కూడా చేసింది. కొన్ని అడల్ట్ సీరీస్ లతో కూడా అమ్మడు వార్తల్లో నిలిచింది. తెలుగులో ఒక మోస్తారు ఇమేజ్ తెచ్చుకున్న ఫ్లోరా షైనీ మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈసారి స్మాల్ స్క్రీన్ పై ఒక క్రేజీ రియాలిటీ షోలో అమ్మడు వస్తుందట. మృణాల్ బ్యాడ్ టైం మరీ ఇంతలానా..? బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ.. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ వస్తుందట. ఇప్పటికే ఆమె ఎంపిక కన్ఫర్మ్ అయినట్టు తెలుస్తుంది. సీజన్ 9 లో సెలబ్రిటీస్ తో పాటుగా కామన్ మ్యాన్ కూడా ఉంటారు. మునుపటి సీజన్లలో లా ఒకరు కాకుండా ఈసారి కామన్ మ్యాన్ కూడా 5 దాకా వస్తారని తెలుస్తుంది. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ ఎంట్రీ దాదాపు ఫిక్స్ అన్నట్టే చెబుతున్నారు. అందుకోసం ఆమెకు భారీ రెమ్యునరేషన్ అందిస్తున్నారట. తెలుగు ఆడియన్స్ దాదాపు ఆమెను మర్చిపోయారు. ఎప్పుడో 10, 15 ఏళ్ల క్రితమే ఆమె తెలుగు సినిమాలు ఆపేసింది. ఫ్లోరా షైనా రాకతో బిగ్ బాస్ 9 రసవత్తరంగా మారుతుందని చెప్పొచ్చు. ఈ సీజన్ అసలే రణరంగం అంటూ హోస్ట్ నాగార్జున ముందే చెప్పేస్తున్నారు. షో కాన్సెప్ట్ అంతా కూడా కొత్తగా ఉంటుందట. ..
రజనీకాంత్ పెదరాయుడు ఎందుకు చేశాడంటే..? బిగ్ బాస్ అగ్నిపరీక్షలో కామన్ మ్యాన్.. బిగ్ బాస్ కామన్ మ్యాన్ సెలక్షన్ ప్రాసెస్ లో భాగంగా బిగ్ బాస్ అగ్నిపరీక్ష అంటూ ఒక షో మొదలైంది. ఆగస్టు22 నుంచి సెప్టెంబర్ 5 వరకు అది జియో హాట్ స్టార్ లో వస్తుంది. అందులో పాల్గొన్న 15 మంది కామన్ మ్యాన్ నుంచి ఐదుగురు హౌస్ లోకి సీజన్ 9 కంటెస్టెంట్స్‌గా వస్తారు. మరి వీరిలో ఎవరు ఆ ఛాన్స్ అందుకుంటారు అన్నది తెలియాల్సి ఉంది. బిగ్‌బాస్ సీజన్9 షోకి ముందే బిగ్ బాస్ అగ్నిపరీక్ష ఆడియన్స్‌ని ఎంగేజ్ చేస్తుంది. తప్పకుండా సీజన్9 కి జరిగిన 8సీజన్ల కన్నా ఎక్కువ రేటింగ్ తీసుకొచ్చేలా బిగ్‌బాస్ టీం ప్రయత్నాలు చేస్తుంది. సెప్టెంబర్ 6 నుంచి బిగ్ బాస్ సీజన్ 9 మొదలవుతుందని తెలుస్తుంది.




ఆశ్లీ క్రియేషన్స్ నిర్మిస్తున్న మిస్టీరియస్" చిత్రంలోని లిరికల్ సాంగ్ "అడుగు అడుగునా"ను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీ.వి. ఆనంద్ గారి చేతుల మీదుగా ఈ రోజు ఆవిష్కరించారు.పోలీసు అధికారుల అంకితభావం, నిబద్ధతను ప్రతిబింబించేలా చిత్రీకరించిన ఈ పాటను వీక్షించిన కమిషనర్ సీ.వి. ఆనంద్ గారు, కోమటిరెడ్డికి, అమెరికాలో స్థిరపడి ఉన్నా ఎన్నో సవాళ్లను అధిగమించి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న నిర్మాత జయ్ వల్లందాస్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
విడుదల కార్యక్రమంలో హీరో రోహిత్ సాహిని, గౌతమ్, దర్శకుడు మహి కోమటిరెడ్డి, నిర్మాత జయ్ వల్లందాస్, సహనిర్మాత రామ్ ఉప్పు (బన్నీ రామ్) తదితరులు పాల్గొన్నారు.

# 'అడగడుగునా 'లిరికల్ సాంగ్ ఆవిష్కరణ

గాయకుడు ఎంఎల్ఆర్ కార్తికేయన్ గాత్రాన్ని, పాటను అద్భుతంగా విజువలైజ్ చేసిన తీరును ప్రశంసించారు. పోలీస్ సేవాస్ఫూర్తిని హృదయానికి హత్తుకునేలా ఆలపించినందుకు ఆయనను అభినందించగా, పాట రచనతో పాటు సంగీత దర్శకుడిగా వ్యవహరించిన ఎంఎల్ రాజాను కూడా మెచ్చుకున్నారు.
కొత్త కోణంలో సస్పెన్స్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించిన దర్శకుడు మహి
మా చిత్రంలోని లిరికల్ పాటను సమయాన్ని కేటాయించి విడుదల చేసిన కమిషనర్ సీ.వి. ఆనంద్ గారికి నిర్మాత జయ్ వల్లందాస్, దర్శకుడు మహి కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అడుగు అడుగునా" లిరికల్ వీడియో ఈ రోజు నుంచే ఆశ్లీ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉంది. అందరూ వీక్షించి మా చిత్ర బృందాన్ని ఉత్తేజపరచాలని నిర్మాత జయ్ వల్లందాస్ కోరారు.

# మృతదేహాల ఖననంపై ఆలయం నుంచే ఆదేశాలు!



## ధర్మస్థల తవ్వకాల్లో బయటకు వస్తున్న రోజుకో నిజం

**మైసూరు, ఆగస్టు 14:** ధర్మస్థలి మృతదేహాలకు సంబంధించి రోజుకో కొత్త నిజం వెలుగులోకి వస్తోంది. మృతదేహాల ఖననానికి సంబంధించి నేరుగా ఆలయం నుంచే సూచనలు వచ్చాయని మాజీ పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించాడు. సూపర్‌వైజర్లు బలవంతం చేయగా ఈ రెండు దశాబ్దాల కాలంలో ఎంతోమంది పిల్లలు, మహిళలు, పురుషుల మృతదేహాలను ఖననం చేసినట్లు వెల్లడించాడు. అలాగే, తాను ఎల్లప్పుడూ మృతదేహాలను పాత రోడ్లపై లేదా అటవీ ప్రాంతంలో పాతిపెట్టానని చెబుతున్నాడు. సైట్ నంబర్ 13వద్ద 70-80మృతదేహాలను ఖననం చేశానని పేర్కొన్నాడు. కొన్ని శవాలను కొండల్లో పాతిపెట్టినట్లు తెలిపాడు. ఏ ప్రాంతంలో పాతిపెట్టాలనేది ఆలయానికి సంబంధించిన వ్యక్తులే చెప్పేవారని.. అక్కడేపాతిపెట్టేవాడినని అన్నాడు. అలాగే తాము ఎన్నో మార్లు పగటిపూటే మృతదేహాలను పూడ్చిపెట్టడం స్థానికులు చూశారని కానీ ఎవరూ తమని ఆపలేదని లేదా ప్రశ్నించలేదని ప్రధాన సాక్షి చెప్పాడు. చాలా మృతదేహాలపై లైంగిక వేధింపుల సంకేతాలు స్పష్టంగా కనిపించేవని ప్రధాన సాక్షి వెల్లడిస్తున్నాడు. తనతో పాటు మరికొందరు కలిసి బృందంగా ఏర్పడి దాదాపు 100 మృతదేహాలను ఖననం చేయగా వాటిలో 90 మహిళలవేనని అంటున్నాడు. అయితే, ఆలయ మేనేజర్ ఒక రూం బాయ్ ద్వారా మృతదేహాల ఖననానికి సంబంధించిన పనులను పురమాయించేవాడని పేర్కొన్నాడు. కాగా, ఇప్పటివరకు ఒకే ఒక్క ప్రదేశంలోనే మానవ అవశేషాలు బయల్పడడానికి గల కారణం.. భూమి కోతకు గురవ్వడం, అడవుల పెరుగుదల, నిర్మాణ పనులే అయి ఉండవచ్చని చెప్పాడు. ఆలయ ప్రతిష్ఠను భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడనే ఆరోపణలను మాజీ పారిశుద్ధ్య కార్మికుడు తీవ్రంగా ఖండించారు. ఆలయం పేరును కళంకం చేయడం ద్వారా నాకేంవస్తుంది నేను షెడ్యూల్డ్ కులానికి చెందిన హిందువును అని వాపోయాడు. అపరాధ భావనకు గురికావడం వల్లే 10 సంవత్సరాల తర్వాత ఈ విషయాలు వెల్లడించానని అన్నాడు. సిట్ నిజాయితీగా దర్యాప్తు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. కాగా, ఇతడి ఆరోపణలు కర్ణాటక వ్యాప్తంగానే కాదు. దేశవ్యాప్తంగా సంచలనం రేపాయి.ఇప్పటి వరకు15 ప్రదేశాల్లో తవ్వకాలుజరిపారు. అయితే, ఒకేఒక్క ప్రదేశం.. స్పాట్ 6లో మానవ అవశేషాలు లభ్యమయ్యాయి. ధర్మస్థలలో 1995 నుంచి 2014 వరకూ పనిచేసిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు జులై 3న పోలీసులను ఆశ్రయించి సంచలన ఆరోపణలు చేశాడు. తాను అక్కడ పనిచేసే సమయంలో అనేకమంది బాలికలు, మహిళలు లైంగిక దాడులకుగురై చనిపోయారని వారి మృతదేహాలను తానే ఖననం చేశానని తెలిపాడు. తన కుటుంబానికే చెందిన ఓ మైనర్ బాలిక పైఅధికారుల లైంగిక వేధింపులకు గురైందని, ఆ ఘోరం తట్టుకోలేకే 2014లో అక్కడ పనిమానేసి వెళ్లిపోయానని పేర్కొన్నాడు. అప్పటి నుంచీ తనను తాను క్షమించుకోలేక పోతున్నానని.. బాధితులకు న్యాయంచేయాలన్న లక్ష్యంతో ఇప్పుడు బయటకు వచ్చానని పేర్కొన్నాడు. ఈ ఆరోపణల ఆధారంగా మంగళూరు పోలీసులు ఫిర్యాదు నమోదు చేశారు. ఈ కేసులో అత్యంత కలకలంరేపిన అంశంఏమిటంటే, మృతదేహాలను త్వరగా కుళ్లిపోయేందుకు కొన్ని నేత్రావతీ నది ఒడ్డు వద్ద ఖననం చేశానని అతడు చెప్పాడు. 2010లో పాఠశాల డ్రెస్‌లో ఉన్న ఓ బాలికను మరోచోట పాతిపెట్టిన విషయాన్ని కూడా వెల్లడించాడు. కొన్ని కేసుల్లో హింస, లైంగిక దాడులకు సంబంధించిన ఆధారాలు స్పష్టంగా కనిపించాయని తెలిపాడు. జులై 11న బెళ్తంగడి న్యాయస్థానంలో విచారణకు హాజరై ఈ మేరకు వాంగ్మూలం కూడా ఇచ్చాడు.



# కన్నడ నటుడు దర్శన్‌కు బెయిల్ రద్దుచేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** అభిమాని హత్య కేసులో కన్నడ స్టార్ నటుడు దర్శన్‌కు భారీ షాక్ తగిలింది. ఈ కేసులో నటుడికి బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం నిరాకరించింది. గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పును సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టింది. ఈ మేరకు జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. దర్శన్‌కు బెయిల్ ఇచ్చేందుకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది. బెయిల్ మంజూరు చేయడం విచారణపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. నిందితులు ఎంతటి వాళ్లైనా చట్టానికి అతీతులేం కాదని వ్యాఖ్యానించింది. కస్టడీలో దర్శన్‌కు ఎలాంటి ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదని జైలు అధికారులకు సూచించింది. అంతేకాదు దర్శన్‌ను త్వరగా అదుపులోకి తీసుకోవాలని ఆదేశించింది.

గతేడాది కర్ణాటకకు చెందిన రేణుకా స్వామి అనే యువకుడు అత్యంత దారుణంగా హత్యకి గురైన విషయం తెలిసిందే. ఈ హత్య కేసులో దర్శన్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్‌తో పాటు నటి పవిత్రగౌడ సహా 16మందిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పవిత్ర గౌడకు సంబంధించిన అసభ్యకర ఫొటోలు పంపించాడన్న ఆరోపణల్లో దర్శన్ అండ్ టీం రేణుకాస్వామిని బెంగళూరుకు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్రదుర్గకు తీసుకెళ్లి దారుణంగా హత్య చేసిందని విచారణలో తేలింది. రేణుకా స్వామిని దారుణంగా కొట్టి, కరెంటు షాక్‌లు ఇచ్చినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది.

**దర్శన్‌కేసులో నటి పవిత్రా గౌడ అరెస్టు**

దేశవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేసిన రేణుకా స్వామి హత్య కేసులో తాజాగా కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న నటి పవిత్రా గౌడను గురువారం బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. సుప్రీం కోర్టు, కర్ణాటక హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసిన వెంటనే ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

అయితే, కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ పై గురువారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్‌ను రద్దు చేస్తూ కీలకవ్యాఖ్యలు చేసింది. హైకోర్టు తీర్పులో స్పష్టమైన లోపాలు ఉన్నాయి. ఆమెకు బెయిల్ ఇవ్వడానికి సరైన న్యాయ కారణాలు లేవు అని జస్టిస్ జేబీ పార్దివాలా,ఆర్ మహాదేవన్ ధర్మాసనం అభిప్రాయపడింది.

# మోడీ నియోజకవర్గంలో ఓటరు జాబితా మాయ

## బ్రమ్మాచారి సాధువుకు 50 మంది కుమారులు

**లక్నో ఆగస్టు 13:** ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన మరో విచిత్రం వెలుగుచూసింది. ఓటు చౌర్యం జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై(ఇసిఐ) రాజకీయ పోరాటం సాగిస్తున్న నేపథ్యంలో ఓ బ్రహ్మచారి సాధువుకు 50 మంది కుమారులు ఉన్నట్లు చూపుతున్న ఓటరు జాబితా వెలుగులోకి వచ్చింది. ఆ స్వామీజీకి ఉన్నట్లు చెబుతున్న కుమారులలో అతి పెద్ద వయస్కుడికి 72 ఏళ్లు, అతి చిన్న వయస్కుడికి 28 ఏళ్లు ఉన్నాయి. తీవ్ర వివాదంగా మారిన ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఇసి నిష్పాక్షికతపై అనుమానాన్ని వ్యక్తం చేసింది. ఓటరు జాబితాలో పేర్కొన్న వివరాల ప్రకారం వారణాసిలోని రామజానకి ఆలయ వ్యవస్థాపకుడు స్వామి రామ్‌కమల్ దవాస్ 50 మంది ఓటర్లకు తండ్రి. ఆయన చిన్న కుమారుడు రాఘవేంద్రకు 28 ఏళ్లు కాగా పెద్ద కుమారుడు బన్వారీదాస్‌కు 72 ఏళ్లు. 50యేళ్ల స్వామి రామ్‌కమల్‌దాస్ అవివాహితులు. 50 మంది పిల్లలకు తండ్రిగా రామ్‌కమల్ దాస్‌ని ఇసి చూపించింది. చిన్న తప్పిదంగా ఇసి కొట్టిపారేస్తుందా, మోసాన్ని అంగీకరిస్తుందా అని కాంగ్రెస్ ప్రశ్నించింది



# హంటర్ బైడెన్‌పై బిలియన్ డాలర్ల దావా వేస్తా

## యుఎస్ ప్రథమ పౌరురాలు మెలనియా ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 14:** అమెరికాలో హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణంలోని విషయాలు ఇటీవల మళ్లీ తెరపైకి వస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా ప్రథమ పౌరురాలు మెలనియాను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు పరిచయం చేయడంలో ఎప్‌స్టీన్ కీలక పాత్ర పోషించాడంటూ ట్రంప్ జీవిత విశేషాలు రాస్తున్న మైఖెల్ వోల్ఫ్ సంచలన ప్రకటన చేశారు. యుఎస్ మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన మెలనియా.. హంటర్‌పై 1 బిలియన్ డాలర్లకు (రూ. 8.7 వేల కోట్లు) దావా వేస్తానని హెచ్చరించారు. మెలనియా తరఫు న్యాయవాది అలెజాండ్రో బ్రిటో ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. హంటర్ వ్యాఖ్యలు మెలనియా పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు ఆమెకు ఉందన్నారు. హంటర్ తన తప్పుడు ప్రకటనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే మెలానియా ట్రంప్‌నకు కలిగిన పరువు నష్టానికి 1 బిలియన్ డాలర్లు దావా వేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ హెచ్చరికపై హంటర్ ఇప్పటివరకు స్పందించలేదు.

# పాక్ స్వాతంత్ర్య వేడుకల్లో 'గన్‌ఫైర్' ముగ్గురు మృతి

## వేర్వేరు చోట్ల తుపాకీ కాల్పుల్లో 64 మందికి గాయాలు

**ఇస్లామాబాద్, ఆగస్టు 14:** పాకిస్థాన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు శ్రుతి మించాయి. కరాచీ నగరవ్యాప్తంగా అనేకచోట్ల 'గన్‌ఫైర్'తో వేడుకలు చేసుకున్నారు. ఈ ఘటనలో ఎనిమిదేళ్ల చిన్నారి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. నగరంలో వేర్వేరు చోట్ల జరిపిన తుపాకీ కాల్పుల్లో 64 మంది గాయపడ్డారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో వివిధ వేడుకల సందర్భంగా తుపాకులు చేతపట్టి, గాల్లోకి కాల్పులు జరుపుతూ వీరంగం సృష్టించే ఘటనలు సర్వసాధారణం. గతేడాది స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న తుపాకీ కాల్పుల్లో దాదాపు 95మందికి గాయాలు కాగా, అంతకుముందు సంవత్సరం 80 మందికి తీవ్ర గాయాలయ్యాయి. తాజా వేడుకల్లో కరాచీలోని లియాఖతాబాద్, కోరంగి, మెహబూబాబాద్, అఖ్తర్ కాలనీ, బాల్దియా, ఒరంగీ టౌన్‌తోపాటు అనేకచోట్ల గన్‌ఫైర్ చోటుచేసుకుంది. అజీజాబాద్‌లో తూటా తగిలి ఎనిమిదేళ్లచిన్నారి ప్రాణాలు కోల్పోగా, కోరంగి ప్రాంతంలో ఓ వృద్ధుడు చనిపోయాడు. ఈ ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు 20 మంది అనుమానితులను అరెస్టుచేసినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. అయితే, నిందితుల నుంచి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటిని నిర్లక్ష్య, భయభ్రాంతులకు గురిచేసే చర్యలుగా పేర్కొన్న అధికారులు నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# అమెరికా రెండు నాల్కల ధోరణి



## పాక్‌ను ప్రశంసలతో ముంచెత్తిన మార్కో రుబియో

**వాషింగ్టన్, ఆగస్టు 14:** పహల్గాం ఉగ్రదాడి నెత్తుటి మరకలు ఆరకముందే, పాకిస్థాన్‌పై అమెరికా అనూహ్యంగా ప్రశంసల వర్షం కురిపించింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించిన కొన్ని నెలల్లోనే, అదే పాకిస్థాన్‌కి ఇప్పుడు స్నేహహస్తం చాచడం అంతర్జాతీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఇస్లామాబాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఉగ్రవాద వ్యతిరేక పోరులో పాక్ భాగస్వామ్యాన్ని మెచ్చుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనను అమెరికా సహా ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. దాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా కూడా అమెరికా ప్రకటించింది. అయితే మే నెలలో అమెరికా పర్యటనకు వెళ్లిన పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌కు ప్రవాస పాకిస్థానీల నుంచి తీవ్ర నిరసన సెగ తగిలింది. కొందరు నిరసనకారులు ఆయన్ను గీదడ్ (నక్క) అని నినాదాలు చేస్తూ అవమానించిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఇంత జరిగినప్పటికీ, ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్ వైపు మొగ్గు చూపడానికి బలమైన కారణం కనిపిస్తోంది. బలూచిస్థాన్‌లోని అపారమైన ఖనిజ, హైడ్రోకార్బన్ నిక్షేపాలపై అమెరికా కన్నేసింది. చైనా ఆధిపత్యంలో ఉన్న రేర్ ఎర్త్ మార్కెట్‌కు పోటీగా, తమ సరఫరా గొలుసును బలోపేతం చేసుకోవడంలో భాగంగా పాకిస్థాన్‌తో ఈ ఒప్పందానికి అమెరికా ఆసక్తి చూపుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కీలకమైన ఖనిజాలు, హైడ్రోకార్బన్ల వంటి రంగాల్లో పాకిస్థాన్‌తో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నాం. ఇది ఇరుదేశాల ప్రజల భవిష్యత్తుకు మేలు చేస్తుందని రూబియో పేర్కొన్నారు. అయితే, అమెరికా పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఈ సహకారాన్ని బలోచ్ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ ఒప్పందం వల్ల పాకిస్థాన్ సైన్యం, గూఢచార సంస్థలు మరింత బలపడతాయని, బలూచిస్థాన్ ప్రజల అణచివేత రెట్టింపు అవుతుందని ప్రముఖ బలోచ్ ఉద్యమకారుడు మీర్ యార్ బలోచ్ హెచ్చరించారు. బలూచిస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తారా చంద్ మాట్లాడుతూ, అసిమ్ మునీర్‌ను మానవత్వానికి శత్రువులని అభివర్ణించారు. మతతత్వ నాయకత్వం చేతిలో ఉన్న పాకిస్థాన్ అణ్వాయుధాలు ప్రపంచ భద్రతకు పెను ముప్పు అని, వాటిని తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదం, మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలు ఉన్నప్పటికీ, చైనాను నిలువరించే వ్యూహంలో భాగంగా అమెరికా తన ఆర్థిక, భౌగోళిక ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నట్లు ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# సిఎం యోగిపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసల వర్షం

## సమాజ్‌వాదిపార్టీ క్రమశిక్షణ వేటు


**లక్నో, ఆగస్టు 14:** ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ఒక అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసల వర్షం కురిపించారు. మాఫియా నేతగా మారిన అతిక్ అహ్మద్‌పై యోగి ప్రభుత్వం అనుసరించిన కఠిన వైఖరిని ఆమె అభినందించారు. తన భర్త హత్య కేసులో నిందితుడైన అతిక్‌ను యోగి ప్రభుత్వం మట్టిలోకలిపిందని ఆమె భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. యూపీ అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై జరిగిన సుదీర్ఘ చర్చ సందర్భంగా ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ మాట్లాడారు. ఈసందర్భంగా ఆమె సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నా భర్తను ఎవరు, ఎలా హత్య చేశారో అందరికీ తెలుసు. నన్ను ఎవరూ పట్టించుకోని సమయంలో సిఎం నామాట విన్నారు. ప్రయాగ్ రాజ్‌లో నాలాంటి ఎందరో మహిళలకు ఆయన న్యాయం చేశారు. నేరస్థులను శిక్షించారని పూజా పాల్‌పేర్కొన్నారు. నా భర్త హంతకు డైన అతిక్ అహ్మద్‌ను ముఖ్యమంత్రి మట్టిలో కలిపే పని చేశారు. ఈ న్యాయపోరాటంలో నేను అలసిపోతున్న తరుణంలో ముఖ్యమంత్రి యోగి నాకు న్యాయం చేశారు. ఈ రోజు రాష్ట్ర ప్రజ లందరూ ముఖ్యమంత్రి వైపు ఎంతో విశ్వాసంతో చూస్తున్నారని ఆమె అన్నారు. 2005 జనవరిలో బీఎస్పీ ఎమ్మెల్యేగా ఉన్న రాజు పాల్‌ను కొందరు దుండగులు కాల్చి చంపారు. ఆయనకు పూజా పాల్‌తో వివాహమైన 9 రోజులకే ఈ దారుణం జరిగింది. అలహాబాద్ వెస్ట్ నియోజక వర్గ ఉప ఎన్నికలో అతిక్ అహ్మద్ సోదరుడు అష్రఫ్ అహ్మద్‌పై రాజుపాల్ గెలుపొందారు. ఈ కేసులో అతిక్ అహ్మద్, అతనిసోదరుడు అష్రఫ్‌ప్రధాన నిందితులుగా ఉన్నారు. వేరే కేసులో దోషులుగా తేలిన వీరిద్దరూ ఏప్రిల్ 2023లో పోలీస్ కస్టడీలో ఉండగానే హత్యకు గురైన విషయం తెలిసిందే.

# పరువు హత్యకేసులో మృతురాలికి నీట్‌లో బెస్ట్‌ర్యాంక్!

**అహ్మదాబాద్, ఆగస్టు 14:** గుజరాత్‌లోని బనస్‌కాంతా జిల్లాలో పరువు హత్యకు గురైనట్టుగా భావిస్తున్న 18 ఏళ్ల చంద్రిక చౌదరి, ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. భవిష్యత్తులో డాక్టర్ కావాలనుకున్న ఈ యువతిని ఆమె తండ్రి, ఇద్దరు బాబాయిలు హత్య చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. నీట్ కోచింగ్ కోసం పాలన్‌పుర్‌లోని ఒక హాస్టల్‌లో ఉన్న సమయంలో చంద్రిక వివాహితుడైన హరేశ్ చౌదరి అనే యువకుడితో ప్రేమలోపడి సహజీవనం ప్రారంభించింది. ఈవిషయం ఇంట్లో తెలియడంతో కుటుంబ సభ్యులు ఆమెను బలవంతంగా ఇంటికి తీసుకువచ్చి కట్టడి చేశారు. అదే సమయంలో ఒక పాత కేసులో హరేశ్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలుకుపంపారు. జూన్ 21న జైలు నుంచి విడుదలైన హరేశ్ చంద్రిక ఆచూకీ కోసం గుజరాత్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలుచేశాడు. ఈ పిటిషన్ జూన్27న విచారణకు రావాల్సి ఉంది. అయితే, అంతకుమూడు రోజులముందే, జూన్24న చంద్రిక మృతి చెందింది.ఆమెకు పాలలో నిద్రమాత్రలు కలిపిఇచ్చారు.నిద్రలోకి జారుకున్నాక గొంతునులిమి చంపారని ఏఎస్పీ వివరించారు. హరేశ్‌ఫిర్యాదు మేరకుపోలీసులు కేసునమోదు చేశారు. ఈ కేసులో నిందితులైన ఇద్దరిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మూడో వ్యక్తి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు.

# దశాబ్దాలు గడిచినా కాశ్మీర్‌లో ఆగని హింస

## విభజనలో చిచ్చురేపిన ర్యాడిక్లిఫ్ లైన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** భారత్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి సిద్ధమవుతున్న తరుణంలో, దేశ చరిత్రలో చెరగని విషాదాన్ని మిగిల్చిన 1947 నాటి విభజన గాయాలు మరోసారి గుర్తుకొస్తున్నాయి. లక్షలాది మంది ప్రాణాలను బలిగొని, కోట్లాది మందిని నిరాశ్రయులను చేసిన ఆవిభజన వెనుక ఉన్నది కేవలం ఒక సరిహద్దు రేఖ. దానిపేరే రాడ్‌క్లిఫ్ లైన్. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ గీతను గీసిన వ్యక్తికి భారతదేశంతో ఎలాంటి సంబంధం లేదు. విభజన ప్రక్రియ చేపట్టడానికి ముందు ఆయనెప్పుడూ ఇక్కడికి రాలేదు. 1947 జూన్ 3న మౌంట్‌బాటన్ విభజన ప్రణాళిక ప్రకటించాక, బ్రిటిష్ ప్రభుత్వం భారత్ నుంచి నిష్క్రమించే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో పంజాబ్, బెంగాల్ ప్రావిన్సులను విభజించి భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దును నిర్ణయించే కీలక బాధ్యతను సిరిల్ రాడ్‌క్లిఫ్ అనే లండన్ న్యాయవాదికి అప్పగించారు. ఆయనకు ఈ పని పూర్తి చేయడానికి కేవలం ఐదు వారాల సమయం మాత్రమే ఇచ్చారు. పాతబడిన జనాభా లెక్కలు, తప్పుదారి పట్టించే నివేదికలే ఆయనకు ఆధారం. క్షేత్రస్థాయి వాస్తవాలు, విభిన్న మతాల ప్రజల మధ్య ఉన్న సామాజిక, ఆర్థిక సంబంధాలను ఆయన ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. రాడ్‌క్లిఫ్ హడావుడిగా గీసిన ఈ సరిహద్దు రేఖ ఇరు దేశాల ప్రజల జీవితాల్లో పెను విషాదాన్ని నింపింది. ముఖ్యంగా పంజాబ్‌లోని సిక్కు సమాజం రెండుగా చీలిపోయింది. ముస్లింలు అధికంగా ఉన్న గురుదాస్‌పూర్ జిల్లాను భారత్‌కు కేటాయించడం పాకిస్థాన్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. స్వాతంత్రం వచ్చిన రెండు రోజుల తర్వాత ఈ విభజన రేఖను అధికారికంగా ప్రకటించడం గందరగోళాన్ని మరింత పెంచింది. దీని పర్యవసానంగా చరిత్రలో కనీవినీ ఎరుగని హింస చెలరేగింది. శరణార్థులతో బయలుదేరిన రైళ్లు సరిహద్దులు దాటేసరికి శవాల దిబ్బలుగా మారాయి. ఈ ఘోరకలిలో మృతుల సంఖ్య అధికారికంగా 2 లక్షల నుంచి 20 లక్షలవరకు ఉంటుందని అంచనా. సుమారు కోటి మందికిపైగా ప్రజలు తమ ఇళ్లు, ఆస్తులను వదిలి నిరాశ్రయులయ్యారు. ఇది 20వ శతాబ్దంలోనే అతిపెద్ద వలసగా నిలిచిపోయింది. ఈ విభజన ప్రక్రియ సృష్టించిన అతిపెద్ద, సుదీర్ఘ వివాదం జమ్మూ కశ్మీర్. ముస్లిం జనాభా అధికంగా ఉన్న ఈ సంస్థానం మొదట స్వతంత్రంగా ఉన్నప్పటికీ, పాకిస్థాన్ గిరిజనుల దాడితో అక్కడి హిందూ రాజు భారత్‌లో విలీనం కావాలని నిర్ణయించుకున్నారు. ఇది భారత్, పాకిస్థాన్ మధ్య తొలి యుద్ధానికి దారితీసి, నేటికీ ఇరు దేశాల మధ్య అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా మిగిలిపోయింది. 79 ఏళ్లు గడిచినా, రాడ్‌క్లిఫ్ గీసిన గీత ఇరుదేశాలమధ్య వైరాన్ని రగిలిస్తూనే ఉంది. సిరిల్ రాడ్‌క్లిఫ్ తనకు అప్పగించిన పని పూర్తిచేశారు కానీ, ఆ గీత వెంబడి నివసిస్తున్న ప్రజలు మాత్రం తరతరాలుగా దాని మూల్యాన్ని చెల్లిస్తూనే ఉన్నారు.

# సంక్షిప్తంగా..

## బిజెపి మహిళా మేయర్‌కు రెండు ఓట్లు



**పాట్నా, ఆగస్టు 14:** బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ డ్రైవ్‌పై వివాదం కొనసాగుతున్నది. తాజాగా బిజెపికి చెందిన మహిళా మేయర్‌కు రెండు ఓటరు కార్డులున్నట్లు బయటపడింది. దీంతో ఆ నాయకురాలికి ఎలక్షన్ కమిషన్ నోటీస్ జారీ చేసింది. బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ను ఇసి చేపట్టింది. అయితే కొత్తఓటర్లు భారీగాచేరడం, లక్షల్లో ఓటర్లను తొలగించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ తరుణంలో ముజఫర్‌పూర్ మేయర్, బిజెపి నాయకురాలు నిర్మలా దేవికి రెండు ఓటరు కార్డులున్నట్లు వెలుగులోకి వచ్చింది. దీంతో ఈనెల 16 లోపు వివరణ ఇవ్వాలంటూ ఇసి నోటీస్ జారీ చేసింది. కాగా, బీహార్ డిప్యూటీ సిఎం, బిజెపి నేత విజయ్ కుమార్ సిన్హాకు రెండు ఓటరు కార్డులు ఉన్నాయని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఆరోపించారు.


## పాక్ రక్షణవ్యవస్థలో కొత్తగా 'రాకెట్ ఫోర్స్'

**ఇస్లామాబాద్, ఆగస్టు 14:** భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా, ప్రత్యేకంగా 'రాకెట్ ఫోర్స్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిర్ణయం ప్రకటించారు. అయితే ఈ వ్యవస్థ ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేసేలా ఉంది. అత్యాధునిక సాంకేతికతతో పనిచేసే ఈ దళానికి ప్రత్యేక కమాండ్ ఉంటుందని, యుద్ధ సమయాల్లో క్షిపణుల మోహరింపు, ప్రయోగాన్ని ఇది పర్యవేక్షిస్తుందని పాక్ సైనిక వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా భారత్‌ను దృష్టిలో ఉంచుకొనే ఈ దళాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఓ సైనికాధికారి ఒక ఆంగ్ల వార్తా సంస్థతో చెప్పడం గమనార్హం. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్' వంటి క్షిపణి దాడులను ఎదుర్కొనే వ్యూహంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## సిఎం, డిప్యూటీపై కర్ణాటక గవర్నర్‌కు బిజెపి నేత ఫిర్యాదు!

**బెంగళూరు, ఆగస్టు 14:** కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్‌పై ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు బిజెపి నేత దేవరాజేగౌడ ఫిర్యాదు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం డబ్బులు పంచారన్న ఆరోపణల నేపథ్యంలో వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు అనుమతించాలని కోరారు. హాసన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం డబ్బులు పంచాలని నిర్ణయించామని మాజీ ఎమ్మెల్యే శివలింగగౌడ మాట్లాడిన ఒక ఆడియో క్లిప్‌ను ఈ సందర్భంగా గవర్నర్ దృష్టికి తీసుకొచ్చారు. హాసన్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయాస్ ఎం.పటేల్ విజయం కోసం ఒక్కో ఓటర్‌కు రూ.500 చొప్పున పంచాలని సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్, రాజ్యసభ సభ్యుడు ఎన్.చంద్రశేఖర్ సమక్షంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని శివలింగగౌడ చెప్పడం ఆ వీడియో క్లిప్‌లో స్పష్టంగా ఉందని దేవరాజేగౌడ తన ఫిర్యాదులో తెలిపారు.

## ఎల్‌ఒసి వెంబడి మూడంచెల భద్రతా వ్యవస్థ



**శ్రీనగర్, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని భారత సైన్యం సరిహద్దుల్లో భద్రతను అప్రమత్తం చేసింది. జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లా తంగ్ధార్ గ్రామం వద్ద ఎల్‌ఒసి వెంబడి చొరబాట్లను పూర్తిగా అడ్డుకునేందుకు మూడంచెల పటిష్ఠ భద్రతా వ్యూహాన్ని అమలు చేస్తోంది. అత్యాధునిక సాంకేతికతతో పాటు మానవ వనరులను సమన్వయం చేస్తూ ఈ కొత్త రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఈ భద్రతా ఏర్పాట్లపై గురువారం ఆర్మీ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ నియంత్రణ రేఖ వెంబడి చొరబాట్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా చూడటమే మా ప్రధాన కర్తవ్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మేము మూడంచెల వ్యవస్థను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. మొదటి దశలో అత్యాధునిక నిఘా పరికరాలను వినియోగిస్తు న్నారు. రాడార్లు, థర్మల్ ఇమేజింగ్ సైట్లు, ఆయుధాలుహెల్మెట్లకు అమర్చే కెమెరాలు, మానవ రహిత వాహనాలు (యుఎవిలు లేదా డ్రోన్లు) వంటి టెక్నాలజీతో సరిహద్దును 24 గంటలూ పర్యవేక్షిస్తారు. శత్రువుల కదలికలను ముందుగానే పసిగట్టడం దీని ముఖ్య ఉద్దేశం. రెండోదశలో చొరబాటుదారులను భౌతికంగా నిలువరించేందుకు అడ్డంకుల వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కీలకమైన ప్రదేశాల్లో వివిధ రకాల మందుపాతరలతో పాటు ఇతర ఆప్టికల్ వ్యవస్థలను అమర్చారు.చివరిగా మూడో దశలో సైనికులు నేరుగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో భద్రతను పర్యవేక్షిస్తారు.



## వరల్డ్ గేమ్స్‌లో.. స్కేటింగ్‌లో ఆర్యకు పతకం మిస్

**న్యూఢిల్లీ:** వరల్డ్ గేమ్స్ 2025లో ఇన్‌లైన్ స్కేటింగ్‌లో ఆర్యన్‌పాల్ 4వ స్థానంలో నిలిచి చారిత్రాత్మక పతకాన్ని కోల్పోయాడు. అంతకు ముందు పూల్ హేబాల్ మిక్స్‌డ్ ఈవెంట్ కాంస్య పతక మ్యాచ్‌లో క్యూయిస్ట్ శివమ్ అరోరా వైఫల్యం చెందిన తర్వాత భారత్ వరుసగా ఓటమి చెంది నాల్గవ స్థానంలో నిలవడం ఇది రెండవసారి. చైనాలోని చాంగ్డులో గురువారం జరిగిన ఇన్‌లైన్ స్కేటింగ్ ప్రోగ్రామ్‌లో ఆర్యన్‌పాల్ సింగ్ ఘుమాన్ ఓటమిపాలై స్వల్ప దూరంలో పతకాన్ని సాధించడంలో విఫమయ్యాడు. పురుషుల 200 మీటర్ల ద్యూయల్ టైమ్ ట్రయల్స్ ఈవెంట్‌లో ఆడుతున్న ఆర్యన్‌పాల్, క్వాలిఫైయింగ్ రౌండ్‌లో 17.818 సెకన్ల సమయంతో 8వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకున్నాడు. అతను ఫైనల్స్‌లో తన సమయాన్ని గణనీయంగా 17.664 సెకన్లకు పెంచుకున్నాడు, కానీ కొలంబియాకు చెందిన జాన్ ఎడ్వర్ టాస్కాన్ హోల్గుయిన్ చేతిలో 0.083 సెకన్ల తేడాతో పతకాన్ని కోల్పోయాడు. ఆర్యన్‌పాల్ ఇంకా ట్రాక్‌లో మరో రెండు ఈవెంట్‌లు ఉన్నాయి, పురుషుల స్ప్రింట్ 500 మీటర్లు + డి మరియు పురుషుల స్ప్రింట్ 1000 మీటర్ల ఈవెంట్లలో ఆర్యన్ పతకం సాధించడానికి మరో అవకాశం పొందుతాడు. కాగా రాకెట్‌బాల్‌లో జరిగిన మహిళల, పురుషుల వ్యక్తిగత ఈవెంట్లలో భారతదేశానికి చెందిన శిపా దేవి మరియు జ్యోతికళ్యాణ్ కోసెట్టి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.

## మహిళల టి20లో 0 రన్‌కే 10 మంది ఔట్

### నాలుగు పరుగులకే ఆలౌట్

### 2 బంతుల్లోనే మ్యాచ్ గెలుపు





**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో రికార్డులు బద్దలు కొట్టడం, తక్కువ స్కోరుకే ఆలౌట్ అవ్వడం సాధారణమే. అసలు టీ20 క్రికెట్ అంటేనే ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లు, భారీ స్కోర్లు, సిక్సర్ల వర్షం. కానీ, కొన్నిసార్లు క్రికెట్ అనూహ్యమైన పరిస్థితులను సృష్టిస్తుంది. అలాంటి ఒక అద్భుతమైన సంఘటన క్రికెట్ చరిత్రలో తాజాగా జరిగింది. రాజస్థాన్‌లో జరిగిన ఒక మహిళల టీ20 మ్యాచ్‌లో ఇంతవరకు ఎవరూ చూడని ఒక అసాధారణమైన సంఘటన జరిగింది. ఒక జట్టులోని 10 మంది బ్యాట్స్‌మెన్‌లు డకౌట్ కావడం, ఆ జట్టు మొత్తం 4 పరుగులకే ఆలౌట్ అవడం, ప్రత్యర్థి జట్టు కేవలం రెండు బంతుల్లోనే మ్యాచ్ గెలుచుకోవడం జరిగింది. ఇది క్రికెట్ చరిత్రలోనే ఒక వింతైన రికార్డు. ఈ మ్యాచ్ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ మహిళల టీ20 టోర్నమెంట్ నిర్వహించింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో సికర్, సిరోహి జిల్లాల మధ్య ఈ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సిరోహి జట్టు బ్యాటింగ్ పేకమేడలా కూలిపోయింది. ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్ బాట పట్టారు. 9వ స్థానంలో వచ్చిన బ్యాట్స్‌మెన్ మాత్రమే 2 పరుగులు చేశాడు. మిగిలిన 10 మంది బ్యాట్స్‌మెన్‌లు ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ అయ్యారు. ఎక్స్‌ట్రాల ద్వారా మరో 2 పరుగులు రావడంతో, సిరోహి జట్టు మొత్తం స్కోరు కేవలం 4 పరుగులకు ఆలౌట్ అయింది. సిరోహి జట్టు ఇచ్చిన 5 పరుగుల లక్ష్యం సికర్ జట్టుకు చాలా సులువుగా మారింది. సికర్ జట్టు ఓపెనర్లు కేవలం 2 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించారు. ఇలా కేవలం 2 బంతుల్లో మ్యాచ్ గెలిచి, 10 వికెట్ల తేడాతో సికర్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ రికార్డు పురుషుల క్రికెట్‌లో ఇప్పటివరకు జరగలేదు. ఈ మ్యాచ్ టీ20 క్రికెట్ చరిత్రలో ఒక విచిత్రమైన, మరచిపోలేని సంఘటనగా నిలిచిపోయింది.

## సిన్సినాటి ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకి సబలెంకా, స్వియాటెక్



**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌కు ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా, నంబర్ 3 సీడ్ ఇగా స్వియాటెక్ దూసుకెళ్లారు. గురువారం జరిగిన టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకా స్పెయిన్‌కు చెందిన జెస్సికా బౌజాస్ మనైరోను 6-1, 7-5 తేడాతో ఓడించింది. ఈ సీజన్‌లో ఇది ఆమెకు 50వ విజయం. 1 గంటా 35 నిమిషాల్లో సొరానా సిర్‌స్టియాపై 6-4, 6-3 తేడాతో ఓటమి పాలైన స్వియాటెక్ వరుసగా మూడో సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. స్వియాటెక్ మ్యాచ్‌ను మెరుపు వేగంతో ప్రారంభించి, తక్షణ బ్రేక్‌కి దారితీసే క్రమంలో ముగ్గురు క్లీన్ విన్నర్లను ఓడించింది మొదటి సెట్ అంతా ఆమె ఆధిక్యాన్ని కొనసాగించింది. సిర్‌స్టియా చేసిన రెండు డబుల్ ఫాల్ట్‌లు పోల్‌కు రెండవ సెట్‌లో కూడా ఆధిక్యాన్ని అందించాయి. తరువాతి గేమ్‌లో స్వియాటెక్ తన సొంత రెండు ఫాల్ట్‌లతో ముందుకెళ్లింది. స్వియాటెక్ రెండవసారి సర్వ్‌ను వదులుకునే ముందు 4-1 ఆధిక్యాన్ని సాధించింది. ప్రస్తుత క్యాలెండర్‌లో స్వియాటెక్ ఇంకా ఫైనల్‌కు చేరుకోకుండా ఆడిన మూడు జూగితి 1000 ఈవెంట్‌లలో సిన్సినాటి ఒకటి. గత రెండు సంవత్సరాలలో ఆమె ఇక్కడ సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది, 2023లో ఆ దశలో కోకో గౌఫ్ చేతిలో, గత సంవత్సరం సబలెంకా చేతిలో ఓడిపోయింది. ఆమె తదుపరి 12వ సీడ్ ఎకటెరినా అలెగ్జాండ్రోవాను 3-6, 7-6 (75), 6-1తో ఓడించిన అన్నా కాలిన్స్కయాను ఎదుర్కొంది.

## పురుషుల హండ్రెడ్ లీగ్‌లో సూపర్ ఛార్జర్స్ థ్రిల్లింగ్ విక్టరీ

### చివరి బంతికి సిక్సర్‌తో గెలుపు



**న్యూఢిల్లీ:** పురుషుల హండ్రెడ్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీకి చెందిన నార్తన్ సూపర్ ఛార్జర్స్ సంచలన విజయం సాధించింది. నరాలు తెగే ఉత్కంఠ నడుమ సధరన్ బ్రేవ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరి బంతికి గెలుపొందింది. గెలుపునకు 5 పరుగులు కావాల్సిన తరుణంలో గ్రహం క్లార్క్ నమ్మశక్యం కాని రీతిలో ఆఖరి బంతిలో సిక్సర్ బాది సూపర్ ఛార్జర్స్‌ను గెలిపించాడు.

తైమాల్ మిల్స్‌వేసిన స్లో డెలివరీని క్లార్క్ అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. ఈ సిక్సర్‌తో సధరన్ బ్రేవ్ వరుసగా విజయాలకు బ్రేక్ పడింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సధరన్ బ్రేవ్ లారీ ఇవాన్స్ (53), జేమ్స్ కోల్స్ (49 నాటౌట్) రాణించడంతో నిర్ణీత 100 బంతుల్లో 5 వికెట్లు నష్టానికి 139 పరుగులు చేసింది.

సూపర్ ఛార్జర్స్‌బౌలర్లలో జేకబ్ డఫీ 3, మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు తీశారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన సూపర్ ఛార్జర్ ఆది నుండి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ గెలుపు కష్టమన్నట్లుగా సాగింది. అయితే గ్రహం క్లార్క్ మ్యాచ్ స్వరూపానేనన మార్చేశాడు. కీలక తరుణంలో 24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్ సాయంతో అజేయమైన 38 పరుగులు చేసి తన జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అతడికి మిచెల్ సాంట్నర్ (24) సహకరించాడు.

అంతకు ముందు జాక్ క్రాలే (29), హ్యారీ బ్రూక్ (24) ఓ మోస్తరు స్కోర్లు చేసి సూపర్ ఛార్జర్స్‌ను మ్యాచ్‌లో ఉంచారు. బ్రేవ్ బౌలర్లలో ఓవర్టన్ 3, జోఫ్రా ఆర్చర్, తైమాల్ మిల్స్ తలో 2 వికెట్లు తీశారు.

## సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్‌లో.. గుకేష్ వరుస విజయాలు




**న్యూఢిల్లీ:** సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్ కరువానాను ఓడించాడు. చివరి రెండు రాపిడ్ గేమ్‌లలో గుకేష్ వరుసగా రెండు విజయాలను నమోదు చేశాడు. అమెరికాలోని మిస్సోరిలో జరిగిన 2025 సెయింట్ లూయిస్ రాపిడ్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ ర్యాపిడ్ ప్రోగ్రామ్ చివరి రౌండ్‌లో టోర్నమెంట్ లీడర్ ఫాబియానో కరువానాను ఓడించి ఆశ్చర్యపరిచాడు. వరుసగా మూడో రోజు, గుకేష్ తన మొదటి మ్యాచ్‌లో 43వ ఎత్తుగడలో కేవలం 2 సెకన్ల వ్యవధిలో రెండు పాన్‌లను తప్పుదారి పట్టించి, యుఎస్‌ఎకు చెందిన లీనియర్ డొమింగ్యూజ్ చేతిలో ఓటమిని ఎదుర్కొన్నాడు. అయితే, తదుపరి అతను బలంగా పుంజుకుని, తరువాతి రౌండ్లలో అమెరికా కు చెందిన వెస్లీ సో, చివరి రౌండ్లో లీడర్ ఫాబియానో కరువానాపై వరుసగా రెండు విజయాలను నమోదు చేశాడు.

గుకేష్ కరువానా నాలుగు మ్యాచ్‌ల విజయ పరుగుకు బ్రేక్ వేసి టోర్నమెంట్‌లో అతనికి తొలి ఓటమిని అందించాడు. రాపిడ్ విభాగంలో 16/18 పాయింట్లతో కొత్త గ్రాండ్ చెస్ టూర్ రాపిడ్ బ్లిట్జ్ రికార్డును నెలకొల్పకుండా అడ్డుకున్నాడు. మూడవ రోజు ఈ రెండు విజయాలతో, గుకేష్ ఇప్పుడు తొమ్మిది రాపిడ్ రౌండ్లలో 10 పాయింట్లతో ఎగబాకాడు, 18గేమ్‌ల బ్లిట్జ్ ప్రోగ్రామ్ వైపు వెళ్లే ముందు పోడియంకు కేవలం ఒక పాయింట్ దూరంలో ఉన్నాడు. ఫాబియానో కరువానా 14 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగాడు. అతని దేశస్థుడు లెవాన్ అరోనియన్ 13 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచాడు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.